హాయిలో గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 279 పేజీలు : 8+16 వెల : 6.50

మరో మూడు స్థానాలకు సిపిఎం అభ్యర్థులు
12 మంది అభ్యర్థులతో బిజెపి నాలుగో జాబితా
3లో

# బిసి సిఎం ఖాయం

## ఇక తెలంగాణలో 'డబులింజన్' ప్రభుత్వమే
అవినీతి బిఆర్ఎస్ ఓటమి తప్పదు
పేదలకు మరో ఐదేళ్లు ఉచిత రేషన్... ఇది మోడీ గ్యారెంటీ
యువత భవితకు గండికొట్టిన బిఆర్ఎస్
రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి రాలేదు
బిజెపి బిసి ఆత్మగౌరవ సభలో ప్రధాని మోడీ


సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ


మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన బిజెపి బిసి ఆత్మగౌరవ సభకు హాజరైన ప్రజలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్7:** ఢంకా భజాయించి చెబుతున్నా... బిఆర్ఎస్ ఓటమి ఖాయమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఎల్బీస్టేడియంలో నిర్వహించచిన బిజెపి బీసీ ఆత్మ గౌరవ సభలో ప్రధాని మోడీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్,కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు ≫2

# ఢిల్లీ దొరలెందుకు?

## వారికి తెలంగాణ తాకట్టు పెట్టకండి
ఆచితూచి అడుగులు వేయాలి
ఇతర పార్టీలకు అధికారమిస్తే రాష్ట్రానికి అధోగతే..
మంథని ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్


సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు 58సం వత్సరాల పాటు అరిగోస పడి పోరాటాలు ఉద్యమాలు చేసి ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసుకోగా తాను చావునోట్లో తలపెట్టి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తిరిగి ఢిల్లీ గులాంలకు తాకట్టు పెట్టవద్దని తెలంగాణ ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని బిఆర్ఎస్ అధ్యక్షుడు రాష్ట్ర సిఎం కెసిఆర్ అన్నారు.ప్రజా ఆశీర్వాద ≫2


మంగళవారం మంథని ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనసందోహం

## బిసిని సిఎం చేసే ధైర్యం మోడీకే ఉంది

### బిసి గర్జన సభలో పవన్

**హైదరాబాద్, నవంబర్ 07, ప్రభాతవార్త:** తెలంగాణ ఒక రాష్ట్రానికి బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయాలంటే ధైర్యంఉండాలని..అటువంటి ధైర్యం, బీజేపీ, ప్రధాని మోడీకి ఉందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. తనలాంటి కోట్లాదిమంది కన్న కలలకు ≫2

## ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్

### రైతులకు 24గంటల విద్యుత్ నిరూపిస్తే మేం పోటీ చేయం: రేవంత్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 7 ప్రభాతవార్త:** రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని కేసీఆర్ చెప్పడం కాదు..ఎక్కడ వస్తుందో చూపియాలని ఒకవేళ నిజంగానే కరెంట్ ఉంటే తాము ఈ ఎన్నికల్లో పోటీ చేయమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సవాలు విసిరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్, జోగుళాంబ గద్వాల, మక్తల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎస్ఏ సంపత్ కుమార్, సరితాతిరుపతయ్య, వాకిటి శ్రీహరి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు రెండుసార్లు అధికారం ఇస్తే లక్ష కోట్లు సంపాదించి, 10వేల ఎకరాల భూములను ఆక్రమించుకున్నాడని ఆరోపించాడు. మూడో సారి అధికారం ఇస్తే ఆయన కేసీఆర్ తన మనువడికి కూడా పదవి ఇస్తాడని చెప్పారు. ≫2



## ఊపందుకున్న నామినేషన్లు

### ఈటల, కోమటిరెడ్డి, పల్లా, రఘునందర్‌రావు దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్7:** అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓవైపు... స్వతంత్ర అభ్యర్థులు మరోవైపు భారీ ఏర్పాట్లతో రిటర్నింగ్ కార్యాలయాలకు చేరుకుని నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్నారు. మంగళవారం కూడా రాష్ట్రంలో పెద్ద ఎత్తున నామినేషన్ పత్రాలు దాఖలు అయ్యాయి. జగిత్యాల కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ జవన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఆయన... అక్కడి నుంచి భారీ ర్యాలీగా రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ వేశారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి బిఎస్పీ అభ్యర్థిగా దాసరి ఉష నామినేషన్ వేశారు. హనుమకొండ జిల్లా పరకాల బిజెపి అభ్యర్థిగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ నామినేషన్ వేశారు. వరంగల్ పశ్చిమ ≫7


ఛత్తీస్‌గఢ్‌లోని కన్‌కేర్ జిల్లాలో మంగళవారం ఓటువేసేందుకు క్యూలో ఉన్న ప్రజలు

## ఛత్తీస్‌గఢ్‌లో పోలింగ్ ఉద్రిక్తం

### సుక్మా జిల్లాలో నక్సల్స్ కాల్పులు, జవాన్‌కు గాయాలు

### మిజోరంలో 77.61%, ఛత్తీస్‌గఢ్‌లో 71.11% పోలింగ్

**రాయపూర్,నవంబర్7:** మధ్యాహ్నం 1గంటల వరకు మిజోరంలో 77.61శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 71.11శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.ఈనాన్య రాష్ట్రం మిజోరంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది.11 జిల్లాల వ్యాప్తంగా 40 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. మధ్యాహ్నం 1గంట వరకు 52.73 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. సెర్చిప్ జిల్లాలో రికార్డు స్థాయిలో 60.37శాతం పోలింగ్ నమోదు కాగా, లౌంగల్లాయ్ జిల్లాలో 59.31 శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి లియాంజలా వెల్లడించారు. మొత్తం 40స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహిస్తుండగా..174 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అధికార మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్), ప్రధాన ప్రతిపక్షం జోరం పీపుల్స్ మూమెంట్ (జడ్‌పీ ఎం) అన్నిస్థానాలకూ ప్రాతినిధ్యం వహిస్తుండగా..బీజేపీ20, ఆప్ 4 స్థానాల్లో పోటీ చేస్తోంది. చత్తీస్‌గఢ్‌లో తొలి విడతగా 20స్థానాలకు జరుగుతున్న పోలింగ్‌లో మధ్యాహ్నం 1గంటవరకు 44.55శాతం పోలింగ్ నమోదైంది. పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. సుక్మాజిల్లాలో నక్సలైట్లు జరిపిన కాల్పుల్లో ఒక సీఆర్‌పీఎఫ్ కమాండో తీవ్రంగా గాయపడ్డారు. అదే జిల్లాలోని బాండా పోలింగ్ స్టేషన్ సమీపంలో నక్సలైట్లకు భద్రత నడుమ పోలింగ్ కొనసాగిస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. తొలి విడతలో పోలింగ్ జరిగే 20స్థానాల్లో 223 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు.ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో మొత్తం 90స్థానాలుండగా మిగతా 70స్థానాలకు ఈ నెల17న పోలింగ్ జరగనుంది.

## కాషాయజెండాతోనే మార్పు సాధ్యం

### కాంగ్రెస్, బిఆర్ఎస్ డిఎన్ఎ ఒక్కటే: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ డిఎన్ఏ ఒక్కటేనని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎల్‌బి స్టేడియంలో బిసి ఆత్మగౌరవ సభలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లీస్ పార్టీలు ఒక్కటేనన్నారు. 2014లో, 2018లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌కు అమ్ముడుపోయారన్నారు. కాంగ్రెస్‌లో గెలిచిన ప్రతి ఎమ్మెల్యే బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చారన్నారు. చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లో చేరారని, రానున్నరోజుల్లో కూడా చేరుతారన్నారు. ఈ సారైనా కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్‌కు అమ్ముడుపోయారని గ్యారంటీ ఇస్తారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ అమ్ముడుపోయే పార్టీ అని, బిఆర్ఎస్ కొనుగోలు చేసే పార్టీ అన్నారు. పది సంవత్సరాల క్రితం ఇదే స్టేడియంలో జరిగిన సభకు ప్రధాని మోడి వచ్చారంటూ కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఆనాడు మోడి ప్రధాని అయ్యారని చెప్పారన్నారు. మోడి అన్ని వర్గాలకు చేయూత నిస్తున్నారన్నారు. గిరిజన బిడ్డ ద్రౌపతి ముర్ము రాష్ట్రపతి కావడం బిఆర్ఎస్‌కు ఇష్టం లేదన్నారు. అందుకే రాష్ట్రానికి వస్తే ఆహ్వానించడానికి కెసిఆర్ వెళ్లలేదన్నారు. తెలంగాణలో కాషాయ జెండాతోనే మార్పు సాధ్యమన్నారు. బిజెపి గెలిస్తే బిసి ముఖ్యమంత్రి అవుతారని, ప్రజలకు నీతివంతమైన పాలన అందిస్తామని అన్నారు.

# ముందు జాగ్రత్తగా 'ఫ్లాగ్ మార్చ్'లు

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పెరిగిన పహారా

**హైదరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో పోలీసు శాఖ వరుస ఫ్లాగ్ మార్చ్‌లతో ఎక్కడా శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేబడుతోంది. ఎన్నికల వేళ సున్నిత, అతి సున్నిత ప్రాంతాలతో పాటు సమస్యాత్మక ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు పోలీసులకు ప్రతీసారి సవాల్‌గా నిలుస్తున్న నేపథ్యంలో ఈసారి ఇటువంటి ప్రదేశాలలో ఇబ్బందులు లేకుండా వుండేందుకు పారామిలటరీబలగాలతో కలిసి పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడంతో పాటు అక్కడ పహారా పెంచి ప్రజల్లో ధైర్యం నింపసాగారు. మరోవైపు ఎన్నికల సమయంలో రౌడీలు, నేరగాళ్ల తోక జాడించకుండావుండేందుకు ఆయాప్రాంతాల పోలీసులు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు బైండోవర్ చేయడం మొదలు పెట్టారు.

ఎన్నికల వేళ పోలీసు శాఖ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. స్థానిక పోలీసులతో పాటు బందోబస్తు కోసం వచ్చిన కేంద్ర బలగాలు ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొనడం ఆనవాయిగా వస్తోంది. ఈ ఆనవాయితీ ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఎన్నికలకు ఇంకా మూడు వారాల సమయం మాత్రమే వుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా శాంతి భద్రతల సమస్యలు రాకుండా వుండేందుకు పోలీసులు ముందస్తుగా అనేక చర్యలు చేబట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వారంరోజులుగా కొనసాతుతున్న ఫ్లాగ్ మార్చ్‌లు. ప్రతీ జిల్లాలలో సున్నిత, అతి సున్నిత ప్రాంతాలతో పాటు ఎన్నికల వేళ గొడవలు జరిగేందుకు ఆస్కారం వున్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి అక్కడ ఎలాంటి ఇబ్బందులు


హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ దృశ్యం

లేకుండా చూడడం ఫ్లాగ్ మార్చ్ లక్ష్యం. ఫ్లాగ్ మార్చ్‌లో పదుల సంఖ్యలో పోలీసులతో పాటు పై అధికారులు కూడా పాల్గొంటూ ప్రజలకు ధైర్యం చెబుతున్నారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో ఫ్లాగ్ మార్చ్‌లు ఎక్కువగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లోని పాతబస్తీతో పాటు పశ్చిమ మండలంలో ఎక్కువగా కొనసాగుతున్నాయి. ఫ్లాగ్ మార్చ్‌ల వల్ల పోలీసులు ఆయా ప్రాంతాల ప్రజలతో మమేకం అవుతూ నేరగాళ్ల, రౌడీలు, అసాంఘీక చర్యలకు పాల్పడే వారి గురించి సమాచారం సేకరించసాగారు. ఫ్లాగ్ మార్చ్‌ల లో పాల్గొంటున్న పోలీసులు గల్లీలతో పాటు గొడవలకు ఆస్కారం వున్న ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. ఇదే సమయంలో ఇక్కడ ఏర్పాటవుతున్న పోలింగ్ కేంద్రాలను సైతం పరిశీలించసాగారు. ట్రై కమిషనరేట్లలో నిత్యం కొన్ని బస్తీలలో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడంగమనార్హం. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోనూ ఇది కొనసాగుతోంది. ఇదిలావుండగా రాష్ట్రంలో ఎన్నికల వేళ శాంతి భద్రతలు సవ్యంగా వుండేందుకు ఓవైపు ఫ్లాగ్ మార్చ్‌లు కొనసాగుతుండగా ఇంకోవైపు రౌడీషీటర్లు, నేరగాళ్లు, మాజీ నేరగాళ్ల తోక జాడించకుండా వుండేందుకు పోలీసులు కౌన్సిలింగ్, బైండోవర్లు మొదలు పెట్టారు. పోలీసు స్టేషన్ల వారిగా ఇప్పటికే రౌడీషీటర్లతో పాటు నేరగాళ్లు, మాజీ నేరగాళ్లను స్టేషన్లకు పిలిపించి ఎన్నికల సమయంలో బుద్ధిగా మసలుకోవాలని, ఎలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చ రించడం మొదలు పెట్టారు. ఇందులో కొందరు రౌడీలు, నేరగాళ్లు, మాజీ నేరగాళ్లను నిబంధనల మేరకు ఆయా ప్రాంతాలలోని తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయించి వారి బంధువుల హామీ మీదట విడుదల చేస్తున్నారు. ఎన్నికల సమయంలో రౌడీలతో పాటు నేరగాళ్లు, మాజీ నేరగాళ్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం, బైండోవర్ చేయడం సా ధారణ విషయమే అయినా ఈసారి జరిగే ఎన్నికలు హోరాహోరిగా సాగే వీలుండడంతో వీరంతా ఏ పార్టీ తరఫునా చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడకుండా వుండేం దుకు పోలీసులు తమ వంతు ప్రయత్నాలు చేయసాగారు. మరోవైపు ఆయా రాజకీయ పార్టీలలో చురుకుగా పనిచేస్తూ పోలీసు రికార్డుల్లో నేరచరిత్ర కలిగిన వారిపైనా పోలీసులు నిఘా వుంచారు.

# ఎలక్షన్ 'కూలీల' వెంట నేతల పరుగు

## కేడర్ సరిపోని పార్టీల వినూత్న ప్రయోగం
### రోజు వారీగా రూ.500 నుంచి 800 చెల్లింపు
### అదనంగా టీ, టిఫిన్లు, భోజనం



**హైదరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సందడి నెలకొంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభ్యర్థులు ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అవసరమైన ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా వినియోగించుకుంటున్నారు. ఊరూవాడా తిరుగుతూ తమకు ఓటు వేయాలని ప్రజలను వేడుకుంటున్నారు. అయితే...ఏ పార్టీ అభ్యర్థి ప్రచారానికి వెళ్లినా ఆయన వెంట మందీ మార్బలం ఉండాల్సిందే. ఎన్నికల్లో ఎలాగైనా గట్టెక్కాలనే ఏకైక లక్ష్యంతో అభ్యర్థులు పార్టీ కేడర్ అంతటిని ప్రచారంలో దింపుతున్నారు. అభ్యర్థులు తాము ఓట్ల వేటలో ఒక ప్రాంతానికి వెళ్లినప్పుడు మరొక ప్రాంతంలో ప్రచారం చేయడానికి తమ కుటుంబ సభ్యులతో పాటు అత్యంత సన్నిహితులతో ప్రచారానికి పంపిస్తున్నారు. అభ్యర్థి ఓట్లు అడగడానికి వెళ్లినప్పుడు ఆయన వెంట ఎంత ఎక్కువ సంఖ్యలో అనుచరగణం, కార్యకర్తలు ఉంటే ఆ అభ్యర్థికి అంత బలం ఉన్నట్లు ఓటర్లు భావిస్తారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల వెంట ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుచరులు ఎలాగూ ఉంటారు. అయితే, కేడర్ సరిపోని పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి దినసరి కూలీలను ఉపయోగించుకుంటున్నారు. తమ పార్టీ కేడర్ సరిపోను సంఖ్యలో లేకపోవడంతో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు ఏమాత్రం తగ్గకుండా బలం నిరూపించుకోవడానికి దినసరి కూలీలు, నగరానికి బతుకు దెరువు కోసం ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కూలీలను తమ వెంట తిప్పుకుంటున్నారు. దినసరి కూలీలకు ఈ రోజుల్లో ఎలాంటి పనులు కూడా దొరికే పరిస్థితి లేకపోవడంతో వారు కూడా అభ్యర్థుల వెంట ప్రచారానికి వెళ్లడమే బెటర్ అనే భావనలో అభ్యర్థుల వెంట ప్రచారానికి వెళ్లడానికే మొగ్గు చూపుతున్నారు. ఇదిలా ఉండగా, రోజువారీ కూలీలకు పొద్దంతా కష్టపడితే వచ్చే డబ్బుల కన్నా అభ్యర్థులు ఇచ్చే పైసలే ఎక్కువగా వస్తున్నాయని దినసరి కూలీలు భావిస్తున్నారు. దీంతో పాటు అదనంగా వారికి ఉదయం టీ మొదలుకుని టిఫిన్లు, మధ్యాహ్నా భోజనంతో పాటు అభ్యర్థి ఆర్థిక పరిస్థితిని బట్టి రోజుకు రూ.500 నుంచి 800 వరకు ముట్టజెబుతున్నారు. దీంతో దినసరి కూలీలు పనుల కోసం చూడకుండా ప్రచారానికి ఏ అభ్యర్థి పిలుస్తాడా అనే పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. దీంతో అభ్యర్థులు ప్రచారానికి వెళ్లేడానికి ముందుగానే కూలీలను బుక్ చేసుకుంటున్నారు. కూలీలు కూడా ఉదయం లేవగానే అభ్యర్థుల ఇంటి ముందు వాలిపోతూ అల్పాహారం తీసుకుని ప్రచారానికి బయల్దేరుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా పొద్దంతా కష్టపడి అలసిపోయిన నాయకులు, కార్యకర్తలకు అభ్యర్థులు తమ ఆర్థిక పరిస్థితిని బట్టి ప్రచారం ముగిసిన వెంటనే బీరు, బిర్యానీ కూడా సమకూర్చుతున్నట్లు తెలిసింది. అనుచరులు చేజారిపోకుండా ఇవన్నీ ఏర్పాట్లు అభ్యర్థులు చేసుకుంటున్నారు. దీంతో మద్యం షాపులకు, హోటళ్లు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అనుచరులతో కిటకిటలాడుతున్నాయి. మరికొందరు అభ్యర్థులు ఏకంగా తమ పార్టీ కార్యాలయానికి సమీపంలో ఉన్న హోటళ్లను బుక్ చేసుకుని అక్కడ అల్పాహారం చేసిన తరువాతనే ప్రచారానికి వెళుతున్నారు.

# బిసి సిఎం ఖాయం



మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన బిజెపి బిసి ఆత్మగౌరవ సభలో ప్రధాని మోడీ, పవన్

≫ గుప్పించారు. ఈ సందర్భంగా సమ్మక్క-సారలమ్మ,యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామి వారిని ప్రధాని మోడీ స్మరించుకున్నారు. నా కుటుంబ సభ్యులారా అంటూ తెలుగులో ప్రసంగించిన మోడీ'' పుణ్యభూమి తెలంగాణకు ప్రణామాలు.బీసీ ఆత్మగౌరవ సభలో పాల్గొనడం నా అదృష్టం. మీ ఆశీర్వాదంతోనే నేను ప్రధాని అయ్యాను. మీ ఆశీర్వాదంతోనే బిజెపి బీసీ వ్యక్తి తెలంగాణ సిఎం అవుతారు' అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు బిజెపిపైనే విశ్వాసంతో ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. నీళ్లు,నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం వచ్చింది. నీళ్లు,నిధులు,నియామకాలపై బిఆర్ఎస్ మోసం చేసింది. తొమ్మిదేళ్లుగా బీసీ,ఎస్సీ,ఎస్టీ విరోధ అధికారంలో ఉన్నారు. బీసీల ఆకాంక్షలను ఎప్పుడూ బిఆర్ఎస్ పట్టించుకోలేదు. తెలంగాణ వచ్చాక బీసీలను మోసం చేశారు. తెలంగాణ ప్రజలు బిజెపిపైనే విశ్వాసంతో ఉన్నారు.' అని తెలిపారు. బిఆర్ఎస్... కాంగ్రెస్ సీ టీమ్,బిఆర్ఎస్ సీటీమ్... కాంగ్రెస్,రెండు పార్టీల డిఎన్ఏ ఒక్కటే అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ ఒకే నాణానికి ఉన్న రెండు ముఖాలని ఆరోపించారు. అవినీతి,కుటుంబ పాలన,బుజ్జగింపు రాజకీయాలు బిఆర్ఎస్, కాంగ్రెస్ లక్షణాలు అని ఆరోపించారు. బీసీల ఆకాంక్షలను పట్టించుకునేది బిజెపి మాత్రమేనని, బీసీలకు ఎక్కువ టిక్కెట్లు ఇచ్చింది బిజెపినే అని వెల్లడించారు.''మీ ఆశీర్వాదంతోనే నేను ప్రధాని అయ్యాను. నేను ప్రధాని అయ్యేందుకు ఎల్బీస్టేడియం వేదిక అయ్యింది. ఇక్కడి నుంచే తెలంగాణకు బీసీ సిఎం రాబో తున్నారు. ఈ నెలతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారు' అని పేర్కొన్నారు. ఓబీసీ అయిన నన్ను ప్రధానిని చేసింది బిజెపినే,ఇప్పుడు తెలంగాణలో బీసీని సిఎం చేద్దామని స్పష్టం చేశారు. ఓబీసీ కేంద్రమంత్రులు ఎక్కువగా ఉన్నది ఎన్డీఏ హయాంలోనే, ఓబీసీలకు ఎంపీలుగా ఎక్కువ అకవాశాలిచ్చింది బిజెపినే అని తెలిపారు. బీసీ యువత కోసం బిఆర్ఎస్ ఏమీ చేయట్లేదని, బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాహాయం ఇస్తామన్న వాగ్దానాన్ని బిఆర్ఎస్ నెరవేర్చలేదన్నారు. మెడికల్,డెంటల్ సీట్లలో ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. విశ్వకర్మ పథకం ద్వారా బీసీలకు అవకాశాలు ఇచ్చామని తెలిపారు. బిఆర్ఎస్ నేతలో అహంకారం కనిపిస్తోందదని తప్పుపట్టారు. అవినీతి సర్కార్‌ను ఇంటికి పంపడం ఖాయమని, తెలంగాణలో బిజెపి సర్కార్ ఏర్పడటం ఖాయమని స్పష్టం చేశారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ల లీకేజీ... యువత జావితాలను దుర్భరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను మోసం చేసిన బిఆర్ఎస్‌ను ఇంటికి పంపాలా... వద్దా? అని ప్రశిననంచారు. అధికారంలోకి వస్తే పేదలకు ఐదేళ్ల పాటు ఉచితంగా బియ్యం అందిస్తామని, పేదలకు ఉచితరేషన్... ఇది మోడీఇస్తున్న గ్యారంటీ' అని ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బిఆర్ఎస్ నేతలను విడిచి పెట్టామని కాంగ్రెస్ నేతలు మాపై ఆరోపణలు చేస్తున్నారని,అవినీతి సొమ్ముతిన్న ఏ ఒక్కరినీ వదిలేదని లేదని, అవినీతి చేసిన వారిని కచ్చితంగా జైలులో వేస్తామని మోడీ హెచ్చరించారు. తెలంగాణలో మార్పు తుఫాన్ కనిపిస్తోందని, ఇక్కడి నేతలు మోడీని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో ఇక్కడి నేతలకు సంబంధం ఉందని, విచారణ చేస్తున్న దర్యాప్తు సంస్థలను తిడుతున్నారని పేర్కొన్నారు. జనాన్ని దోచుకున్నవారు... ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేయాల్సిందే స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని దోచుకోవాలన్నదే బిఆర్ఎస్,కాంగ్రెస్ లక్ష్యమని, వారి పిల్లలకు దోచిపెట్టడమే వాళ్ల పని, మీ పిల్లల భవిష్యత్ వారికి ఏమాత్రం పట్టదు, ఒక తరం భవిష్యత్‌ను బిఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసింది. నీళ్లు,నిధులు,నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం వచ్చిందని, నీళ్లు,నిధులు, నియామకాలపై బిఆర్ఎస్ మోసం చేసిందని ఆరోపించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో అమరులయ్యారని, తెలంగాణలో వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. యువతను మోసం చేస్తునన బిఆర్ఎస్ వెళ్లిపోవాలా? వద్దా? డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తామన్న మాట గాలిమూటగా మారిపోయిందన్నారు.

## బిసిని సిఎం చేసే ధైర్యం మోడీకే ఉంది

≫ ప్రతిరూపమే మోడీ అన్నారాయన. అంతర్జాతీయస్థాయిలో భారత్‌ను మోడీ అగ్రగామిగా నిలిపారని పవన్ కొనియాడారు. ప్రతి భారతీయుడి గుండెల్లో ధైర్యం నింపిన వ్యక్తి అన్నారు. అలాంటి ప్రధాని మోడీకి తాము ్ర అండగా ఉంటామని పవన్ తెలిపారు. మంగళవారం ఎల్‌బీ స్టేడియంలో బీజేపీ నిర్వహించిన ఆత్మగౌరవ సభలో ప్రధానితో పాటు జనసేన అధ్యక్షులు పాల్గొన్నారు. బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ బీసీలను ముఖ్య మంత్రి చేస్తామని ప్రకటించడానికి ధైర్యం ఉండాలని.. ఆ ధైర్యం బీజేపీ చేసిందన్నారు. సామాజిక తెలంగాణ, బీసీతెలంగాణకు తానుపూర్తిగా మద్ధతిస్తున్నానని అన్నారు. తెలంగాణ సాధించిన నీళ్లు, నిధులు, నియామకాలు అందరికీ అందాయా? అన్నది పెద్ద ప్రశ్న అన్నారు. సకల జనులు ఉద్యమిస్తేనే తెలంగాణ వచ్చిందన్నారు. జల్.. జంగల్.. జమీన్ అంటూ కొమురం బీమ్ పోరాడారని పవన్ అన్నారు.

మోడీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగడం లేద న్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుంటే ఆర్టికల్ 370 రద్దు చేసి ఉండేవారు కాదని.. మహిళా బిల్లు తెచ్చేవారు కాదన్నారు. ఎన్నికలనే దృష్టిలో పెట్టుకొని ఉంటే ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకునే వారు కాదన్నారు. దేశ ప్రయోజనాలే మోడీని నిర్దేశిస్తాయని ఎన్నికల ప్రయోజనాలు కాదన్నారు పవన్. మూడోసారి మోడీ ప్రధాని అవుతారని.. ఔర్ ఏక్ బార్ మోడీ అంటూ పవన్ కళ్యాణ్ నినదించారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:07/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 864873
2nd Prize Rs.7000/- 69771
3rd Prize Rs.3500/-
03461 12979 32651 62112 66740
72364 72802 73632 96848 98978
4th Prize Rs.200/-
0799 1426 1701 1784 2382 3154 5831
6689 6875 8492
5th Prize Rs.100/-
0679 4811 5102 5478 5700 5847 5975
6679 6984 9900
6th Prize Rs.50/-
0134 1772 2887 5193 6391 7905 9254
0163 1911 2914 5306 6523 8032 9428
0237 1914 3101 5362 6543 8134 9474
0348 1936 3125 5527 6650 8176 9555
0526 1950 3293 5587 6674 8209 9582
0719 2000 3317 5620 6739 8257 9593
0838 2058 3414 5663 6746 8370 9616
1165 2303 3489 5750 6766 8526 9648
1422 2316 3576 5816 6922 8825 9707
1452 2442 3927 5875 7202 8927 9805
1506 2444 4354 5895 7459 8956
1614 2470 4553 5921 7605 8998
1631 2553 4571 6184 7669 9110
1681 2595 4949 6246 7773 9194
1761 2702 4963 6281 7876 9232

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 659509
2nd Prize Rs.7000/- 96749
3rd Prize Rs.3500/-
06814 14594 15543 19509 28069
40551 58941 70885 78443 91943
4th Prize Rs.200/-
0240 0440 0463 1238 1675 2396 2639
2903 2938 9153
5th Prize Rs.100/-
0309 0465 2413 4930 6820 7448 8249
8611 9679 9834
6th Prize Rs.50/-
0124 1841 3166 4746 6156 7223 8758
0265 1843 3300 4995 6252 7365 8818
0297 1873 3475 5009 6337 7416 8885
0349 2128 3781 5359 6396 7619 9021
0351 2137 3880 5431 6410 7671 9169
0371 2145 3950 5436 6471 7681 9212
0430 2337 4030 5445 6568 7735 9523
0562 2343 4065 5551 6633 7737 9552
0745 2490 4077 5646 6674 7800 9609
0802 2560 4151 5650 6687 8409 9857
1211 2563 4220 6026 6731 8482
1277 2615 4495 6039 6791 8483
1412 2718 4526 6058 6848 8555
1551 2774 4617 6084 6872 8624
1827 3081 4685 6142 7020 8728

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:07/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 757728
2nd Prize Rs.7000/- 54125
3rd Prize Rs.3500/-
07068 17973 33632 50548 53494
55543 61428 66107 66920 69661
4th Prize Rs.200/-
1316 1321 1580 2572 3630 4741 4871
8564 8571 9805
5th Prize Rs.100/-
0045 1262 1804 3692 4687 5017 5567
6844 7242 9267
6th Prize Rs.50/-
0293 2244 3330 4324 5523 7862 8899
0506 2276 3375 4340 5585 7957 8941
0580 2317 3400 4429 5597 7999 9065
0647 2355 3424 4491 5934 8020 9068
1015 2490 3492 4565 6016 8025 9350
1081 2582 3783 4639 6282 8063 9503
1201 2585 3884 4826 6473 8067 9542
1204 2762 3951 5054 6984 8104 9706
1297 2825 3971 5154 7298 8160 9855
1313 2974 3978 5162 7316 8185 9957
1372 3061 3982 5189 7416 8320
1750 3097 4085 5232 7489 8556
1890 3235 4195 5412 7543 8632
1969 3326 4212 5441 7736 8674
2109 3329 4271 5472 7831 8859

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 568192
2nd Prize Rs.7000/- 43546
3rd Prize Rs.3500/-
01023 28904 33225 40054 64487
68119 76878 80857 82382 83371
4th Prize Rs.200/-
0651 1461 2442 2882 4313 4782 5174
6369 8186 9136
5th Prize Rs.100/-
0022 2534 4742 5065 5103 5440 6999
7575 8280 8762
6th Prize Rs.50/-
0077 1315 2822 4469 5871 7132 8824
0138 1454 3033 4470 6024 7359 8865
0149 1485 3211 4523 6171 7373 9215
0238 1743 3237 4552 6383 7454 9228
0350 1795 3344 4597 6404 7578 9285
0488 1857 3355 4738 6610 7675 9401
0611 1981 3434 4816 6643 7697 9453
0763 2053 3636 4975 6764 7707 9489
0863 2165 3974 5157 6771 7832 9843
0888 2199 4064 5253 6792 7935 9931
0962 2220 4269 5288 6987 7937
1178 2254 4296 5533 7038 8353
1230 2373 4314 5572 7057 8463
1260 2426 4353 5638 7088 8532
1281 2434 4395 5826 7094 8562

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:07/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 998611
2nd Prize Rs.7000/- 19913
3rd Prize Rs.3500/-
25766 46670 47349 54939 56110
61381 67345 75874 77628 87695
4th Prize Rs.200/-
0134 0812 2014 2315 2586 4701 5256
6174 7616 9797
5th Prize Rs.100/-
0564 0579 3511 4240 4560 4582 5515
7017 8365 8593
6th Prize Rs.50/-
0204 1433 2838 4050 6202 7429 8412
0435 1468 2959 4150 6206 7553 8823
0479 1614 2981 4174 6231 7731 9014
0617 1664 2987 4199 6235 7739 9086
0785 1781 3081 4764 6274 7873 9244
0829 1872 3137 4783 6340 8010 9698
1040 2089 3309 4907 6576 8101 9765
1061 2206 3336 5109 6689 8114 9844
1086 2244 3449 5146 6808 8121 9925
1088 2582 3498 5649 6834 8139 9928
1105 2618 3513 5692 7067 8250
1140 2622 3544 5856 7226 8286
1181 2660 3612 5928 7245 8315
1187 2737 3614 6104 7397 8391
1270 2792 3678 6151 7418 8406

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 672916
2nd Prize Rs.7000/- 71199
3rd Prize Rs.3500/-
04407 16422 29038 31047 41857
44643 47748 52985 53916 63224
4th Prize Rs.200/-
1041 1890 2046 2240 2567 3321 4712
5361 8122 8182
5th Prize Rs.100/-
2468 3516 4390 5132 6148 6834 7036
7270 8384 9418
6th Prize Rs.50/-
0027 2199 3870 5150 6470 7335 9133
0394 2284 3995 5310 6486 7388 9320
0475 2292 4037 5318 6560 7429 9421
0676 2312 4040 5380 6566 7501 9431
0730 2321 4048 5393 6591 7541 9522
0955 2738 4292 5534 6811 7607 9537
1149 2926 4295 5782 6873 7672 9547
1216 2955 4458 5822 6920 7715 9656
1345 3025 4660 5957 6974 7864 9816
1630 3070 4724 6063 7055 8080 9879
1649 3184 4766 6171 7093 8317
1705 3278 4887 6189 7142 8914
1744 3285 4997 6303 7165 8929
1758 3328 4998 6441 7226 9052
2074 3745 5141 6466 7331 9122

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:07/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 276167
2nd Prize Rs.7000/- 76687
3rd Prize Rs.3500/-
02369 14781 30697 30980 40887
46726 56841 63101 73828 87924
4th Prize Rs.200/-
0901 1871 2056 3560 3984 5731 6320
7386 8335 9549
5th Prize Rs.100/-
0208 0448 4472 5042 6149 7319 7902
8013 8671 9656
6th Prize Rs.50/-
0057 1138 2953 4183 6137 7748 9187
0205 1269 2994 4301 6267 7766 9305
0259 1488 3106 4504 6328 7944 9463
0267 1875 3160 4638 6388 8011 9471
0313 1919 3258 4808 6396 8255 9569
0356 2063 3326 4878 6647 8288 9645
0381 2085 3650 5105 7151 8511 9676
0385 2256 3722 5173 7175 8585 9890
0669 2335 3773 5464 7211 8834 9945
0767 2409 3889 5516 7217 8885 9980
0771 2434 3935 5532 7270 8887
0846 2518 3939 5717 7328 8894
0951 2746 4019 6003 7392 8919
1062 2752 4048 6050 7562 8986
1107 2802 4131 6120 7726 9076

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 494385
2nd Prize Rs.7000/- 29316
3rd Prize Rs.3500/-
02846 05902 07528 23493 50210
64574 83088 91790 94688 98398
4th Prize Rs.200/-
0400 1294 1912 3462 5372 6445 7023
7359 8253 8545
5th Prize Rs.100/-
0980 3442 3977 4291 5740 6776 7268
7973 8429 9709
6th Prize Rs.50/-
0054 1173 2641 3778 6062 7245 9218
0074 1297 2644 3797 6301 7333 9248
0136 1303 2760 3876 6311 7506 9394
0173 1462 2822 3916 6320 7510 9431
0197 1515 2880 4396 6422 7596 9642
0431 1549 2916 4439 6432 7766 9824
0451 1579 2992 4441 6447 7884 9840
0547 1680 3046 4514 6502 8011 9847
0549 1749 3079 4899 6505 8017 9934
0566 2018 3203 5033 6590 8170 9978
0664 2158 3299 5545 6660 8440
0745 2195 3392 5664 7095 8533
0792 2325 3471 5697 7130 8733
1024 2570 3608 5949 7172 8812
1029 2620 3712 5979 7210 9056

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:07/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 358284
2nd Prize Rs.7000/- 47590
3rd Prize Rs.3500/-
11259 18383 25138 28744 33648
37200 50112 56345 88311 98410
4th Prize Rs.200/-
0637 0776 1114 5019 5716 7594 8695
9501 9860 9930
5th Prize Rs.100/-
1706 2634 3901 4686 4713 4890 5351
6094 7344 8963
6th Prize Rs.50/-
0106 1458 3126 5237 6202 7171 8865
0230 1474 3127 5279 6317 7235 8956
0337 1580 3161 5327 6349 7281 8974
0436 1598 3278 5330 6390 7461 9183
0482 1678 3627 5426 6469 7588 9395
0576 1693 3730 5818 6470 7819 9423
0725 1869 3755 5841 6629 7848 9495
0824 1936 3839 5860 6644 7971 9626
0846 2082 3891 5866 6678 8029 9714
0936 2111 3902 5903 6871 8097 9925
1018 2130 3948 5948 6983 8147
1032 2399 3998 6003 6988 8189
1083 2462 4336 6061 6997 8486
1218 2516 4837 6142 7068 8503
1452 2934 5018 6176 7129 8856

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 946846
2nd Prize Rs.7000/- 34714
3rd Prize Rs.3500/-
03950 09574 36805 58004 64813
68213 76485 79996 84122 93064
4th Prize Rs.200/-
0538 1066 1150 1820 2909 4572 5217
5773 8143 8622
5th Prize Rs.100/-
0185 1022 1024 2246 2954 3884 3944
5399 7952 8221
6th Prize Rs.50/-
0065 1948 3135 5033 6581 7654 9140
0190 1974 3148 5081 6582 7860 9186
0727 2151 3240 5116 6683 7866 9540
0792 2258 3257 5183 6720 8013 9683
0810 2438 3813 5391 6728 8028 9697
0862 2511 3917 5611 6776 8086 9713
1054 2535 3985 5781 6816 8301 9750
1221 2582 4118 5981 7069 8334 9901
1293 2638 4203 5985 7182 8375 9902
1504 2684 4292 6051 7340 8402 9932
1507 2815 4378 6124 7431 8425
1575 2840 4405 6175 7501 8800
1707 2914 4637 6267 7531 8868
1761 2999 4876 6440 7559 8949
1870 3094 4906 6506 7580 8983

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:07/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 173336
2nd Prize Rs.7000/- 95206
3rd Prize Rs.3500/-
16501 27273 27904 38421 38898
49942 51230 62648 73927 84349
4th Prize Rs.200/-
0128 0274 0976 2620 4350 5431 5598
5962 6911 8033
5th Prize Rs.100/-
0265 0934 1039 2166 3334 4710 7219
7284 7540 9126
6th Prize Rs.50/-
0001 1643 2940 4658 6004 7606 8950
0085 1731 3019 4782 6243 7684 8963
0133 1773 3088 4950 6250 7758 8977
0183 1779 3135 5173 6381 7922 8982
0245 2005 3290 5310 6684 8039 9262
0350 2092 3325 5319 6704 8136 9462
0429 2248 3365 5377 6729 8221 9498
0495 2361 3385 5644 6744 8242 9551
0580 2476 3663 5658 6871 8315 9559
0947 2492 3781 5675 7099 8486 9990
1015 2582 3909 5696 7207 8630
1207 2593 4244 5729 7225 8706
1549 2679 4286 5772 7240 8750
1577 2778 4303 5780 7441 8831
1583 2809 4612 5907 7446 8907

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 761109
2nd Prize Rs.7000/- 72782
3rd Prize Rs.3500/-
15541 26477 37168 48752 59744
61456 72394 83765 94343 94838
4th Prize Rs.200/-
0299 2901 2920 3111 3837 7322 7504
9150 9662 9736
5th Prize Rs.100/-
0347 1503 3661 3927 6116 6815 6991
7777 8885 9622
6th Prize Rs.50/-
0025 0920 2870 4479 6081 7265 9288
0045 0937 3177 4536 6228 7351 9297
0329 1309 3259 4952 6231 7450 9384
0333 1436 3420 5024 6241 7568 9452
0337 1494 3486 5148 6303 7861 9471
0362 1508 3496 5319 6330 7879 9663
0365 1544 3508 5406 6347 8007 9684
0580 1549 3609 5478 6365 8284 9690
0632 1708 3682 5481 6377 8402 9863
0711 1753 3831 5620 6406 8435 9914
0735 1772 3942 5688 6585 8454
0762 2274 3952 5780 6756 8588
0794 2497 4110 5933 7183 8644
0815 2836 4130 5961 7185 8958
0870 2855 4392 6049 7211 9196

# ఢిల్లీ దొరలెందుకు?

≫ సభలో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని నియోకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలు ఎన్నికల వచ్చాయంటే పరేషాన్ కావద్దని ఆలోచించి అభివృద్ధి చేసేవారికి ఓటు వేయాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఎంతోమంది గారడివాళ్లు వవస్తారని వారి మాటలు నమ్మి ఓట్లు వేస్తే మళ్లీ అంధకారంలోకి తెలంగాణ పోతుందన్నారు. ఉద్యమ సమయంలో నీళ్లు నియామాకాలు నిధులు అంటూ పోరాటం చేశామని నేడు వాటిని సాధించుకుని ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. దేశంలో రాజకీయ పరిణితి చెందాలన్నారు. ప్రజాస్వామ్యంలో పరిణిత ఉంటే ప్రజాప్రతినిధులు పశువుల్లా అమ్ముడు పోరన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల నడవడికలను ప్రజలు గమనించాలని ఎవరికి ఓట్లు వేస్తే మన తెలంగాణ సస్యశ్యామలంగా ఉంటుందో తెలుసుకోవాలన్నారు. బిసిలకు చాలా తక్కువ అవకాశాలు వస్తాయని వచ్చిన అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంథని నియోజవర్గంలో బిసి బిడ్డ పుట్ట మధుకు బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చిందని బిసి బిడ్డను గెలిపించుకునే భాద్యత మంథని నియోజకవర్గంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాల పైన ఉందన్నారు. రాష్ట్రంలో మళ్లీ మూడవసారి బిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందదని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మంథనిలో మరో పార్టీ ఎమ్మెల్యే ఉంటే అభివృద్ధి పనులు సక్రమంగా జరుగవన్నారు. ఓట్లు వేసే ముందు ప్రజలు ఆలోచించాలని ఎవరో చెప్పారని ఓట్లు వేయకూడదన్నారు. అదేవిధంగా డబ్బులకు ఓట్లను అమ్ముకోవద్దని ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధమన్నారు. తెలంగాణ కోసం బిఆర్ఎస్ పారీ ఏంచేసిందో ప్రజలకు తెలుసునని అదేవిధంగా 50ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో గమనించాలన్నారు. గతంలో ఉన్న తెలంగాణను ఉడగొట్టింది కాంగ్రెస్‌పార్టీయేనని ఆనాడు ఇడ్లీసాంబర్ ఉద్యమం సాగిందన్నారు. నేడు మళ్లీతెలంగాణ ఉద్యమం ద్వార పోరాడి 33పార్టీల మద్దతును కూడగట్టుకుని తెలంగాణరాష్ట్రాన్ని సాధించుకున్నా మన్నారు.

**ఓటువాక్కు వజ్రాయుధం: సిఎం**

**ప్రభాతవార్త, ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** మంచిర్యాల జిల్లాలో మంగళవారం రోజు జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు, వచ్చాక అభివృద్ధి ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని,ఎన్నికలు వచ్చిన ప్రతీసారి అనేక పార్టీలు, వ్యక్తులు వస్తూ ఉంటారని, పార్టీల పరిస్థితిని, వ్యక్తుల గురించి పూర్తిగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, తమ తలరాతలను మార్చేది ఓటేనని అది ఏదో సరదా కోసం వేసేది కాదని అన్ని ఆలోచించి, అభివృద్ధిని చూసి ఓటువేయాలని అన్నారు. ఎవరు అభివృద్ధి చేశారో, ఏ పార్టీని గెలిపించాలో లాభనష్టాలు చర్చించి ఆలోచించి ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని అన్నారు. పార్టీలు ప్రజల గురించి ఆలోచించినప్పుడు మాత్రమే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత 60 సంవత్సరాల కాలంలో ఎలా ఉందో, ఏమి అభివృద్ధిని చేసిందో ప్రజలకు తెలుసని అన్నారు. కరెంటు సరిగా ఉండేది కాదని, రైతుల పంటలకు సరిగా నీరులేక ఎండిపోయి రైతుల ఆత్మహత్యలు ఉండేవని అన్నారు. కానీ నేడు రైతులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. రైతుబంధు, రైతుభీమాతో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే మంచిర్యాల జిల్లా ఏర్పాటు అయి ఉండేదా అని పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా ఏర్పడడానికి ముఖ్య కారణం మీ జిల్లా నాయకుల కృషేనని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ దట్టమైన అడవి ప్రాంతం కావున అది ఎలాగో జిల్లాగానే ఉంది కాబట్టి మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ నాలుగు జిల్లాలుగా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే ఉమ్మడి ఆదిలాబాద్‌లో నాలుగు జిల్లాల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

రేషన్ షాపులో తెల్లరేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో పెన్షన్ 200 ఉంటే ఇప్పుడు 2000 రూపాయలు అయిందన్నారు. ప్రతీ ఒక్కరి గురించి ఆలోచించడం జరుగుతుందన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతులకు 24 గంటల పాటు కరెంటు పోకుండా సాగుకు నీరందించే విధంగా చేస్తున్నామన్నారు. వృద్దాప్య, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్, రైతుబంధును అంచెలంచెలుగా పెంచుతూ వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు.



ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ జిల్లా కేదర్‌నాథ్ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేసిన రాహుల్ గాంధీ

# ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్

≫ డబుల్ బెడ్రూం, దళితులకు మూడు ఎకరాలు, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యలాంటి ఎన్నో పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని కేసీఆర్ అంటున్నాడని, నాగార్జున సాగర్, శ్రీశైలం, జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కట్టింది కాంగ్రెస్ పార్టే అని, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కూడా మొదలు పెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్, హైటెక్ సిటీ ,ఔటర్, మెట్రో, ఎయిర్‌పోర్ట్ కట్టింది కూడా కాంగ్రెస్ హయాంలోనే అనే తేల్చిచెప్పారు. కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కట్టిన మేడిగడ్డ నేడు కుంగిపోయింది.. కేసీఆర్ పాపం పండిపోయిందని దుయ్యబట్టారు. అన్నారం, సుందిళ్ల రేపోమాపో కుంగుతుందన్నారు. మిగులు తెలంగాణను నేడు అప్పుల పాలుచేశాడని ఆరోపించారు. 3వేల వైన్ షాపులు, 1200 బార్ షాపులు ఓపెన్ చేసి, 62వేల బెల్ట్ షాపుల తెరిచి బంగారు తెలంగాణ కాదు..బెల్టు షాపుల తెలంగాణ చేశాడని ఆరోపించారు. కేసీఆర్ అలంపూర్ జోగుళాంబ అమ్మవారిని కూడా మోసం చేశాడని, ఆలయానికి రూ.100కోట్లు కేటాయిస్తానని చెప్పి మంజూరు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ అతని కుటుంబ సభ్యులు ధరణి తీసుకొచ్చి భూములను దోచుకుంటున్నారని ఆరోపించారు. నారాయణపేట కొండగల్ ఎత్తిపోతల పథకం తాను తీసుకొస్తే కేసీఆర్ మూతపెట్టాడని ఆరోపించారు. రాష్ట్రంలో 11శాతం ఉన్న ముదిరాజ్‌లకు ఒక్క టికెట్ ఇవ్వలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 4సీట్లు కేటాయించిందన్నారు. ముదిరాజ్‌ల ఓట్లు కేసీఆర్‌కు అక్కరలేదా అని ప్రశ్నించారు. పచ్చి అబద్ధాలతోని కేసీఆర్ ప్రజలను మభ్యపెడున్నాడని ఫైర్ అయ్యారు. చేవేళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి రైతుల గోస చూసి 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తొలిరోజే సీఎం అయ్యాక తొలిసంతకం 9గంటల ఉచిత విద్యుత్ పైనే చేశాడని గుర్తుచేశారు. రూ.1200కోట్ల విద్యుత్ బకాయిలను రద్దు చేసిన ఘనత కూడా వైఎస్ఆర్‌కు కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటుంట్ అన్నారు. కేసీఆర్ కోటి ఎకరాలకు నీళ్లిచ్చానని చెప్తున్నాడని, నిజంగా కోటి ఎకరాలకు నీళ్లిస్తే 18లక్షల ఉన్న పంపుసెట్లు ప్రస్తుతం 25లక్షలకు పెరిగాయని, కాలువల ద్వారా నీళ్లిస్తే పంపుసెట్లు ఎలా పెరిగాయో చెప్పాలన్నారు. ఇవ్వాల రైతులను ఆదుకోవాలనే రైతులు పండించిన వరి పంటకు రూ.500 అదనంగా ఇచ్చేందుకు మ్యానిఫెస్టోలో పెట్టామని, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఏటా రూ.15 వేలు, రైతుకూలీలకు రూ.12 వేలు, 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు, ప్రతి ఇంటికి 200యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు బిడ్డగా టీపీసీసీ హోదాలో ఉన్న తన గౌరవం కాపాడాలని, ఉమ్మడి పాలమూరులో 14సీట్లు గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వస్తే నడిగడ్డ అభివృద్ధి జరగలేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని మేలచెర్వు చౌరస్తాలో నిర్వహించిన విజయభేరి సభకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ , ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆశీర్వాదంతో ఇవ్వాల గద్వాల ఆడబిడ్డ, జడ్పీ చైర్‌పర్సన్ సరితకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని, ఒక చదువుకున్న ఆడబిడ్డను మీరందరూ ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా గెలిపిస్తారన్నా సంపూర్ణమైన విశ్వాసం ఈ సభ ద్వారా గెలిపిస్తారన్నారు. రైతులకు మేలు చేసినట్లయితే ఇదే గద్వాల గడ్డ మీద చర్చకు రావాలని సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యకు టికెట్ ఇచ్చామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అత్యధికంగా ఓట్లు ఉన్న వాల్మీకి బోయలకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకున్నా, అధికారంలోకి వచ్చిన తర్వాత వాల్మీకి బోయలకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి వాల్మీకి బోయను తప్పకుండా ఎస్టీ జాబితాలో చేరుస్తామని సభాముఖంగా హామి ఇచ్చారు. రైతులు ఎవరు విద్యుత్ బిల్లులు కట్టకండి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యుత్ బకాయిలు ఎత్తివేస్తామని అన్నారని అన్నారు. మీరంతా నవంబర్ 30 జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.మల్లురవి, కొల్లాపూర్ వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థులు మెగారెడ్డి,జూపల్లి కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి ఉ.8.23, పుబ్బ రా.7.19
వ.రా.3.18-5.08
దు.ఉ.11.28-12.13
శుభసమయం ఉ.6.00-7.00
స్వాతి కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభప్రదమైన చర్చలలో పాల్గొంటారు. కష్టించి పనిచేసే తత్వం వలన లాభపడతారు.

**వృషభం :** విదేశీయాన యత్నాలు సానుకూల పడతాయి. కొత్త వారితో పరిచయం ఏర్పడుతుంది.

**మిథునం :** ఆర్థికపరమైన సర్దుబాట్లు నేర్పుగా చేయగలుగుతారు. ఆర్థికంగా ఇబ్బందులు చోటు చేసుకోవు.

**కర్కాటకం :** గృహోపకరణ వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రశాంతత కలిగి ఉంటారు.

**సింహం :** కాంట్రాక్టుదారులకు లాభసాటిగా ఉంటుంది. రాయబారాలు సాగిస్తారు.

**కన్య :** క్రమబద్ధమైన ప్రణాళికలను రూపొందించుకుంటారు. ఇరువర్గాల మధ్యలో సయోధ్యను కుదర్చగలుగుతారు.

**తుల :** ఉచిత సలహాలు ఇచ్చేవారి వలన విసుగు కలుగుతుంది. నూతన వస్తువుల కొనుగోలు.

**వృశ్చికం :** ప్రతి విషయంలోనూ ఆచితూచి నేర్పుగా వ్యవహరిస్తారు. స్వల్ప ధనలాభ సూచన.

**ధనుస్సు :** మీ పరోక్షంలో మీపై నేరారోపణలు చేస్తున్న వారిని గుర్తించగలుగుతారు.

**మకరం :** వాయిదా వేయకుండా పనులను సానుకూల పరచుకోవడం చెప్పదగినది.

**కుంభం :** ముఖ్యమైన అగ్రిమెంట్లలోని కీలకమైన లోపాలు మీ దృష్టికి వస్తాయి.

**మీనం :** సంతాన ఆరోగ్య విషయంలో శ్రద్ధను కనబరచవలసి ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

## ఏచూరికి సోనియా ఫోన్

### పొత్తులపై చర్చలు

**హైదరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులేదని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఫోన్ చేసి పొత్తులపై మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రెండు ఎమ్మెల్సీలు ఇస్తామని ఒక ఎమ్మెల్యే సీటను ఇస్తామని ఇందుకు ఒప్పుకోవాలని కోరినట్టు తెలిసింది. అదే విషయాన్ని సీతారాం ఏచూరి తెలం గాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో చర్చించారు. సోనియాగాంధీ ఫోన్ చేసిన విషయాన్ని చెప్పారు. మిర్యాలగూడ, వైరా సీట్లు ఇవ్వకుండా కాంగ్రెస్‌తో చర్చలు లేవని చెప్పారు. సీపీఎం బలమైన ఉద్యమం ఉన్న ఖమ్మంలో ఒక్కసీటు కూడా లేకుండా పొత్తులకు వెళ్లే అవకాశమే లేదని తమ్మినేని స్ప ష్టం చేశారు. ఇప్పటికే సీపీఎం మొదటి లిస్టు లో 14 మందికి అభ్యర్థులను ప్రకటించారు. తరువాత సోమవారం రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మంగళవారం మరో మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. దీంతో మొత్తం 19 స్థానాలకు సీపీఎం అభ్యర్థులను ప్రకటించింది.

## చంద్రబాబుకు కేటరాక్ట్ ఆపరేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్7:** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు... క్యాటరాక్ట్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఇప్పటికే రెండు సార్లు గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చంద్రబాబు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నాలుగు రోజుల క్రితం ఏఐజికి వచ్చిన చంద్రబాబు ఒకరోజు అక్కడే ఉండి పలు వైద్య పరీక్షలు చేయించుకొని ఇంటికి వెళ్లారు. సోమవారం మరోసారి ఆసుపత్రికి వెళ్లిన ఆయనకు వైద్యుల బృందం వివిధ వైద్య పరీక్షలు చేయడంతో పాటు చర్మ సంబంధిత చికిత్స అందించింది. మంగళవారం ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో క్యాటరాక్ట్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.

# బేగంపేట విమానాశ్రయంలో పిఎం మోడీకి బిజెపి నేతల స్వాగతం

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 7, ప్రభాతవార్త:** నగరంలోని ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బీ సీ ఆత్మగౌరవ సభకు హాజరయ్యేందుకు నగరానికి వచ్చిన ప్రధాని నరేంద్రమోదీకి బేగంపేట విమానాశ్రయంలో బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ నుంచి మంగళవారం సాయంత్రం గం 5.16లకు ప్రత్యేక విమానంలో ప్రధాని నరేంద్రమోదీ బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రత్యేక కాన్వాయ్‌లో మోదీ ఎల్బీస్టేడియానికి తరలి వెళ్లారు. విమానాశ్రయంలో మోదీకి కేంద్ర మంత్రి ,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వై.నరేష్‌కుమార్, జి.సుభాష్ చందర్, ఎ.వెంకట నారాయణరెడ్డి, రాంచందర్‌రావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, టి.శ్రీనివాసరెడ్డి, దాసరి మల్లేషం తదితరులు స్వాగతం పలికారు.



ఇందిరాపార్కు చౌరస్తా వద్ద మాట్లాడుతున్న ఈటల రాజేందర్

# కెసిఆర్ అహంకారానికి, ప్రజల ఆత్మగౌరవానికి మధ్య పోరు

## నేను గెలిస్తే గజ్వేల్ ప్రజలు గెలిచినట్టే

## బిజెపి గజ్వేల్ అభ్యర్థి ఈటల రాజేందర్

**గజ్వేల్, నవంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో రాక్షస పాలన పోవాలంటే గజ్వేల్ ప్రజలు నన్ను గెలిపించాలని బిజెపి గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ కోరారు. మంగళవారం గజ్వేల్‌లో నామినేషన్ దాఖలుచేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ అహంకారాన్ని అణచాలి, ఇక్కడ నేను గెలిస్తే గజ్వేల్ ప్రజలు గెలిచినట్టు అని అన్నారు. గజ్వేల్‌కు రమ్మని ఇక్కడి ప్రజలు హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో నన్ను కోరారని, కెసిఆర్ అహంకారాన్ని ఒడగొట్టాలి, గెలిస్తే నేను గెలిచినట్టు కాదు... గజ్వేల్ ప్రజలు గెలుస్తారు. నేను గెలిస్తే తెలంగాణ ఆత్మగౌరవం నిలబడుతుందన్నారు. ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అని, ప్రధాని మోడీ సొంత నియోజకవర్గమైన వారణాసికి నెలనెలా వెళ్ళి అక్కడి ప్రజల బాగోగులు పట్టించుకుంటున్నారు, కానీ కెసిఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రిగా గెలిచి తనను గెలిపించిన ఓటర్లను పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి ఎర్రవల్లి వస్తుంటే రోడ్డుపై ఉన్న వ్యాపారస్తులు ఇబ్బంది పడుతున్నారని, మక్కలు, పండ్లు అమ్ముకునే వారు కెసిఆర్ వస్తుండు అనడంతో అక్కడి నుండి తీయాల్సి వస్తుందని, ఈనెల 30తో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేస్తే కెసిఆర్ పీడ విరగడ అవుతుందని స్పష్టం చేశారు. ఎన్నికలు రావడంతో గజ్వేల్ ప్రజలపై లేని ప్రేమ ఒలకబోస్తున్నారని, కాళేశ్వరం లక్షా 80వేల కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టు బీటలు వారిపోతుందని, వేల కోట్లు తెచ్చి ఓట్లు కొనాలని చూస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజలకు కెసిఆర్ వంద కోట్లు పంపించి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారని, డబ్బు తీసుకొని బిజెపికి ఓటు వేయాలన్నారు. కెసిఆర్‌కు గుణపాఠం చెప్పే సత్తా ఓటరుకు ఉందని, బిజెపి పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ యుద్ధం కెసిఆర్ కుటుంబానికి, తెలంగాణ ప్రజల మధ్య పంచాయతీ అన్నారు. పేదల కళ్ళలో మట్టి కొట్టిన కెసిఆర్ సర్కారుకు బుద్ధి చెప్పాలని, రానున్న రోజుల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కట్టే బాధ్యత బిజెపి తీసుకుంటుందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో ఇద్దరికి పెన్షన్లు ఇస్తామని, కుటుంబ పెద్ద చనిపోయినా, రైతు చనిపోయినా రూ.5 లక్షలు 11 రోజులకే అందజేస్తామని, రైతుబంధుతో రైతులతో పాటు కౌలు రైతులను కూడా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు కప్పర ప్రసాద్‌రావు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జశ్వంత్‌రెడ్డి, ఎల్లు రాంరెడ్డి, శశిధర్‌రెడ్డి, నందన్‌గౌడ్, బండారు మహేష్, మనోహర్ యాదవ్, నాగుముదిరాజ్, గుంటుకు శ్రీను, గాడిపల్లి అనూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మరో మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సిపిఎం

## మూడో లిస్టును ప్రకటించిన తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సీపీఎం పొత్తు లేకపోవడంతో స్వతంత్రంగా పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. తాము స్వతంత్రంగా పోటీ చేస్తున్నామని ఆదివారం ప్రెస్ మీట్ పెట్టి మరీ చెప్పిన సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. తరువాత సోమవారం మరో రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. హుజూర్ నగర్ నుంచి మల్లు లక్ష్మి, నల్గొండ నుంచి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిని అభ్యర్థులుగా ప్రకటించారు. ఆ తరువాత మూడో లిస్టుగా మంగళవారం మరో మూడు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్టు పేర్కొంటూ ఆ మూడు నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. కోదాడ నుంచి మట్టిపెల్లి సైదులు, మునుగోడు నుంచి దోనూరు నర్సిరెడ్డి, ఇల్లందు నుందిచ దుగ్గి కృష్ణను అభ్యర్థులుగా ప్రకటించారు. దీంతో ఇప్పటి వరకు మొత్తం 19 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించినట్టు అయింది. కాంగ్రెస్‌తో పొత్తు లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మరోసారి స్పష్టం చేశారు.

# బిసి ఆత్మగౌరవం ఎన్నికలప్పుడు మోడీకి గుర్తుకొచ్చిందా?!

## పవన్‌కళ్యాణ్‌ను బిజెపి వాడుకొంటుంది: వి.హనుమంతరావు

## సమగ్రసర్వే రిపోర్టు కెసిఆర్ బహిర్గత పరచాలి : పొన్నం

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోదీకి బిసి ఆత్మగౌరవం ఎన్నికలపుడు మాత్రమే గుర్తుకొచ్చిందా అని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు ప్రశ్నించారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాత్రమే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే పార్టీ అని అన్నారు. మోదీకి బిసిలపై చిత్తశుద్ధి వుంటే క్రిమిలేయర్ తొలగించాలని సవాల్ విసిరారు. బిసి కులగణన దేశవ్యాప్తంగా చేయాలని హన్మంత్‌రావు డిమాండ్ చేశారు. మోడి ఓబిసిలకు మోసం చేస్తున్నారని ఇది ప్రజలు గమనించాలని కోరారు. ఆంధ్రకి ప్రత్యేక హోదా కావాలని అడిగిన పవన్ కళ్యాణ్ ఇపుడు మోదీ పక్కన చేరారు. పవన్ కళ్యాణ్‌ను బిజెపి వాడుకొంటుంది. బిసి గురించి చెపుతున్న పవన్ కళ్యాణ్ కాపులకు చెందిన వ్యక్తి ప్రైవేటు పరిశ్రమలలో రిజర్వేషన్ అడగడంలేదు ఎందుకు అని ప్రశ్నించారు. నరేంద్రమోదీ ఆత్మగౌరవసభ ఎల్బీస్టేడియంలో పెట్టే ముందు బిసి కులగణపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఐఎం, ఐఐటిలో రిజర్వేషనకోసం సోనియాగాంధీ బిల్లు పెట్టారు. ఈరోజు బిసిలు పెద్ద ఎత్తున ఇంజనీర్లు డాక్టర్లు చదువుతున్నారంటే కాంగ్రెస్ చలువతోనే అని అన్నారు. ఈనెల 10న బిసి డిక్లరేషన్ కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య చే ఆవిష్కరిస్తామని ఆయన తెలిపారు.

### బిజెపి మొసలి కన్నీరు బిసిలు నమ్మరు : పొన్నం ప్రభాకర్

బిజెపి మొసలి కన్నీరు బిసిలు నమ్మరని పొన్న ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఓబిసి జాతీయ అధ్యక్షుడు లక్ష్మన్ ఏడాది కాలంగా ఎందుకు బిసి సమావేశం పెట్టలేదని నిలదీశారు. మోది కెసిఆర్ ఇద్దరు బిసిలకు అన్యాయం చేశారు. సమగ్ర సర్వే రిపోర్టు కెసిఆర్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# ఆయుధాలను వెంటనే జప్తు చేయాలి.. కొత్వాల్ సందీప్ శాండిల్యా

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** హైదరాబాద్ పరిధిలో లైసెన్స్ ఆయుధాలు కలిగిన వారు వాటిని వెంటనే సమీప పోలీసు స్టేషన్లలో జప్తు చేయాలని సిటీ కొ త్వాల్ సందీప్ శాండిల్యా కోరారు. ఈ మేరకు మంగళవారం నాడు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ ఆయుధాలు కలిగిన వారు వాటిని తమ వద్ద వుంచుకోరాదని, వెంటనే జప్తు చేయాలని, ఇదే సమయంలో తమ చిరునామాలను మార్చుకున్న వారు కూడా ఆయుధాల వివరాలను సమీప పోలీసుస్టేషన్లలో వివరించి ఎన్నికలు ముగిసేవరకు వాటిని పోలీసుస్టేషన్లలో అప్పగించాలన్నారు.

# టికెట్లు రాని నేతల నిరసనలు.. నిరాహారదీక్షలు

## బోథ్‌లో రేవంత్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన తుడుం దెబ్బ

## గాంధీభవన్ నుంచి గల్లీ వరకు కాంగ్రెస్ లొల్లి

## బెల్లయ్యనాయక్ నిరాహారదీక్ష.. గాంధీభవన్‌లో ఆందోళనలు

## దామోదర రాజనరసింహా పార్టీ వీడనున్నారా?!

## రేవంత్ ఇంటిముందు వదలని నిరసనలు



**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రకటించిన మూడో జాబితా అసంతృప్తి జ్వాలలను రగిల్చింది. గాంధీభవన్ గేట్లకు ముందు జాగ్రత్తతో తాళం వేశారు. టికెట్టు దక్కని వారంత నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు గాంధీ భవన్ ముట్టడిస్తే మరికొందరు నిరాహారదీక్షలు చేస్తూ టికెట్టు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పటాన్‌చెరు నారాయణఖేడ్ నియోజకవర్గాల్లో తన అనుచరులకు టికెట్టు దక్కకపోవడంతో దామోదర రాజనర్సింహా కాంగ్రెస్ పార్టీ నుంచి నిష్క్రమిస్తారని చర్చ జోరందుకొంది. దామోదర్ రాజనర్సింహా కూడా తన అనుచరులు ఇద్దరికి టికెట్టు లభించక పోవడంతో అసంతృప్తితో వున్నట్లు ప్రచారం జరుగుతోంది. పటాన్‌చెరు శ్రీకాంత్‌గౌడ్, నారాయణఖేడ్ సంజీవరెడ్డికి టికెట్టు నిరాకరించడంతో ఆయన తీవ్ర మనస్థాపంకు గురయ్యారని కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుం టున్నాయి. దామోదర రాజనర్సింహా కార్యకర్తలతో సమావేశమై నేడో రేపో కీలక నిర్ణయం తీసుకుంటారని వదంతులు వ్యాపించాయి.

నిన్నమొన్న కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నీలం మధుకు టికెట్టు ఇవ్వడం పట్ల రేవంత్‌పై ఆయన మండి పడ్డారు.గాంధీభవన్ ఆవరణలో బెల్లయ్యనాయక్ నిరాహారదీక్ష చేపట్టారు. టికెట్టు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. బోథ్‌లో తుడుం దెబ్బ సంఘం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర చేసి దగ్ధం చేసి ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను సముదాయించి వెనక్కి పంపాల్సిన పరిస్థితి వచ్చింది. గాంధీభవన్ నుంచి తెలంగాణ గల్లీల వరకు అసంతృప్తితో ఆందోళనలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ సోమవారం ఎన్నికల బరిలో నిలిపే 16 మందితో కూడిన జాబితాను ఢిల్లీలో విడుదల చేసింది. ఇందులో రెండు అభ్యర్థుల మార్పుతో రెండజాబితా సవరణ కాగా, కొత్తగా 14మంది పేర్లు ప్రకటించారు. వనపర్తి నుంచి టికెట్టు ఇవ్వడానికి నిరాకరణకు గురైన జి.చిన్నారెడ్డి అనుచరులు, పటాన్‌చెరు టికెట్టు చేతి వరకు వచ్చి కోల్పోయిన శ్రీకాంత్‌గౌడ్ అనుచరులు గాంధీభవన్ ముట్టడించి నిరన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి చిన్నారెడ్డి టికెట్టు రద్దుపై ఆయన అనుచరులు గాంధీభవన్ ముందు ఆందోళన దిగారు. రెండో జాబితాలో ప్రకటించి మూడో జాబితాలో తొలగించడమేంటని అసహనం వ్యక్తం చేశారు. తప్పుడు సర్వేలతో మేఘారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారని కేవలం డబ్బులు లేవనే కారణంగా అభ్యర్థిని మార్చడం సరికాదని వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి వున్న చిన్నారెడ్డి పునరాలోచన చేయాలని రాజేంద్రప్రసాద్ కోరారు. 45ఏళ్ళుగా ఒక నిబద్ధతతో పార్టీ బతికాడు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేశారు. డబ్బులతోనే సీట్లు ఇస్తామని కాంగ్రెస్ అపుడే ప్రకటిస్తే మంత్రిగా కోట్లు కూడబెట్టుకునేవారమని రాజేంద్రప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం సీటు కూడా అగ్గిరాజేసింది. కాంగ్రెస్ నేత ఎడవల్లి కృష్ణ సిపిఐకి కొత్తగూడెం ఇవ్వడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

అధిష్ఠానం బి-ఫారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అనేక సర్వేలు నాకు అనుకూలంగా వచ్చాయని అన్యాయం చేయొద్దని ఎడవల్లి కృష్ణ విజ్ఞప్తి చేస్తున్నారు. ఆయన నియోజకవర్గం కాంగ్రెస్ నేతలతో ప్రచారం అయ్యారు. బోథ్‌లో వన్నెల అశోక్‌కు బదులు ఆదే గజేందర్‌లను కాంగ్రెస్ పార్టీ అభ్యంర్థిగా ప్రకటించింది. తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు గొడం గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. చేవెళ్ళలో తాత్కాలికంగా పక్కకు పెట్టబడిన భరత్‌కు మాణిక్‌రావు ఠాక్రే బిఫారం అందజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో ఓవైపు నామినేషన్ పర్వం కొనసాగుతుంటే మరోవైపు టికెట్ల పంచాయతీ కాంగ్రెస్ పార్టీలో తేలడంలేదు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి టికెట్లు అమ్ముకున్నారని ఆయన ఆరోఇంచారు. రేవంత్ దిష్ఠిబొమ్మను దగ్ధం చేశారు. ఆరులక్షల 70వేల మంది ఆదివాసీలను కాంగ్రెస్ అవమాన పరిచిందనిఆయన ఆరోపించారు. ఆదివాసిలను కేవలం ఓటుబ్యాంకుగా చూస్తున్నారని మా అస్తిత్వాన్ని సంపదను కాంగ్రెస్ కొల్లగొడుతునే వుందని ఆరోపించారు. 1981లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంద్రవెళ్ళిలో కాల్పులు జరిపి మా శవాలపై నడిచి వెళ్లారని గుర్తుచేసుకున్నారు. ఆదివాసి హక్కుల పోరాటసమితి, తుడుందెబ్బ వన్నెల అశోక్ టికెట్టు ఇవ్వని కాంగ్రెస్‌కు దూరం గా వుండాలని పిలుపునిచ్చారు. జూబ్లి హిల్స్‌లోని రేవంత్ రెడ్డి ఇంటి వద్ద నిరసనలు జరిగాయి. ఆయన ఇంట్లో వలస వచ్చిన వారికి కండువాలు వేసే సాంప్రదాయంకు భిన్నంగా మంగళవారం నిరసనలు చోటుచేసుకోవడం గమనార్హం.

# ఎప్పుడో ఒకసారి నేను సిఎం అవుతా



నామినేషన్ సందర్భంగా గడియారం సెంటర్‌లో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## నల్లగొండ నా ఆశ, శ్వాస, ప్రాణం

**నల్లగొండ అర్బన్, నవంబరు 7, ప్రభాతవార్త:** నాకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ నియోజకవర్గాన్ని నా ప్రాణం ఉన్నంతవరకు మర్చిపోనని నేను కూడా ఎప్పుడో ఒకసారి నల్లగొండ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి అవుతానని, కానీ ఆ కోరిక ఇప్పుడు లేదని, ఇప్పుడు ఒకసారి కచ్చితంగా ముఖ్యమంత్రిని అవుతానని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఎమ్మెల్యేగా నామినేషన్ వేశారు. నామినేషన్ అనంతరం గడియారం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి నాకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించారన్నారు. నల్లగొండ నియోజకవర్గ ప్రజల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని పేర్కొన్నారు. మరోసారి గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు. నల్లగొండ అభివృద్ధియే నా ధ్యేయంగా పనిచేస్తానన్నారు. గత ఎన్నికలలో దత్తతపేరుతో సిఎం కెసిఆర్ నల్లగొండ నియోజకవర్గ ప్రజలను వంచనకు గురిచేశారని విమర్శించారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చిందన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణరాష్ట్రంలో సిఎం కెసిఆర్ నియంతపాలన సాగిస్తున్నాడని విమర్శించారు. టిఆర్ఎస్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చినవెంటనే కాంట్రాక్టు ఉద్యోగులు పర్మనెంట్, ఉద్యోగ ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామన్నారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకటో తారీఖున వేతనాలు చెల్లిస్తామన్నారు. ఈఎన్నికలలో సిఎం కెసిఆర్‌ను ఫామ్ హౌస్‌కే పరిమితం చేయాలంటే కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. కెసిఆర్ నిజాం నవాబుల వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ కుటుంబం మాత్రమే పడిందన్నారు. ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని విమర్శించారు.

# 12 మందితో బిజెపి నాలుగో జాబితా

## పెండింగ్‌లో మరో 19 స్థానాలు

## జనసేన స్థానాలపై ఇంకా సస్పెన్స్

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన మరో జాబితాను విడుదల చేసింది. ఇప్పటి వరకు మూడు జాబితాలు విడుదల చేయగా, తాజాగా నాలుగో జాబితాను విడుదల చేసింది. మొదటి జాబితాలో 52 మంది, రెండవ జాబితాలో ఒక్కరు, మూడవ జాబితాలో 35 మందితో విడుదలచేసింది. మంగళవారం 12 మందితో జాబితాను ప్రకటించింది. మరో 19 స్థానాలపై ఇంకా సస్పెన్స్ నెలకొంది.

జనసేనతో పొత్తు కారణంగా ఆ పార్టీకి ఎన్ని స్థానాలు కేటాయిస్తారన్న విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. బిజెపి, జనసేన పొత్తులో ఏయే స్థానాలు కేటాయింపులు జరుగుతాయన్న విషయం ఇంకా గందరగోళం నెలకొంది. జనసేనకు కేటాయించే స్థానాలపై పలువురు బిజెపి నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, యువమోర్చా నేతలు సైతం అసంతృప్తితో ఉన్నారు. అదేవిధంగా బిజెపిలో కాంగ్రెస్ అసంతృప్త నేతలు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, చల్లమల్ల కృష్ణారెడ్డికి టికెట్లు దక్కాయి. కరీంనగర్ జెడ్పి మాజీ చైర్ పర్సన్ తుల ఉమకు వేములవాడ స్థానానికి కేటాయించారు. ఈ స్థానం నుంచి చెన్నమనేని వికాస్‌రావుకు కేటాయిస్తారని ప్రచారం జరిగింది. సిద్దిపేట నుంచి దూది శ్రీకాంత్ పోటీ చేయనున్నారు.

### పంతం నెగ్గించుకున్న నేతలు

వేములవాడలో తల ఉమకు టికెట్ ఇవ్వాలని ఈటల రాజేందర్ పట్టుబట్టారు. చివరకు ఈటల తన అనుచరురాలు తల ఉమకు టికెట్ ఇప్పించడంలో విజయం సాధించారు. అదేవిధంగా బండి సంజయ్ కూడా తన పంతాన్ని నెగ్గించుకున్నారు. హుస్నాబాద్ టికెట్‌ను బొమ్మ శ్రీరాం చక్రవర్తికి బండి సంజయ్ పట్టుబట్టి మరీ ఇప్పించుకున్నారు. అయితే వేములవాడలో టికెట్ తుల ఉమకు టికెట్ రావడంపై పలువురు నేతలు మండిపడ్డుతున్నారు. మరోవైపు మునుగోడుకు నియోజకవర్గంలో గంగిడి మనోహర్‌రెడ్డి బిజెపి అధిష్టానం మొండిచేయి చూపించింది. కాంగ్రెస్ నుంచి ఇటీవల పార్టీలో చేరిన చల్లమల్ల కృష్ణారెడ్డికి ఇవ్వడంపై నేతలు మండిపడుతున్నారు.

| నియోజకవర్గం | అభ్యర్థి |
|---|---|
| చెన్నూరు(ఎస్సీ) | దుర్గం అశోక్ |
| ఎల్లారెడ్డి | వడ్డేపల్లి సభాష్‌రెడ్డి |
| వేములవాడ | తలు ఉమ |
| హుస్నాబాద్ | బొమ్మ శ్రీరాంచక్రవర్తి |
| సిద్దిపేట | దూరి శ్రీకాంత్‌రెడ్డి |
| వికారాబాద్(ఎస్సీ) | పి.నవీన్‌కుమార్ |
| కొడంగల్ | బంటు రమేష్‌కుమార్ |
| గద్వాల | బోయ శివ |
| మిర్యాలగూడ | సాధినేని శ్రీనివాస్ |
| మునుగోడు | చల్లమల్ల కృష్ణారెడ్డి |
| నకిరేకల్ | మొగులయ్య |
| ములుగు | అజ్మీరా ప్రహ్లాద్ నాయక్ |

# బిజెపి గెలిచే రాష్ట్రంలో అగ్రవర్ణాల సిఎం

## గెలువలేని రాష్ట్రాల్లో బిసి సిఎం ప్రతిపాదనలు

## టిపిసిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లో భారీ మెజార్టీ వస్తే ఆ రాష్ట్రంలో ఒబిసి నాయకుడు కేశవ్‌మోరియాను సిఎం చేయకుండా అగ్రవర్ణాల కులాలకు చెందిన యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి చేశారని మీరు గెలిచే రాష్ట్రాల్లో అగ్రవర్ణాల సిఎం చేస్తారు గెలువని రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రి ప్రతిపాదన చేస్తారని టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బండిసంజయ్ అనే బిసి వ్యక్తిని పార్టీ అధ్యక్షుడిగా తొలగించిన అగ్రకుల వ్యక్తిని పార్టీ అధ్యక్షుడిని చేశారు. చట్టసభల్లో 33శాతం మహిళ రిజర్వేషన్ సందర్భంగా బిసి రిజర్వేషన్ కూడా చేయాలని డిమాండ్ చేసినా మోడి పట్టించుకోవడంలేదు.

# ప్రధాని సభతో ఎల్‌బి స్టేడియం పరిసరాల్లో భారీగా ట్రాఫిక్‌జాం

## అడ్డదిడ్డంగా రహదారులపై నిలిచిపోయిన వాహనాలు... ప్రయాణికులకు కష్టాలు

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ మంగళవారం నాడు ఎల్‌బి స్టేడియంలో నిర్వహించి న బహిరంగ సభ కారణంగా స్టేడియం పరిసరాలలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ప్రధాని నరేంద్ర మోది సహా బిజెపి ప్రముఖులు పాల్గొన్న ఈ సభకు వేల సంఖ్యలో ప్రజలు తరలిరాగా వీరి కోసం వచ్చిన వందలాది ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలు నాంపల్లి, పబ్లిక్ గార్డెన్స్, నిజాం కాలేజి, బషీర్‌బాగ్ సహా ఇతర రహదారులపై అడ్డదిడ్డంగా ఎక్కువ సమయం నిలిచి వుండడంతో ఈ మార్గాలలో సాధారణ ట్రాఫిక్ నరకాన్ని తలపించింది. ట్రాఫిక్ జాంను నివారించేందుకు పోలీసులు తమ వంతు ప్రయత్నాలు చేసినా ఒకేసారి, ఒకే సమయంలో వందల సంఖ్యలో వాహనాలు రోడ్లపై నుంచి పార్కింగ్ కేంద్రాలకు తరలించడం వారికి కూడా కష్టంగా మారింది. ఎల్‌బి స్టేడియం పరిసరాలలో ఏర్పడ్డ ట్రాఫిక్ జాం నగరంలోని ఇతర మార్గాలపైనా తీవ్ర ప్రభావం చూపింది. హైదరాబాద్ వాసులకు మరోసారి ట్రాఫిక్ కష్టాలు ఎదురయ్యాయి. బిజెపి ఆధ్వర్యంలో ఎల్‌బి స్టేడియంలో మంగళవారం జరిగిన బహిరంగ సభకు వేల సంఖ్యలో జ నం వస్తారని, వందల సంఖ్యలో వాహనాలు వస్తాయని తెలిసినా కూడా పోలీసు శాఖ పటిష్టమైన ఏర్పాట్లు చేయక పోవడంతో వాహనదారులు నానాయాతనకు గుర య్యారు. బిజెపి సభ సాయంత్రం జరిగిన సభకు తరలివచ్చిన వారు మధ్యాహ్నం నుంచే వాహనాలలో రావడంతో వారికోసం వచ్చిన వాహనాలన్నీ స్టేడియం పరిసరాల లో ఎక్కడపడితే అక్కడ ఆపివేయడంతో మొదలైన ట్రాఫిక్ కష్టాలు అంతకంతకూ తీవ్రమై వాహనదారులకు ప్రత్యక్ష నరకాన్ని చూపాయి. పోలీసులు తెలిపిన దాని ప్రకా రం బహిరంగ సభకు వచ్చే వారిని తరలించిన వాహనాలు తమకు కేటాయించిన అలైట్ పాయింట్ వద్ద ప్రజలను దించి, వెంటనే పార్కింగ్ కేంద్రాలకు తరలాల్సి వుం ది. కానీ ఎల్‌బి స్టేడియం వద్ద అలా జరగలేదు. వాహనాలను విడతల వారిగా స్టేడియం వద్ద గల అలైటింగ్ పాయింట్లకు పంపడం బదులు ఒకేసారి పంపడంతో నాం పల్లి, పబ్లిక్‌గార్డెన్స్, నిజాం కాలేజి, బషీర్‌బాగ్ చౌరస్తా, బాబు జగజీవన్ రాం చౌరస్తా, నాంపల్లి స్టేషన్ మార్గం, గన్‌ఫౌండ్రీ చౌరస్తాలలో సాయంత్రం నాలుగు గంటల నుంచి ట్రాఫిక్ ఇబ్బందులు మొదలయ్యాయి. ఈ మార్గాలలో ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సులతో పాటు ఇతర వాహనాలు వందల సంఖ్యలో తరలిరావడం, అన్ని వాహనాలు ఏకకాలంలో రహదారులపై రెండు నుంచి మూడేసి లేన్లలో ఆపడంతో సాధారణ ట్రాఫిక్ ముందుకు కదలలేక పోయాయి. ఇదే సమయంలో ఎల్‌బి స్టేడియ ం వద్దకు ప్రజలను తరలించిన వాహనాలు ఒకేసారి అలైటింగ్ పాయింట్ల నుంచి పార్కింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇవ్వడం మరిన్ని సమస్యలను తెచ్చిపెట్టాయి. దీంతో స్టేడియం వద్ద నుంచి పార్కింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సులతో పాటు ఇతర వాహనాలు దేనికవే రయ్ మని దూసు కు పోయేందుకు యత్నించడంతో ట్రాఫిక్ గజిబిజిగా మారింది. మోజంజాహీ మార్కెట్, నాంపల్లి, లక్‌డికాపూల్ మార్గంతోపాటు లక్‌డికాపూల్ నుంచి నాంపల్లి వచ్చే మార్గం, లిబర్టి నుంచి హిమాయత్ నగర్ వైపు వెళ్లే మార్గం, గన్‌ఫౌండ్రీ వద్ద రెండు వైపుల వున్న మార్గాలు ట్రాఫిక్ జాంలో చిక్కుకున్నాయి. లక్‌డికాపూల్ నుంచి ట్యాంక్ బండ్ వెళ్లే మార్గం, ఖైరతాబాద్ వెళ్లే మార్గం, ట్యాంక్‌బండ్ నుంచి లిబర్టి నుంచి చిక్కడపల్లి వెళ్లే మార్గం, అబిడ్స్ నాంపల్లి మార్గం, అబి డ్స్, కోఠి మార్గం, కోఠి నుంచి ఐబిఎస్ వెళ్లే మార్గాలలోనూ ట్రాఫిక్ ఇక్కట్లు తప్పలేదు. ట్రాఫిక్ జాంల కారణంగా ఈ మార్గాల్లో వెళ్లిన బస్సులు గంటల తరబడి ఆలస్యంగా ప్రయాణాలను సాగించాయి.

# ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్‌కు భూ కేటాయింపులపై హైకోర్టులో పిల్

## ప్రభుత్వానికి నోటీసులు, విచారణ 21కి వాయిదా

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** నగరంలోని రాయదుర్గం పరిధిలో ఇంటరేన్షనల్ ఆర్బిట్రేషన్‌కు రూ. కోట్ల విలువైన స్థలం ఉచితంగా కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 21 కి వాయిదా వేసింది. న్యాయవాది కోటి నాగేశ్వరరావు దాఖలు చేసిన ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై (పిల్ ) హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా పిటిషనర్ వాదనలు ఇలా ఉన్నాయి. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో రూ. 3.70 కోట్ల విలువైన స్థలాన్ని ప్రభుత్వం ఉచితంగానే కేటాయించిందని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. ఎలాంటి రుసుము లేకుండా కేటాయించడం సరికాదని విన్నవించారు. 3 ఎకరాల భూమి కేటాయిస్తూ జారీ చేసిన జీవో 126ను నిలుపుదల చేయాలని పిటిషనర్ కోర్టును అభ్యర్థించారు. వాదనలు విన్న న్యాయస్థానం ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు, ఆశ్చర్యపరిచేవాడు.

- డేవిడ్ మెకాల్నే

# ఎవరి గోలలో వారు..

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. పార్లమెంటు ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా భావిస్తున్న ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ నేతలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో మునిగితేలుతుంటే మరొకపక్క అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలతో సామాన్యులు అతలా కుతలమవుతున్నారు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోతున్నదేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఉన్న చట్టాలను కూడా అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి వెనుకాడం, పాలకులు చేస్తున్న ప్రగల్భాలను చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అధికారంలో ఏ పార్టీఉన్నా అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు.కానీ నల్లబజారు వ్యాపారులకు మాత్రం రానురాను భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కొందరు నల్లబజారు వ్యాపారులను చూసి అధికారులే సర్దుకుపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు. అక్రమ వ్యాపారులపై మమేకం కావడమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పెట్రోల్ వ్యాపారాన్నే తీసుకున్నా,గ్యాస్ ఏజెన్సీలు తీసుకున్నా కాంట్రాక్టు వ్యాపారాలు పరిశీలించిన ఏయే నాయకులకు చెందినవో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. లాభసాటిగా ఉండే అన్ని వ్యాపారాల్లో ఇదే పరిస్థితి. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల కాలంలో విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందడానికి రాజకీయమే కారణమని చెప్పొచ్చు. ఎందరో రాజకీయ నాయకులు విద్యావ్యాపారంలో కోట్లాది రూపాయలు గడిస్తున్నారు.ఒకవేళ ఎవరైనా తనిఖీల పేరుతో హడావుడి చేస్తే వారికి శంకరగిరి మాన్యాలు తప్పవనే భయాందోళనలు నెలకొన్నాయి. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. మరోమాటలో చెప్పాలంటే దుర్భిని పెట్టి వెతికినా అలాంటి వారు దొరకకపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ప్రతి ఎన్నికలకు దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మొన్న తెలంగాణలో మునుగోడ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి దాదాపు ఐదారువందల కోట్లరూపాయలకుపైగా వెచ్చించారంటే ఎన్నికల వ్యయం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పోలీసుల తనిఖీల్లో 130కోట్లు పట్టుబడితే ఈసారి ఇప్పటికీ 400 కోట్ల రూపాయలకుపైగా పెరిగిపోయింది. సరఫరా, పంపిణీ అవుతున్న డబ్బులో ఐదుశాతం కూడా పట్టుబడి ఉండదని అధికారవర్గాలే అభిప్రాయపడుతున్నాయి. ఈఎన్నికల వ్యయం కోసం చందాల రూపంలో కొందరు వ్యాపారులు, నిధులు అందించడంతో ఇద్దరి మధ్య అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి.ఇలా ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం ఆతర్వాత అవి రాబట్టుకోవడంకోసం ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటిగా మారిపోయింది. చివరికి ఈ భారమంతా ప్రజలపై పడుతుందనేది కాదనలేని వాస్తవం. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేవనే ధీమా ఈఅక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్టీ విధానం అన్నీ కలిపి నిత్యావసర సరుకుల ధరలను సైతం సామాన్యులు అందుకోలేనంతగా పెంచుతున్నాయి. పప్పు బెల్లాలే కాదు నిత్యం అవసరమయ్యే బియ్యం, నూనె, పాలు లాంటి నిత్యావసర వస్తువులు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. బియ్యం ధర గతంలో ముప్పై రూపాయల నుండి ఏకంగా అరవై రూపాయల వరకు చేరుకున్నది. నూనెల ధరల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈసారి చింతపండు అందకుండాపోతున్నది. నలభై, యాభై రూపాయలు ఉండే చింతపండు ఇప్పుడు ఏకంగా రూ.150 నుంచి రూ.200లకు చేరుకున్నది. కూరగాయల ధరలు ఆకాశాన్నిఅంటుతున్నాయి. ఎప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో తెలియని గందరగోళ పరిస్థితి. వీటిని అదుపు చేయాల్సిన అధికారులు ఎవరో? ఎక్కడ ఉంటారో? అసలు ఫిర్యాదులు ఎవరికి చేయాలో తెలియని విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులున్నారనేది నిజం. అలా వ్యవహరిస్తే వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పిప్రజల ఓట్లతో పదవులెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఈ ధరలను అదుపు చేయకపోతే ఏమనుకోవాలి?అలాగే ప్రజాసొమ్మును నెలనెలా జీతభత్యాల రూపేణా తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి.

> ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.
>
> అరిస్టాటిల్



> మేధావి తాను పొందిన వాటికన్నా ఎక్కువ అవకాశాలు కల్పిస్తాడు.
>
> ఫ్రాన్సిస్ బేకన్



# ఐరాస సంస్కరణలతోనే ప్రపంచ శాంతి

***గతం, వర్తమాన పరి ణామాలను చూస్తున్నప్పుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నదిస్పష్టం. నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత్, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజా స్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్కటికాదన్నా దానికి అదే గతి పట్టడం పెద్దలోపం.***

ఎన్.సీతారామయ్య

ప్రపంచంలో శాంతి, దేశాల భద్రత కాపాడేందుకు మారణ కాండలను నివారించేందుకు ఏర్పాటు చేసుకున్న ఐక్య రాజ్యసమితి వైఫల్యం మరోసారి వెల్లడైంది. ఇజ్రాయెల్ జరుపుతున్న మారణకాండ నివారణలో భాగంగా గాజాలో దాడులు నిలిపివేయాలని కోరే తీర్మానాలను భద్రతా మండలిలో అమెరికా అడ్డుకుంది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ హక్కు ఉందని, అందువలన అది చేస్తున్న దాడులు సమర్థనీయమే అంటూ అమెరికా తెచ్చిన తీర్మానాన్ని చైనా,రష్యా వీటో చేశాయి. దాడులను నిరసిస్తూ మెజారిటీ ఆమోదించిన ఐరాస సాధారణ అసెంబ్లీ తీర్మానం దేనికి కొరగాకుండాపోయింది. 1948లో ఐరాస చరిత్రలో ఐరాస సాధించిన విజయం ఇది అని చెప్పుకొనేందుకు ఒక్కటంటే ఒక్కటి లేదంటే అతిశయోక్తి కాదు. ఇదే సందర్భంలో శాంతి పరిరక్షక దళాల మాటున హైతీలో కలరా బాక్టీరియాను విస్తరింపచేసిన దుర్మార్గానికి అది పాల్పడటాన్ని చరిత్ర మరిచిపోదు. ఉద్రిక్తతలు తలెత్తిన ప్రాంతాల్లో శాంతిపరిరక్షక దళాల ఏర్పాటును విజయంగా కొందరు వర్ణిస్తారు. అంతిమంగా సాధించింది ఏమిటన్నదే గీటురాయి. ఇప్పటివరకు గడిచిన ఏడున్నర దశాబ్దాల్లో వివిధ ప్రాంతాలు,దేశాల్లో ఇరవై లక్షల మంది శాంతి దళాలను ఏర్పాటు చేశారు. వివిధ దేశాల్లో జరిగిన దాడులు, ప్రతిదాడుల ఉదంతాల్లో 4,200 మందికి పైగా ఈ దళాల్లోని సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ అరబ్ కాల్పుల విరమణ ఒప్పందాల అమలును పరిరక్షించేందుకు 1948లో భద్రతా మండలి అక్కడికి శాంతి పరిరక్షక దళాలను పంపాలని నిర్ణయించింది. అవి చేసిందేమీ లేకపోగా తరువాత దురహంకారులు ఇరుగు పొరుగు దేశాల మీద, పాలస్తీనా ప్రాంతాల మీద దాడులుచేసి వాటిని ఆక్రమించుకుంటూనే ఉన్నారు. సాధారణ జనాన్ని అణచివేస్తున్నా గుడ్ల పృగించి చూడటం తప్ప ఐరాస చేసిందేమీ లేదు. ప్రచ్ఛన్న యుద్ధం వలన ప్రపంచంలో శాంతి కొరవడిందని అనేక మంది చెబుతారు. దానికి సోవియెట్ యూనియన్ అని కూడా నిందించే వారు లేకపోలేదు. దాన్ని 1990 దశకంలో విచ్ఛిన్నం చేశారు. అప్పటికి వివిధ ప్రాంతాల్లో పదకొండు వేలమంది శాంతి పరిరక్షణ దళాలు ఉన్నాయి. పదహారు చోట్ల 2014 నాటికి లక్షా 30వేలకు పెరిగారు. దీనికి అమెరికా దాని మిత్రదేశాలే కారణం. ఆఫ్రికా, ఆసియా,ఐరోపా, మధ్యప్రాచ్య ప్రాంతంలో పన్నెండు సమస్యాత్మక ప్రాంతాల్లో 87వేల మంది పనిచేస్తున్నారు. ఘోరమైన వైఫల్యాలుగా చెప్పుకోవాల్సివస్తే 1994లో ఆఫ్రికా దేశమైన ర్వాండాలో టుట్సీ హుటు తెగలమధ్య తలెత్తిన హింసాకాండను నివారించుటలో చేతులెత్తేసింది. ఫలితంగా ఎనిమిది లక్షలమంది ప్రాణాలు పోయాయి. ఐరోపాలో 1995లో జరిగిన బోస్నియా దాడుల్లో ఎనిమిదివేల మంది ముస్లింలను చంపివేసినా చేసిందేమీ లేదు. 1950 దశకంలో ఉత్తర కొరియా మీద జరిపిన దాడుల్లో పదిహేను లక్షల మందికిపైగా మరణించగా ప్రతిదాడుల్లో దాదాపు పది లక్షల మంది దక్షిణ కొరియన్లు చనిపోయారు. దీనికి ఐరాస చేసిన నిర్ణయమే కారణం. కమ్యూనిస్టుల పాలనలో ఉన్న చైనాకు బదులు కొద్ది మంది తిరుగుబాటుదారుల్లో తైవాన్‌లో తిష్టవేసిన ప్రభుత్వానికి బదులు ప్రధాన భూభాగంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాన్నే గుర్తించాలని కోరుతూ సోవియట్ యూనియన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భద్రతా మండలి తిరస్కరించింది. దాంతో తాము 1950 జనవరి 13 నుంచి ఐరాసను బహిష్కరిస్తున్నట్లు సోవియట్ ప్రకటించింది. సరిగ్గా ఆ సమయంలో ఉత్తర కొరియా దురాక్రమణకు పాల్పడిందనే సాకుతో అమెరికా, దాని మిత్రదేశాలు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందడంతో ఉత్తర కొరియా మీద దాడి జరిగింది. దాంతో సోవియెట్ చైనా రెండూ ఉత్తర కొరియా రక్షణకు రంగంలోకి దిగాయి.1953 కాల్పుల విమరణ ఒప్పందం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు అదే కొనసాగుతోంది తప్ప సాంకేతికంగా యుద్ధ విరమణ జరగలేదు. ఉభయ కొరియాల విలీనానికి ఇంకా తగిన తరుణం రాలేదనే పేరుతో అమెరికా ఇతర దేశాలు అడ్డుపడుతున్నాయి. చైనాలో తైవాన్ ఒక



రాష్ట్రం తప్ప దేశం కాదంటూ ఐరాస గుర్తించి అంతకుముందు దానికి ఉన్న గుర్తింపును రద్దు చేసి కమ్యూనిస్టు చైనాను గుర్తించి నాలుగు దశాబ్దాలు దాటినా తైవాన్ విలీనం బలవంతంగా జరగ కూడదు అంటూ దానికి అడ్డుపడుతున్నారు. ఒక దేశంగా పరిగణించి ఆయుధాలు పెద్దఎత్తున అందచేస్తూ చైనా మీద తిరుగుబాటుకు మద్దతు ఇస్తున్నారు. ఇలా తాను చేసిన తీర్మానాలను అమలు జరిపేందుకు తరువాత తానే వెనక్కు తగ్గడం లేదా అసమర్థంగా ఉండటం, ఇతర అనేక అంశాల పరిష్కారంలో ఐరాస విఫలమైంది.వర్తమాన అంశం పాలస్తీనాలో జరుగుతున్నది కూడా అదే. ఆత్మరక్షణ పేరుతో గాజాలో సాధారణ పౌరుల మీద వైమానిక, టాంకులతో ఇజ్రాయెల్ సాగిస్తున్న హత్యాకాండ నివారణను అడ్డుకొనేవారే లేరా అన్న ప్రశ్నకు సమాధానం లేదు. ప్రతిరోజూ పిల్లలు, మహిళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికీ వీటోచేసి మరోసారి తానేమిటో ప్రపంచానికి వెల్లడించింది. ఒక నిర్వాసిత శిబిరం, ఒక ఆస్పత్రి అనిలేదు. జనం ఎక్కడ ఉంటే అక్కడ బాంబులు వేస్తూ మారణకాండ సాగిస్తున్నది. దానికి అమెరికా కూడా ప్రత్యక్షంగా పాల్గొని సాయం చేస్తున్నది. గాజా ప్రాంతం మీద దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ మిలిటరీకి అవసరమైన సమాచారం అందించేందుకు గాజా ప్రాంతం మీద మానవరహిత డ్రోన్లను అమెరికా ఎగురవేస్తున్నది. హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారి కోసమే అలా చేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖ పెంటగన్ నిర్ధారించింది. మానవతా పూర్వక చర్యగా కాల్పులను విరమించాలన్న తీర్మానాన్ని వీటో చేసిన అమెరికా ఏ అధికారంతో ఈ పనిచేస్తున్నది. దానికి భద్రతా మండలి తీర్మానం లేదా మరొకటి లేదు. ఇది అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు. బందీలను విడుదల చేయించాల్సిన బాధ్యతను తీసుకోవాల్సింది ఐరాస. రోజూ వందలమందిని హతమారుస్తుంటే అది తీసుకున్న చర్యలేమీ లేవు. బందీల ప్రాణాలెంత విలువైనవో పాలస్తీనా అమాయక పౌరుల ప్రాణాలు కూడా అంతే విలువైనవి కాదా! డ్రోన్లతో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తే పరిస్థితి మరింత విషమిస్తుంది తప్ప మెరుగుపడుతుందా? ఐరాస చేసిన తర్మానం మేరకు ఏర్పడాల్సిన పాలస్తీనాను అడ్డుకోవటమే గడచిన ఏడున్నర దశాబ్దాలుగా అక్కడ సాగుతున్న అణచివేత ప్రతి ఘటనకు మూలం. దీనిపై భద్రతా మండలి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు శాంతి నెలకొనేందుకు, ఇజ్రాయెల్‌ను ఖండిస్తూ పాలస్తీనాకుమద్దతుగా ప్రవేశపెట్టిన 42తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇప్పటివరకు భద్రతా మండలి చరిత్రలో అమెరికా చేసిన మొత్తంవీటోలే 83కాగా సగానికిపైగా ఇజ్రాయెల్‌ను కాపాడేందుకు ప్రయోగించిందంటే అమెరికా దుర్మార్గం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. దురహంకారులను సమర్థిస్తూ ప్రవేశపెట్టిన మరో రెండింటిని రష్యా, చైనా అడ్డుకున్నాయి. లెబనాన్‌పైదాడి, సిరియా గోలనగుట్టలను ఆక్రమించుకోవడంతోసహా ఇజ్రాయెల్ ప్రమేయం ఉన్న మొత్తం 46 తీర్మానాలను అమెరికాఅడ్డుకున్నది. దుర్మార్గం ఏమంటే జరూసలెం నగరాన్ని తటస్థంగా ఉంచుతూ ఐరాసచేసిన నిర్ణయాన్ని ఉల్లంఘించి ఆక్రమించుకొని తమ రాజధాని అనిఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దాన్ని అమెరికా 2017లో గుర్తించింది. ఐరాస తీర్మానాలకు అనుగుణంగా దానిభవిష్యత్ నిర్ణయం జరగాలని భద్రతా మండలిలో 14దేశాలు ఓటు వేస్తే అమెరికా వీటో చేసింది.1991 నుంచి 2011 కాలంలో అమెరికా 24 వీటోలు చేయగా వాటిలో 15 ఇజ్రాయెల్‌కు కాపుకాసేందుకే. పాలస్తీనా ప్రాంతాల్లో మారణకాండకు పాల్పడుతున్నది ఇజ్రాయెల్ మిలిటరీ. ఉగ్రవాదులు అయినప్పటికీ వారిని వెనుక ఉండి నడిపిస్తున్నది అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు గనుక అక్కడ చిందే ప్రతి రక్తపు బొట్టుకూ బాధ్యత నుంచి తప్పించుకోలేవు.గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నప్పుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నది స్పష్టం. నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత్, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజాస్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్కటికాదన్నా దానికి అదే గతి పట్టడం పెద్దలోపం.గాజాలో జరుపుతున్న దాడులను మానవతా పూర్వకంగా నిలిపివేయాలని సాధారణ అసెంబ్లీలో 121దేశాలు అనుకూలంగా,14వ్యతిరేకంగా ఓటుచేయగా మనతోసహా 44 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన నాలుగు తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ దాడులు చేసే హక్కుందని అమెరికా తెచ్చిన తీర్మానాన్ని రష్యా, చైనా అడ్డుకున్నాయి.ఇప్పుడు మెజారిటీ దేశాలు అన్ని వ్యతిరేకిస్తున్నందున ప్రజాస్వామిక అభిప్రాయాన్ని అడ్డుకొనేందుకు వీటోను ఆయుధంగా చేసుకుంటోంది. అందుకే పైకి ఏమి చెప్పనప్పటికీ ఆచరణలో ఐరాస సంస్కరణలకూ అది ససేమిరా అంటున్నది.●

# ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ బ్యాంకుల పాత్ర

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రభుత్వ బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయి. నష్టాలను అధిగమించి ఆర్థిక వృద్ధి సాధించినప్పటికీ ప్రభుత్వరంగ బ్యాంకులను ఒక పథకం ప్రకారం విధ్వంసం చేసి కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు, ధారాదత్తం చేసేందుకు గత పదేళ్లుగా ముమ్మర ప్రయత్నాలు జరిగాయి. కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు సమిష్టి కృషిలో శ్రమించడంతో కొన్ని బ్యాంకులు ఆర్థిక వృద్ధి నమోదు చేసుకొని దేశ అభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతిలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు 2014 అధికారాన్ని తొలి కైవసం చేసుకున్న నాటినుంచి ప్రభుత్వ బ్యాంకులను ప్రమాదంలో నెట్టివేశాయి. 2019 మే రెండవసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకున్నతర్వాత బ్యాంకింగ్ రంగంపై కన్నేసింది. ప్రైవేటీకరణ యత్నాలు ప్రారంభించిన క్రమంలో ప్రజల నుంచి నిరసన వెల్లువకావడంతో ఉద్దేశపూర్వకంగా పలు బ్యాంకులను కీలక బ్యాంకుల్లో విలీనం చేసినప్పటికీ ఆర్థిక ప్రగతిని బ్యాంకులు సాధించడం విశేషం. ఎస్.బి.ఐలో ఎస్‌బిహెచ్‌ను ఇండియన్ బ్యాంకులో అలహాబాద్ బ్యాంకును, కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకును, ఇలా బ్యాంకులను విలీనం చేసినప్పటికీ ఏనాడు కూడా ప్రభుత్వ బ్యాంకింగ్‌రంగం ఒడిదొడుకులు ఎదుర్కోకుండా ఆర్థిక వృద్ధిని సాధించడంతోపాటు, నిరకలాభాలను ఆర్జించాయి. 2020-2021, 2021-2022, 2022-2023, 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక ఫలితాలను విశ్లేషిస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్, ఇండియన్ బ్యాంక్, కెనరా బ్యాంకు, బరోడా బ్యాంక్ ఇలా కొన్ని బ్యాంకులు 40 నుంచి 43 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసుకున్నాయి. బ్యాంకింగ్ రంగాన్ని పాలకులు దెబ్బతీయాలని చూసినప్పటికీ గడిచిన నాలుగు, ఐదేళ్ల కాలంలోని మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఆర్థిక ఫలితాలను గమనిస్తే అనూహ్య లాభాలు నికరలాభాలు ఆర్జించాయి. 2021-22, 2022-23 వార్షిక సంవత్సరాలు 40 శాతంపైగా వృద్ధిని నమోదు చేసుకున్నాయి. ఆయా సంవత్సరాలకు భిన్నంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను రెండవ త్రైమాసికంలో 43 శాతం నికరలాభాలను ఆయా బ్యాంకులు ఆర్జించాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 40 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు 2023-24 రెండవ త్రైమాసికంలో 1,757 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 2021-22 రెండవ త్రైమాసికానికి పోల్చి చూస్తే 4 నుంచి ఐదు శాతం అధికం. గత సంవత్సరం రెండవ త్రైమాసికంలో 41.2 శాతం కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించింది. వడ్డీ ఆదాయం గత యేడాదికి పోల్చిచూస్తే 26వేల కోట్ల రూపాయల లాభాలను సాధించింది. ఇండియన్ బ్యాంకులో అలహాబాద్‌ను విలీనం చేసిన తరువాత గణనీయంగా 2023-24 రెండవ క్వాటర్‌లో 1900 కోట్ల రూపాయలు లాభాలు సాధించి 62 శాతం వృద్ధిని సాధించింది. వడ్డీ ఆదాయం ఎప్పుడూ లేని విధంగా 2023-24లో పది వేల కోట్ల నుంచి 13వేల కోట్ల రూపాయలకుపైగా లాభాలు సాధించింది. కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకును విలీనం చేసిన అనంతరం 2వ క్వాటర్ ముగిసే నాటికి 1600 కోట్ల రూపాయలకుపైగా లాభాలు నమోదు చేసుకుంది. ఇలా ప్రభుత్వరంగ బ్యాంకులు లాభాలు ఆర్జించి దినదినం ఆర్థికాభివృద్ధి సాధిస్తుంటే పాలకులు నిర్వీర్యం చేసి ప్రైవేట్‌పరం ప్రయత్నాలు ఆరంభించాయి. దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ బ్యాంకు లంటనే జాతి సంపదగా గుర్తించాలి. ●

# ప్రపంచ బ్యాంకు చైనాకి పోటీదారు అవుతుందా?

బి. లలితానంద ప్రసాద్

గత సంవత్సర కాలంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ జానెట్ యెల్లెన్ 79 సంవత్సరాలుగా తమ నేతృత్వంలోని ప్రపంచ బ్యాంకుకు కొత్త ఊపిరిలు ఊదాలని, నూతన జవసత్వాలు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలన్నీ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని పేదరిక నిర్మూలనకు, కొవిడ్ మహమ్మారి నుండి కోలుకునేందుకు లాంటి వాటితోపాటు వాతావరణ మార్పులు అరికట్టే పర్యావరణ పరిరక్షణ లాంటి సత్సంకల్పం కొరకు వీటన్నింటితోపాటు మారుతున్న ప్రపంచ పరిణామాలలో చైనా కన్నా తన ఆధిక్యతను చాటుకునేందుకు అనేది సుస్పష్టం. అయితే దక్షిణ ప్రపంచం (గ్లోబల్ సౌత్) ఇదే రీతిలో సమకాలీన పరిణామాల్ని పరిగణించడం లేదనేది వాస్తవం. ఇది గత సంవత్సరం ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించలేకపోవడం, రష్యాపై రుద్దిన ఆంక్షలను బలపరచకపోవడం దీన్ని రుజువు పరుస్తున్నాయి. ఇదే సమయంలో ఈ దాడి లేక చొరబాటు సందర్భంగా అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలన్నీ ఐక్యతారాగం ఆలపించడం ప్రదర్శితమైంది. వారి అందరి తీవ్ర అసంతృప్తికి అసలు కారణం దక్షిణ ప్రపంచం అంతటిమద్దతు వారికి లభించడం లేదనేది. ఈ మద్దతు కొరతకు కారణాలు అనేకం. అందుకు వారిలో కొందరికి గల చారిత్రక సంబంధాలు ఒకటి ముఖ్య కారణం. కొన్ని దేశాల విషయంలో వారికి పశ్చిమ దేశాలపట్ల దీర్ఘకాల నిరాశ, నిస్పృహ చెప్పుకోదగినవి. వారి దృష్టిలో సొంత సమస్యలు అభివృద్ధి కన్నా ఉక్రెయిన్ వారికి ప్రాధాన్యత గలదిగా అవతరించడం, ఆవిర్భవించడం మరొకటి. కొందరికి అయితే సైనిక,జాతీయ భద్రత నియంత్రణ సైతం డాలర్‌తో, అంతర్జాతీయ నిబంధనలతో ముడిపెట్టడంపై తీవ్ర తిరస్కరణ పాలవుతుంది అగ్రరాజ్యం. అంతిమంగా ద్రవ్యమారక చెల్లుబాటు, సర్దుబాట్లు అన్ని విధాల అన్ని స్థాయిల్లో పరస్పర సంబంధాలను పలురీతుల్లో ప్రభావితం గావిస్తాయి. గత దశాబ్దంలో చైనా ప్రపంచ బ్యాంకు కన్నా మిన్నగా సమకూర్చగలిగింది. ఈ అసమానతను సరిదిద్దుటకు యెల్లెన్ లక్ష్యం ఆయన మాటల్లో ఈ దేశాలు కచ్చితంగా సంపన్నదేశాలు తమ దృష్టిని వారిపై కేంద్రీకరించేలా చేశాయి. ప్రపంచ బ్యాంకు వాటాదారులలో అత్యధిక శాతం గల అమెరికా రుణ సామర్థ్య పెంపును రాబోవు దశాబ్దంలో 50 బిలియన్ డాలర్లకు పెంచేలా సమ్మతి తెలిపింది. బ్యాంకు వార్షిక సమావేశం అక్టోబరు నెలలో మొరాకోలో జరిగింది. ఈ సమావేశంలో మరొక 100 బిలియన్ డాలర్లు అదనంగా సమకూర్చేందుకు చర్చలు జరిపారు. ఈ జూన్ నాటికి బ్యాంకు దాని అనుబంధ సంస్థలకు 460 బిలియన్ డాలర్లు రాబట్టవలసిన రుణాలు ఉన్నాయి. ఈ ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి 1944లో బ్రెట్టన్వుడ్స్ నెలకొల్పారు. ఐఎమ్‌ఎఫ్ తాత్కాలిక ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణాలు ఇస్తుంది. ప్రపంచ బ్యాంకు ఆర్థిక అభివృద్ధిని వేగవంతం




చేయడం కోసం దీర్ఘకాల రుణాలు అందిస్తుంది. 1970-80లలో అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు పశ్చిమ దేశాలరుణాల బారిన పడ్డాయి. అవి పునర్వ్యవస్థీకరణతో ముగిశాయి. 1996లో ఈ రెండు సంస్థలు పేదదేశాలలో రుణభారాన్ని సంపూర్ణ రద్దుగావించుటకు చొరవ తీసుకున్నాయి. అనంతరం ఆర్థికసాయం అంతా గ్రాంట్స్ రూపంలోనూ, రాయితీల రుణాల రూపంలోనూ కొనసాగాయి.ఇవి సాపేక్షకంగా తిరిగి సులభ చెల్లింపుల షరతులకు అనుగుణంగా కలవు. ఎంతో నైపుణ్యంతో ఎన్నెన్ని కల్లబొల్లి మాటలతో నగిషీగా చెప్పినప్పటికీ షరతులు పాటించి తీరవలసిందే. ఎంతో మృదువుగా పరస్పర ప్రయోజనాలకు అవి ఎల్లప్పుడూ ఏకపక్షం అనేది అక్షరాల జగమెరిగిన సత్యం.అయితే ప్రపంచ బ్యాంకుకు పేద దేశాల్లో వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పరచ డానికి అవసరమైన విధాన నిబద్ధతగాని, బ్యాలెన్స్ షీట్ సామర్థ్యం గాని సానుకూలంగా లేవు. బ్రాడ్ సెట్సర్ అంతర్జాతీయ ద్రవ్యనిపుణులు, విదేశీ సంబంధాల కౌన్సిల్ సమావేశంలో ఆయా పేద దేశాలలో పాతకాలపు హైవేస్ ఏర్పాటు స్థానంలో వైద్యరంగ బలోపేతానికి, బలహీన వర్గాల సమతుల్య అభివృద్ధికి తమ వ్యూహాలలో ప్రాధాన్యతనిచ్చి నిధులు సమకూర్చాలని సంకల్పించింది. అనేక బడుగు దేశాలలో అవసరాలు ఎవరికోసం ఆగవు. ఆశించిన వారి నుండి అవసరానికి కావలసినవి అందనప్పుడు అక్కడ సంక్షోభంతోపాటు శూన్యం ఏర్పడుతుంది. అటువంటి ఆందోళనకర శూన్యాన్ని నింపడానికి చైనా సరైనసమయంలో చొరవ తీసుకుంది. సెట్సర్ లెక్కల ప్రకారం 2011 నుండి 2019 మధ్య ప్రపంచ బ్యాంకు, ఇతర బహుళ బ్యాంకులు స్వల్ప,మధ్య ఆదాయ దేశాలకు అందించినది 241 బిలియన్ డాలర్లు. ఇదే కాలంలో చైనా బ్యాంకులు ఇతర దేశాలకు ఇచ్చింది 473 బిలియన్ల డాలర్లు. రెండింటి మధ్య దాదాపు రెట్టింపు వ్యత్యాసం తెలుపుతుంది ఏమి జరిగింది అనేది. మారుతున్న పరిస్థితుల్లో ఎవరి పాత్ర ఏమిటి అనేది కూడా. ప్రపంచ బ్యాంకు వారి ప్రాంతీయ సహా సంస్థలకు భిన్నంగా చైనా బ్యాంకులో రుణసదుపాయాలన్నీ, వాణిజ్యపరమైనవి. అవి సహజసంగానే చైనా సంస్థల ప్రయోజనాలు కాపాడేవి. అంతేగాక వారు పశ్చిమ దేశాలలో వారిలా అవినీతి,మానవహక్కులు, పర్యావరణ ప్రభావాలు లాంటి ఇబ్బందికర ప్రశ్నలు అడగరు. అయితే పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. బహుళపక్ష రుణదాతలు కొవిడ్‌కాలంలో తమకార్యకలాపాలను ముమ్మరంచేశారు. సెట్సెర్ డేటాప్రకారం చైనా బ్యాంకులు ఇదే సమయంలో పాత రుణాలు తిరిగి రానందున వెనక్కు తగ్గాయి. కొన్ని పేద దేశాల రుణాల పునఃసమీక్ష ప్రయత్నాలు చైనా బ్యాంకుల తిరస్కరణ కారణంగా ఫలించలేదు. ఈ రెండింట్లో ఎవరైనా రుణదాతలు రుణదాతలే. వారిదే ఎల్లప్పుడూ పైచేయి. రుణగ్రహీతలు గ్రహీతలే. ఎన్నెన్ని రూపాల్లో ఎన్నెన్ని విధాల చెప్పినా వారు ఎల్లప్పుడూ పరాధీనులే. ఎన్నెన్ని వ్యూహాలతో బడుగు బలహీన దేశాల ఉద్ధరణ పేరుతో వారి వారి పబ్బం ఎంతగా గడుపుకున్నారు అనుటకు గత చరిత్ర అంతా సాక్ష్యం.ఈ గత,ప్రస్తుత అనేక చేదు అనుభవాలుఅన్నింటిని పేద దేశాల వారందరూ తప్పక పరిగణ నలోకి తీసుకోవాలి.అంత సులభతరం కాకపోయినా పరాధీనత నుండి తప్పించుకునేందుకు లేక విముక్తి పొందేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నించాలి.●

# ప్రజావాక్కు



## పాత పెన్షన్‌పై వ్యాఖ్యలు సరికాదు

**ఉద్యోగులకు** పాతపెన్షన్ విధానం అమలుచేస్తేదేశ ఆర్థికవ్యవస్థ నాశనం అవుతుందని మాజీ ఐఎఎస్ అధికారి జయప్రకాశ్ వ్యాఖ్యలు సమంజసం కాదు. దేశంలో ఉన్న ఉద్యోగులందరూ సంఘటితంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుచేసి పాతపెన్షన్ పునరుద్ధరించాలని పోరాటం చేస్తుంటే ఒక ఉద్యోగిగా, రిటైర్డ్ సీనియర్ ఐఎఎస్ జయప్రకాశ్ మద్దతు ఇవ్వాల్సింది‌పోయి ఇలా వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరుస్తూ దాదాపు 35 సంవత్సరాలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న ఉద్యోగులకు పెన్షన్ తీసేసి ఐదు సంవత్సరాలు పదవిలో ఉండే ఎంపి, ఎమ్మెల్యేలకు పెన్షన్ ఇవ్వడం సమంజసంకాదు.ఓపిఎస్ పునరుద్ధరిస్తే దేశం దివాలా తీస్తుందంటూ జేపి వ్యాఖ్యలు చేయడం, ఉద్యోగులకు అన్యాయం చేసేలా మాట్లాడడం తగదు.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## పాడిపరిశ్రమను ఆదుకోవాలి

**గ్రామాలలో** చాలా మంది గేదెల ద్వారా పాలు ఉత్పత్తి చేసి జీవనం గడిపేవారు. అయితే కాలక్రమంలో తమ పిల్లల చదువులు,తమ పిల్లల ఉద్యోగాలనిమిత్తం చాలా మంది పట్టణాలకు వలస వెళ్లిపోతున్నారు.ఈ కారణంగా పాలు ఉత్పత్తి చేసే వారు బాగా తగ్గిపోతున్నారు.పాడిపరిశ్రమ అనేది తగ్గిపోతుండడం బాధాకరం.గతంలో ప్రభుత్వాలు పాడిపరిశ్రమకు సముచిత స్థానం ఇచ్చి, తగురీతిలో ప్రోత్సాహం ఇచ్చారు. ప్రస్తుతం అలాంటి ప్రోత్సాహం పాడి పరిశ్రమకు ఇవ్వాలి. ప్రభుత్వం పాడి పరిశ్రమను నమ్ముకొని జీవనాధారం సాగించే వారికి బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ప్రాంతీయ భాషల్లో బోధన మేలు!

**మనదేశంలో** ఇటీవల ఇంగ్లీషు మీడియం చదువులకు గిరాకీ ఎక్కువైంది.కాని ఇంగ్లీషు మీడియం వలన విద్యార్థులకు ఏమి ఒరుగదు. విషయ పరిజ్ఞానం పెరగదు. అదే తెలుగు మీడియంలో అయితే విషయాలు విద్యార్థిని విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతాయి. అందువలన ప్రాంతీయ భాషల్లోనే విద్యాబోధన చేయాలి. విదేశీ చదువులు, ఉద్యోగాల మోజుతో విద్యార్థినీవిద్యార్థులు ఇంగ్లీషు చదువులకు ఎగపడుతున్నారు. ఇది మంచిది కాదు. కావునా ప్రభుత్వాలు ప్రాంతీయ భాషల్లో విద్యాబోధనకే ప్రాధాన్యత ఇవ్వాలి.

- సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## అభ్యర్థుల గుండెల్లో టెన్షన్

**రాష్ట్రంలో** త్వరలో జరగబోయే ఎన్నికల్లో వివిధరాజకీయ పార్టీల్లో టికెట్ల కోసం గాడ్‌ఫాదర్ల చుట్టూ తిరగడం, తిరిగి తిరిగి టికెట్లు సంపాదించుకోవడం ఒక ఎత్తు అయితే అలిగిన వారిని బుజ్జగించడం, జంపుజలానీలకు అడ్డుకట్ట వేయడం, ఆలనా పాలన,ఆర్థిక సామాజిక రాజకీయ హామీలతో అలక విరమింపచేయడంజరుగుతుంది. దాదాపు ఒక నెలరోజులు గడువు ఉన్న సమయంలో ఓట్లను రాబట్టడంకోసం శ్రమించడం ప్రతి ఓటర్‌ను కలవడం, ఎన్నికల వరకు రాజకీయ ఎత్తుగడలు వేయడం, డిసెంబర్ 3న ఫలితాల కోసం వేచి చూడడం అనేది అభ్యర్థుల గుండెల్లో అనుక్షణం ఆలోచనలు, ఆశయాలు అమలు విధానం గురించి ఎప్పటికప్పుడు కార్యకర్తలతో కలిసి సమీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ఐదు సంవత్సరాల్లో హాయిగా ఉన్న నాయకులు ఎలక్షన్ టైం దగ్గర పడుతుండడంతో తినడానికి కూడా తీరిక లేకుండా బిజిబిజీగా ఉన్నారు. ఏదిఏమైనా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే 119నియోజకవర్గాల్లో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలి

**ఎన్నికలు** రాగానే రాజకీయ పార్టీలకి ప్రజలపట్ల ఎనలేని ప్రేమాభిమానాలు పుట్టుకొస్తాయి.ఆరోగ్యంపట్ల శ్రద్ధ,ఉద్యోగాల నోటిఫికేషన్‌లు, వగైరా అభివృద్ధి పనులు గుర్తుకొస్తాయి. ఎన్నిసార్లు ప్రజలను మోసం చేస్తారు?ఉద్యోగాలు అనేవి లేవు. ఉద్యోగాలు ప్రభుత్వం కల్పిస్తేనే మనీ సర్క్యులేషన్ సాగుతుంది. ప్రైవేట్ సంస్థల వల్ల మనీ సర్క్యులేషన్ చాలా తక్కువ. కనుక కనీసం పది శాతం ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తే కొనుగోలు శక్తి పెరిగి అభివృద్ధి సాధ్యమవుతుంది. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టాలి.

-కె.స్వామి, దొండపర్తి, విశాఖపట్నం

## దర్జీ కులస్తులకు చేయూతనివ్వాలి

**రెడీమెడ్** దుస్తుల్లో కంపెనీ కుట్టిన దుస్తులు మానవ శరీరాకృతి అనుసరించి కొలతలు లేకపోవడం, నాసిరకం వస్త్రాలతో డ్రస్సులు ఉండడం వలన త్వరగా బట్టలు చినిగిపోవడం జరుగుతుంది.కుట్టుయంత్రాలపై పనిచేసేవారు తగ్గిపోవడం,కుట్టుకూలీ రేట్లుపెరగడంవలన ప్రజలరెడీమెడ్ దుస్తులకు మొగ్గుచూపడం జరుగుతుంది. కావున ప్రభుత్వం దర్జీ కులవృత్తిని ఆదరించి ఆర్థికసాయం అందించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇజ్రాయెల్ దళాల ముట్టడిలో ఉత్తర గాజా

మిగిలిన ప్రాంతంతో తెగిన సంబంధాలు

భూతల దాడుల విస్తరణకు సైన్యం సిద్ధం

పోరాటానికి హమాస్ సమాయత్తం

భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం

10వేలు దాటిన మృతుల సంఖ్య



**డెయిర్ అల్-బలా, నవంబరు 7:** ఇజ్రాయెల్ దళాలు సోమవారం ఉదయం గాజా నగరాన్ని ముట్టడించాయి. ఉత్తర గాజాతో మిగిలిన ప్రాంతానికి సంబంధాలను తెంచేశాయి. హమాస్ ఉగ్రవాదులు ఉధికంగా ఉండే ఈ ప్రాంతంపై పూర్తిస్థాయి భూతల దాడికి అవి సిద్ధమవుతున్నాయి. మంగళవారం నుంచి దాడులను విస్తృతం చేసే అవకాశం ఉంది. అటు హమాస్ మిలిటెంట్లు పోరాటానికి సిద్ధంగానే ఉన్నారు. దీనితో వీధి వీధినా పోరాటం జరిగే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల ప్రాణనష్టం సంభవించవచ్చనే ఆందోళన వ్యక్తం వ్యక్తమవుతోంది. ఆదివారం రాత్రి గాజా మొత్తం కమ్యూనికేషన్ల వ్యవస్థ స్తంభించిపోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకు మళ్లీ పునరుద్ధరించారు. 'గాజా నగరాన్ని మేం చుట్టుముట్టాం. ఉత్తర గాజా దక్షిణ గాజాగా విభజించాం. ఈ యుద్ధంలో ఇది చాలా ముఖ్యమైన దశజ మేం మరింత కీలకంగా దాడులు చేయబోతున్నాం' అని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మీడియాకు మీడియాకు వెల్లడించారు. భూతల దాడి మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా 30 మంది సైనికులు మరణించారని తెలిపారు. సోమవారం 450 లక్ష్యాలపై వైమానిక దాడులు చేశామని వెల్లడించారు. దాడుల్లో సీనియర్ హమాస్‌మిలిటెంట్ జమాల్ మూసా చనిపోయాడని తెలిపారు. ఇటు ఇజ్రాయెల్‌పైకి ఇంకా హమాస్‌రాకెట్లను ప్రయోగిస్తూనే ఉంది. ఇప్పటికే సరిహద్దులోని వేలమంది ఖాళీ చేసి వెళ్లిపోయారు.యుద్ధం కారణంగా ఇప్పటిదాకా గాజాలో మరణించిన వారి సంఖ్య 10 వేలను దాటింది. తూర్పు జెరూసలెంలో ఇద్దరు ఇజ్రాయెల్ పారామిలిటరీ సరిహద్దు పోలీసులను పాలస్తీనా వ్యక్తి కాల్చిచంపాడు. అంతకుముందు వారిద్దరినీ ఈడ్చుకుంటూ వెళ్లాడు. జోర్డాన్ సైనిక కార్గో విమానం ఒకటి సోమవారం గాజా ఉత్తర ప్రాంతంలోని అబ్దుల్లా ఆస్పత్రి సమీపంలో వైద్య సామాగ్రి విడిచి వెళ్లింది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం ప్రారంభమయ్యాక ఇలా జారవిడవడం ఇదే ప్రథమం. ఉత్తర గాజాలో రెండు రోజుల్లో ఏడు నీటిసరఫరా వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. అత్యంత శక్తిమంతమైన అణుశక్తి సబ్‌మెరైన్‌ను పశ్చిమాసియాలో అమెరికా మోహరించింది. ఈ విషయాన్ని ఆ దేశ సెంట్రల్ కమాండ్ ఓ ట్వీట్‌లో వెల్లడించింది. పాలస్తీనాకు మద్దతుగా తుర్కియేలోని అంకారాలో చేపట్టిన ర్యాలీ ఉద్రిక్తతలకు దారితీసింది. అమెరికా విదేశాంగ మంత్రి రాక సందర్భంగా నిరసనకారులు, అమెరికా సైనిక బలగాలు ఎయిర్‌బేస్‌కి దూసుకువచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు జంట ఫిరంగులను ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. రెచ్చిపోయిన నిరసనకారులు పోలీసులపైకి కుర్చీలు, రాళ్లు విసిరారు. పరిస్థితి మరింత దిగజారడంతో పోలీసులు బాష్పబాయువును ప్రయోగించారు.

## యుద్ధానికి స్వల్ప విరామాలపై పరిశీలన

# ఇజ్రాయెల్ కాస్త తగ్గుతోందా?

**జెరూసలేం, నవంబరు 7:** ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణ మొదలై నెలరోజులు పూర్తయింది. కానీ ఇంతవరకు బందీలు విడుదల కాలేదు. గాజాపై భీకర దాడులు ఆగలేదు. ఈ తరుణంలో దాడులకు స్వల్ప విరామాలు ఇచ్చే విషయాన్ని ఇజ్రాయెల్ పరిశీలిస్తోంది. హమాస్‌ను భూస్థాపితం చేసేవరకు గాజాపై తమ దాడులు ఆపమన్న ఇజ్రాయెల్.. భీకర ఘర్షణలకు ప్రదేశాల వారీగా స్వల్ప సడలింపులు ఇచ్చేందుకు మాత్రం ముందుకు వచ్చింది. మానవతా సాయం, బందీల విడుదల కోసం గాజాలో వ్యూహాత్మక విరామాలను వెల్లడించింది. 'మానవతా సాయాన్ని సులభతరం చేయడానికి, బందీలను విడిపించేందుకు వ్యూహాత్మక స్వల్ప విరామాలను మా దేశం పరిశీలిస్తోంది' అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. అమెరికా శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కిర్బీ కూడా ఈ విరామాల గురించి ప్రస్తావించారు. ఈ యుద్ధం గురించి అమెరికా అధ్యక్షుడు బైడెన్, నెతన్యాహు మధ్య జరుగుతున్న చర్చల గురించి వివరిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి వస్తున్నప్పటికీ, కాల్పుల విరమణకు మాత్రం ఇజ్రాయెల్ ససేమిరా అంటోంది. యుద్ధం తర్వాత సుదీర్ఘ కాలం గాజా భద్రతను తాము చూడాల్సి వస్తుందని భావిస్తున్నట్లు నెతన్యాహు అభిప్రాయం వ్యక్తం చేశారు.

గాజాలో ఇజ్రాయెల్ భూతల దాడుల్ని విస్తరిస్తోంది. హమాస్ ఉగ్రవాదులు అధికంగా ఉండే ఉత్తరగాజాలో పూర్తి స్థాయి భూతల దాడికి సిద్ధమవుతోంది. అటు హమాస్ కూడా పోరాటానికి సిద్ధంగానే ఉంది. దీంతో వీధివిధినా పోరాటం జరిగే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల భారీగా ప్రాణ నష్టం సంభవించవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోడీ, ఇన్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం రైసీ సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. గాజాలో ఇజ్రాయెల్ చర్యలకు ముగింపు పలకడానికి భారత్ తన శక్తిని ఉపయోగించాలని రైసీ కోరారు. ఇజ్రాయెల్, పాలస్తీనా విషయంలో ఎంతోకాలంగా అనుసరిస్తున్న విధానానికే తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా మోడీ ఆయనకు గుర్తు చేశారు.



# పంజాబ్‌లో రైతులు వ్యర్థాల కాల్చివేతను ఆపేయాలి

## ఢిల్లీ వాయుకాలుష్యంతో 'సుప్రీం' ఆదేశం



**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశరాజధాని ఢిల్లీలో నానాటికీ పెరుగుతున్న వాయు కాలుష్యంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. క్షీణిస్తున్న గాలి నాణ్యత, ప్రజల ఆరోగ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆవేదన చెందింది. ఈ సందర్భంగా వాయు కాలుష్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం నిందలు వేసుకోవడంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ఇది రాజకీయ యుద్ధం కాకూడదని సూచించింది. వాయు కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్న పంట వ్యర్థాల దగ్ధాన్ని తక్షణమే ఆపాలని ఢిల్లీ పొరుగు రాష్ట్రాలను ఆదేశించింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతాల్లో ఆందోళనకర రీతిలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వాల తీరుపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతి ఏడాది ఢిల్లీ ఇలా కాలుష్యం కోరల్లో నలిగిపోకూడదు. ప్రతిసారి దీన్ని రాజకీయం చేయకూడదు. పొరుగున్న ఉన్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దగ్ధాలతో యేటా శీతాకాలంలో ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది. ఈ పంట వ్యర్థాల దగ్ధం ఆగాలి. ఎలా ఆపుతారో మాకు సంబంధం లేదు. అది మీ పని. కొన్నిసార్లు కఠిన చర్యల ద్వారా, మరికొన్ని సార్లు ప్రోత్సాహకాల ద్వారా ఎలాగైనా సరే ఇది ఆగాలి. తక్షణమే జరగాలి. ఈ రోజు నుంచే ఆ పని ప్రారంభించండి అని ఆ నాలుగు రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వానికి కూడా కోర్టు పలు సూచనలు చేసింది. ఢిల్లీ ప్రభుత్వం కూడా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. బస్సులు కూడా కాలుష్యానికి కారణమవుతున్నాయి. వాటిని సగం సామర్థ్యంతో నడపండి. ఘన వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో కాల్చకుండా చర్యలు తీసుకోండి అని కోర్టు స్పష్టం చేసింది. సరి, బేసి విధానంపైన కోర్టు స్పందించింది. ఇలాంటి విధానాలు, కాలుష్య నియంత్రణపై పెద్దగా ప్రభావం చూపించకపోవచ్చు అని అభిప్రాయపడింది. ఇక, పంట వ్యర్థాల దగ్ధాన్ని ఆపే చర్యలపై చర్చించేందుకు యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రభుత్వాలతో కేంద్రం బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటు, వాహన ఉద్గారాలు, కాలుష్యానికి కారణమయ్యే ఇతర అంశాలపైనా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అనంతరం దీనిపై తదుపరి విచారణను నవంబరు 10వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీలో గాలి నాణ్యత విపరీతంగా క్షీణిస్తోంది. దీంతో కాలుష్య నివారణకు ఆమ్ ఆద్మీ సర్కార్ కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ నెల 13 నుంచి 20 వరకు వాహనాలకు సరిబేసి విధానాన్ని అమలు చేయనున్నారు. అటు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని పాఠశాలల భౌతిక తరగతుల నిర్వహణను రద్దు చేశారు.

## నోయిడాలో నవంబర్ 10 వరకూ పాఠశాలలకు సెలవు

**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యకోరల్లో చిక్కుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర వాయు కాలుష్యం కారణంగా ఉత్తరప్రదేశ్ నోయిడాలోని అన్ని పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. నవంబర్ 10వ తేదీ వరకూ ప్రీ స్కూల్స్ నుంచి 9వ తరగతి వరకు పాఠశాల సెలవు ప్రకటిస్తూ జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలలు తెరిచే వరకు ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించాలని ఆదేశించింది. చలికాలం వచ్చిందంటే చాలా ఢిల్లీ గజగజ వణుకుతోంది. గడ్డకట్టించే చలి ఒక్కటే కాదు, ఊపిరాడనీయని కాలుష్యము అందుకు కారణం. ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ కాలుష్యం డబ్ల్యుహెచ్‌ఒ అనుమతించిన స్థాయి కంటే 100 రెట్లు అధికంగా ఉన్నట్లు వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పంజాబ్, హర్యానా రైతులు పంటలు వేసేందుకు ముందు పొలాల్లోని గడ్డీగాదాన్న తగులబెట్టడం వల్ల ఏర్పడే పొగ గాలిలో కలిసి ఢిల్లీ దిశగా వస్తుంది. ఈ కాలుష్యం కేవలం ఢిల్లీకే పరిమితం కావడంలేదు. చుట్టుపక్కల ఉన్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. మరోవైపు ఢిల్లీ కాలుష్య సమస్యపై తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. తక్షణమే పంట వ్యర్థాల కాల్చివేతను నిలిపేయాలని పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అన్ని వేళలా రాజకీయాలు తగవని వ్యాఖ్యానించింది. పంట వ్యర్థాల కాల్చివేత వెంటనే ఆగిపోవాలన్నదే తమ అభీష్టమని సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. పంట వ్యర్థాల కాల్చివేత వెంటనే ఆగిపోవాలన్నదే తమ అభీష్టమని సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. పంట వ్యర్థాల కాల్చివేత ఆగిపోవాలని మేం కోరుకుంటున్నాం. మీరేం చేస్తారో, ఎలా చేస్తారో తెలియదు. స్టబుల్ బర్నింగ్‌ను నిలిపివేయడం మీ బాధ్యత. తప్పనిసరిగా స్టబుల్ బర్నింగ్ ఆగిపోవాలి. అందుకోసం తక్షణమే ఏదో ఒక చర్య చేపట్టాలి అని సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# జైల్లో నిరాహారదీక్ష చేపట్టిన నోబెల్ గ్రహీత



**టెహ్రాన్,నవంబర్7 :** నోబెల్ శాంతి బహుమతి విజేత నార్గిస్ మొహమ్మది సోమవారం జైల్లో నిరాహార దీక్ష చేపట్టారు. ఇరాన్‌లో మహిళల హక్కుల కోసం పోరాతున్న ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆసుఆస్పత్రికి తీసుకెళ్లేందుకు జైలు అధికారులు నిరాకరించడంతోనే అధికారుల చర్యను నిరసిస్తూ ఆమె ఈ దీక్షను ప్రారంభించారు. నార్గిస్‌మొహమ్మది ఇరాన్ సంప్రదాయాలకు వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. న్యాయపోరాటం చేస్తున్న ఆమెను అరెస్టు చేసి జైలు శిక్ష విధించారు. ఈ క్రమంలోనే ఆమెకు ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న నార్గిస్ తనను ఆస్పత్రికి తీసుకెళ్లాలని అధికారులను కోరారు. మహిళలు హిజాబ్ ధరించడం ఇరాన్ సంప్రదాయం దీనిని వ్యతిరేకించే ఆమెకు హిజాబ్ ధరించి ఆస్పత్రికి వెళ్లాలని జైలు అధికారులు షరతు విధించారు. దీనికి ఆమె అంగీకరించక జైలులోనే దీక్ష చేపట్టినట్లు స్థానిక మీడియా కథనంలో పేర్కొంది. నార్గిస్‌కు వైద్యసేవలను నిరాకరించడంపై నార్వేజియన్ నోబెల్ కమిటీ స్పందించింది. ఆస్పత్రిలో చేరాలంటే మహిళా ఖైదీలు తప్పనిసరిగా హిజాబ్ ధరించాలనే నిబంధన అమానవీయమని ప్రకటనలో పేర్కొంది. ఇది అనైతికమని ఆమెకు తక్షణమే వైద్య సహాయం అందించాలని అధికారులను కోరింది. ఇదిలా ఉండగా మహిళా హక్కుల కోసం తన గళమెత్తిన నార్గిస్ ఇప్పటి వరకు 13 సార్లు అరెస్టు అయ్యారు. ఐదుసార్లు శిక్షలను ఎదుర్కొన్నారు. 154 కొరడా దెబ్బలు కూడా తిన్నారు. ఇరాన్‌లో రాజకీయ ఖైదీలు, ముఖ్యంగా మహిళల పట్ల జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా నార్గిస్ జైల్లోనే ఉద్యమం ప్రారంభించారు. ఆమె చేస్తున్న పోరాటానికిగానూ అక్టోబరు 6న నార్గిస్‌ను నోబెల్ శాంతి బహుమతి వరించింది.

# వారంలో 3 రోజులు ఆఫీసుకి రావాల్సిందే: విప్రో

**బెంగళూరు, నవంబరు 7:** కరోనా మహమ్మారి భయాలు పూర్తిగా తొలగిపోయిన నేపథ్యంలో ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను ఆఫీసులకు రావాలని ఆదేశిస్తున్నాయి. ఇప్పటి వరకు ఇంటి నుంచి పనిచేస్తున్న వారు ఇక నుంచి ఆఫీసుకి రావడాన్ని తప్పనిసరి చేస్తున్నాయి. మధ్యే మార్గంగా కొన్ని రోజులు ఇంటి దగ్గర, మరికొన్ని రోజులు ఆఫీసుకు వచ్చే హైబ్రిడ్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం విదితమే. అయితే ఈ విధానంలో ఉద్యోగులు ఆఫీసుకు రావడం వారి ఇష్టానికి వదిలిపెట్టారు. కానీ ఇప్పుడు దానికీ స్వస్తి పలికేందుకు కంపెనీలు సిద్ధమయ్యాయి. తాజాగా విప్రో ఈ మేరకు ఉద్యోగులకు మెయిల్ ద్వారా సమాచారం అందించింది. ఇప్పటికే ఇన్ఫోసిస్, టిసిఎస్ ఆ దిశగా చర్యలు తీసుకున్నాయి. నవంబరు 15 నుంచి ఉద్యోగులంతా ఆఫీసుకు రావాలని విప్రో తాజా ఆదేశించింది. వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసులోనే పనిచేయడాన్ని తప్పనిసరి చేసింది. వీటిని ఉల్లంఘించిన వారిపై కంపెనీ పాలసీ ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. ఆఫీసుకు నేరుగా వచ్చి సహోద్యోగులతో కలిసి పనిచేస్తేనే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వివరించింది. బృంద స్ఫూర్తి, సహచరులతో ప్రత్యక్ష చర్చల వంటివి ఉత్పాదకతను పెంచుతాయని అభిప్రాయ పడింది. టిసిఎస్ ఇప్పటికే వారంలో ఐదు రోజులు ఆఫీసు నుంచి పనిచేయడాన్ని తప్పనిసరి చేసింది. ఇన్ఫోసిస్ కూడా నవంబరు 20 నుంచి వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసుకు రావాలని వారి ఉద్యోగులకు తెలియ చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో పలు ఐటి కంపెనీల ఆదాయాలు, లాభాల్లో క్షీణత నమోదైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో టీమ్ వర్క్ వల్ల ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందనే అభిప్రాయం కంపెనీల నుంచి వ్యక్తమవుతోంది.



## మొబైల్ యూజర్లకు త్వరలో కస్టమర్ ఐడి

**ముంబై, నవంబరు 7:** మొబైల్ సబ్‌స్క్రైబర్లకు త్వరలో ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన కస్టమర్ ఐడిని కేటాయించనుంది. మొబైల్ యూజర్ల ప్రాథమిక, యాడ్‌ఆన్ ఫోన్ కనెక్షన్‌లకు సంబంధించిన ప్రతిదానికీ ఒకే కస్టమర్ ఐడి ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ అకౌంట్ ద్వారా వ్యక్తి మెడికల్ రికార్డులు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉంటాయి. ఇది వైద్య, ఇన్సూరెన్స్ నిపుణులకు ఎంతో ఉపయోగపడుతుంది. అదేమాదిరిగా యూజర్లకు ఉన్న సిమ్ కార్డులను ట్రాక్ చేయడానికి, సులభంగా వినియోగదారులను గుర్తించడానికి మొబైల్ కస్టమర్ ఐడి ఉపకరిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి తొమ్మిది సిమ్‌కార్డులకు మించి వినియోగించకుండా కూడా ఈ ఐడి నంబర్ ద్వారా తనిఖీ చేయవచ్చు. ప్రస్తుతం లైసెన్స్ పొందిన ప్రాంతాల వద్ద కృత్రిమ మేధస్సు ఆధారంగా ముఖ గుర్తించి సాంకేతికతలను ఉపయోగించి ఆడిట్ చేస్తేనే పరిమితులకు మించిన సిమ్ కనెక్షన్ల సమాచారం తెలిసే వీలుంది. సిమ్‌కార్డు ఉపయోగిస్తున్న వినియోగదారుల గుర్తించి సమస్యలను పరిష్కరించడానికి సిమ్ తీసుకునే సమయంలో కుటుంబంలో కనెక్షన్‌ను ఎవరు ఉపయోగిస్తారనే విషయాన్ని కూడా చెప్పాలినస ఉంటుంది. డేటా పరిరక్షణ చట్టం ప్రకారం పిల్లల డేటా విషయంలో తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి చేయనున్నారు. ఇందుకు ఈ కస్టమర్ ఐడి సహాయపడుతుందని తెలిసింది. ప్రభుత్వం ఇటీవల టెలికామ్ కంపెనీలకు కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. వీటి ప్రకారం సిమ్ కార్డు విక్రయించే వారి వివరాలను నమోదు చేయాలి. బల్క్ సిమ్ కార్డుల అమ్మకాలను నిలిపివేయాలి. డిసెంబర్ 1 నుంచి ఈ నియమాలు అమల్లోకి రానున్నాయి. గత ఆరు నెలల్లో ముఖ గుర్తింపు సహాయంతో కేంద్రం దాదాపు 60 లక్షల ఫోన్ కనెక్షన్లను నిలిపి వేసింది. ఉంటుంది. వినియోగ దారులను సైబర్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించడంతో పాటు ప్రభుత్వ ప్రాయోజిత ఆర్థిక ప్రయోజనాలను అందించడం కోసం భారత టెలికమ్యూనికేషన్స్ విభాగం దీన్ని తీసుకొస్తున్నట్లు తెలిసింది.

# ఆస్క్ ఆటోమోటివ్ లిస్టింగ్ షురూ

**ముంబై, నవంబరు 7:** ఆస్క్ ఆటోమోటివ్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 9న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.268-282ను నిర్ణయించారు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్‌గా రానున్న ఈ ఐపిఒతో రూ.834 కోట్లు సమీకరించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.250 కోట్లు సమీకరించారు. నవంబర్‌లో ఇది మూడో ఐపిఒ. ఇప్పటికే ఇఎస్ఎఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ప్రొటీయన్ ఇగవ్ టెక్ ఐపిఒలు ప్రారంభమయ్యాయి. ఒఎఫ్ఎస్ కింద ఆస్క్ ఆటోమోటివ్ 2.95 కోట్ల షేర్లను తాజా ఐపిఒలో ఉంచింది. ఈ పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఒఎఫ్ఎస్ అయిన నేపథ్యంలో సమకూరే నిధులన్నీ వాటాదారులు, ప్రమోటర్లకే చెందనున్నాయి. కంపెనీకి ఎలాంటి నిధులు వెళ్లవు. ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో 50శాతం క్వాలిఫైడ్ కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 63 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ఠ ధర వద్ద కనీసం రూ.1,946 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఆస్క్ ఆటోమోటివ్ గురుగావ్ కేంద్రంగా పనిచేస్తోంది. ద్విచక్ర వాహనాల్లో ఉపయోగించే బ్రేక్-షూ సహా అత్యాధునిక బ్రేకింగ్ వ్యవస్థలను ఈ కంపెనీ తయారు చేస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి భారత్ మార్కెట్లో ఈ కంపెనీ వాటా 50 శాతం. అలాగే వాహనాలకు అవసరమైన వివిధ భద్రతా వ్యవస్థలు సహా ఇతర కీలక ఇంజినీరింగ్ సొల్యూషన్లను కంపెనీయే రూపొందించి తయారు చేసి సరఫరా చేస్తోంది. టివిఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్, హీరో మోటోకార్ప్, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, బజాజ్ ఆటో సంస్థలు ఆస్క్ ఆటోమోటివ్‌కు క్లయింట్లుగా ఉన్నాయి. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, యాక్సిస్ కేపిటల్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. మామాఎర్త్ వంటి బ్రాండ్లతో సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను విక్రయిస్తున్న హొనాసా కన్జ్యూమర్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.324తో పోలిస్తే ఎన్ఎస్ఇలో ఈ షేరు 1.85శాతం లాభంతో రూ.330 వద్ద ట్రేడింగ్ ప్రారంభం చింది. బిఎస్ఇలో మాత్రం రూ.324 వద్ద ఫ్లాట్‌గా ప్రయాణాన్ని మొదలుపెట్టింది. ఐపిఒలో ఈ కంపెనీ షేర్లు 7.61 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.1,701 కోట్లు సమీకరించింది. వీటిని బ్రాండ్ విజిబిలిటీ సహా ప్రత్యేక ఔట్‌లెట్ల ఏర్పాట్లు, అనుబంధ సంస్థ బీబ్లంట్‌లో ఇన్వెస్ట్ చేయడానికి వినియోగించనున్నట్లు తెలిపింది.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, నవంబరు 7:** మూడు రోజుల వరుస లాభాల నుంచి స్టాక్ మార్కెట్లు మంగళవారం బ్రేక్ తీసుకున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు స్వల్ప నష్టాలతో ట్రేడింగ్‌ను ముగించాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు మధ్యాహ్నం భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్నప్పటికీ, పూర్తిస్థాయి లాభాల్లోకి మాత్రం రాలేకపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 16.29 పాయింట్ల స్వల్ప నష్టంతో 64,942.40 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 5.05 పాయింట్లు నష్టపోయి 19,406.70 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.27 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, టిసిఎస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 2.12 శాతం తగ్గి 83.37 డాలర్లకు చేరింది.

# వాణిజ్యం

## కోవర్కింగ్ సంస్థ 'వివర్క్' దివాలా పిటిషన్!

**వాషింగ్టన్, నవంబరు 7:** ఒకప్పుడు దాదాపు 47 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో ఒక వెలుగు వెలిగిన కోవర్కింగ్ స్టార్టప్ 'వివర్క్' మంగళవారం అమెరికాలో చాప్టర్ 11 దివాలా పిటిషన్ దాఖలుచేసింది. సంస్థ సిఇఒ డేవిడ్ టోల్లే మాట్లాడుతూ, మా గత లీజులను పరిష్కరించి, బ్యాలెన్స్ షీట్‌ను వేగంగా మెరుగుపర్చి దూసుడుగా ముందడుగు వేయాల్సిన సమయం ఇది. మా ఉత్పత్తుల్లో పెట్టుబడులు పెట్టడానికి కట్టుబడి ఉన్నాం. ప్రపంచ శ్రేణి ఉద్యోగుల బృందం కంపెనీకి మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉంది' అని పేర్కొన్నారు. న్యూజెర్సీ కోర్టులో దాఖలు చేసిన దివాలా పిటిషన్ ఆధారంగా ఈ కంపెనీ చెల్లింపులు చేయాల్సిన మొత్తం 10 బిలియన్ డాలర్ల నుంచి 50 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. తాజా పిటిషన్‌తో రుణదాతల నుంచి వివర్క్‌కు రక్షణ లభించడంతో పాటు లీజు ఇచ్చిన వారితో చర్చలుజరిపేందుకు అవకాశం లభిస్తుంది. 2010లో ప్రారంభమైన ఈ సంస్థ 2023 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 700 చోట్ల కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఆఫీస్ వర్క్‌లో విప్లవాత్మక మార్పులను వివర్క్ సంస్థ తీసుకొచ్చేందుకు ప్రయత్నించింది. పని ప్రదేశాల్లో క్రాఫ్టెడ్ బీర్ ఏర్పాటు వంటి నిర్ణయాలు తీసుకొంది. 2019లో సాఫ్ట్‌బ్యాంకు ఈ కంపెనీ విలువ 47 బిలియన్ డాలర్లుగా లెక్కించి 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. అప్పట్లో ఈ సంస్థ ఐపిఒకు వచ్చేందుకు యత్నించే సమయంలో కీలక విషయాలు వెలుగులోకి రావడంతో కష్టాలు మొదలయ్యాయి. ఊహించిన దానికంటే కంపెనీ అధిక లీజులు తీసుకోవడం, కంపెనీ సహవ్యవస్థాపకుడు, నాటి సిఇఒ ఆడమ్ న్యూమాన్ సొంత ప్రయోజనాల కోసం పనిచేయడం వంటివి విమర్శల పాలయ్యాయి. ఆడమ్ నిర్ణయాలు, పనితీరు కారణంగా కంపెనీ వేగంగా వార్తల్లోకెక్కింది. ఈ క్రమంలోనే పెట్టుబడిదారుల ఒత్తిడితో అతడిని పక్కనపెట్టారు. ఆ తర్వాత కొవిడ్ వ్యాప్తితో వర్క్‌ఫ్రమ్ హోం విదానం మొదలై చాలా ఆఫీసులు మూతపడ్డాయి. 2021లో వివర్క్ విలువ మరింత పతనమై 9 బిలియన్ డాలర్లకు చేరింది. ఆ సమయంలో ఐపిఒకు వచ్చింది. మరోవైపు కంపెనీ కార్యాలయాలు, విస్తరణ ఖర్చు భారంగా మారింది. ఈ యేడాది తొలి అర్థభాగంలో కంపెనీ బిలియన్ డాలర్ల వరకు నష్టం చవి చూసింది.

## వోల్టాస్ గృహోపకరణాల వ్యాపారానికి 'టాటా'!



**ముంబై, నవంబరు 7:** ప్రస్తుతం ఉన్న పోటీ మార్కెట్లో వ్యాపారాన్ని పెంచుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున వోల్టాస్ లిమిటెడ్ కింద ఉన్న గృహోపకరణాల వ్యాపారాన్ని విక్రయించాలని టాటా గ్రూప్ పరిశీలిస్తోందని విషయం తెలిసిన వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో తన వ్యాపారాన్ని విస్తరించడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తుందని టాటా గ్రూప్ యాజమాన్యం భావిస్తోంది. మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా టాటా గ్రూప్ మేనేజ్‌మెంట్ ఈ వ్యాపారాన్ని విక్రయించే అవకాశం గురించి చర్చించింది. అయితే జాయింట్ వెంచర్ భాగస్వామి ఆర్సెలిక్ ఏఎస్‌ను ఈ డీల్‌లో చేర్చాలా వద్దా అనేది ఇప్పటి వరకు నిర్ణయించలేదు. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయని తెలుస్తోంది. టాటా గ్రూప్ ఈ ఆస్తిని ఎక్కువ కాలం తన వద్దే ఉంచుకోవాలని భావించవచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యవహారంపై టాటా గ్రూప్ ఇప్పటి వరకు అధికారికంగా స్పందించలేదు. వోల్టాస్ సంస్థ 1954లో స్థాపించబడింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 3.3 బిలి యన్ డాలర్లుగా ఉంది. ఈయేడాది వోల్టాస్ కంపెనీ షేర్లు దాదాపు 3శాతం మేర పెరిగాయి. కంపెనీ ఎయిర్ కండిషనర్లు, వాటర్ కూలర్లు, కమర్షియల్ చిల్లింగ్ యూనిట్లను తయారు చేస్తోంది. ఇండియాలోనే కాక కంపెనీ మధ్య ప్రాచ్యం, ఆగ్నేయాసియా, ఆఫ్రికాలో కూడా తన వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. కంపెనీ భారతదేశంలో ఆర్సెలిక్‌తో జాయింట్ వెంచర్‌ను కలిగి ఉంది. వోల్టాస్ బెకో బ్రాండ్ పేరుతో దేశంలో అనేక గృహోపకరణాలను విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో వోల్టాస్ బెకో ఆదాయం దాదాపు రూ.96.7 బిలియన్లుగా ఉంది.

# ఈటల అమరవీరుల బాణం



గజ్వేల్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

- ఫాంహౌస్ కోసమే కాళేశ్వరం కట్టారు
- దళితులను మోసం చేసిన వ్యక్తి కెసిఆర్
- రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**గజ్వేల్, నవంబరు 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తన ఫాంహౌజ్ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం గజ్వేల్‌లో ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలుచేసిన సందర్భంగా కిషన్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం నీళ్ళు ఎర్రవల్లిలోని తన ఫాంహౌజ్‌కే వస్తున్నాయన్నారు. దళితున్ని సిఎం చేస్తానని దళితులకు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కెసిఆర్ కాదా అని విమర్శించారు. పక్కనే భద్రాచలం రాములోరి కల్యాణానికి కెసిఆర్ వెళ్లరు కానీ మజ్లిస్ నేతలు దావత్‌లకు పిలిస్తే మాత్రం వెళ్తారని ఎద్దేవ చేశారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల జనాలు అమరవీరులు వదిలిన బాణం ఈటల రాజేందర్ అన్నారు. కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలను కలువడు, ఈటల రాజేందర్ గజ్వేల్‌కు రాగానే కెసిఆర్ కామారెడ్డికి పారిపోయాడన్నారు.

ఎన్నో త్యాగాలు, ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణను ఈరోజు ఓ కుటుంబం పాలైందని, కెసిఆర్ కుటుంబం వేల కోట్ల ప్రజల డబ్బును దోచుకొని మళ్ళీ ఏలాలనుకుంటుందని, భూములు, బిల్డింగ్‌లు కొనాలనుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవినీతిమయం అయ్యిందని, కల్వకుంట్ల కుటుంబం పాలైందని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కట్టకట్టుకొని బిఆర్ఎస్‌లోకి పోయారని గుర్తుచేశారు. బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీయే అని, బిఆర్ఎస్‌తో బిజెపికి ఇప్పటి వరకు పొత్తు పెట్టుకోలేదు, భవిష్యత్తులో పెట్టుకోబోద న్నారు.

కాంగ్రెస్ పార్టీ అనేక ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడమే కాదు ఢిల్లీలో బిఆర్ఎస్ వాళ్ళకు మంత్రి పదవులు, రాష్ట్రంలో మంత్రి పదవులు ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్, బిజెపి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు కప్పర ప్రసాద్‌రావు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జశ్వంత్‌రెడ్డి, ఎల్లు రాంరెడ్డి, శశిధర్‌రెడ్డి, నందన్‌గౌడ్, బండారు మహేష్, మనోహార్ యాదవ్, నాగుముదిరాజ్, గుంటుకు శ్రీను, గాడిపల్లి అనూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన నేతలు

## అలంపూర్ బిఆర్ఎస్ టికెట్ విజయుడుకే.. బి-ఫామ్ అందజేత

### గోషామహల్-నందకిషోర్, నాంపల్లి-ఆనంద్‌కుమార్



మంత్రి కెటిఆర్ నుంచి బి-ఫామ్ అందుకుంటున్న విజయుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 7:** ఎట్టకేలకు అలంపూర్ బిఆర్ఎస్ టిక్కెట్‌పై గందరగోళం తొలిగిపోయింది. సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు టికెట్ ఖరారు చేసినప్పటికీ, ఆయనకు బి-ఫామ్ ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టారు. చివరికి ఆయనకు బదులుగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామరెడ్డి అనుచరుడు విజయుడుకు బిఆర్ఎస్ టికెట్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు ఆయనకు బి-ఫామ్ ఇచ్చేందుకు బిఆర్ఎస్ అధిష్ఠానం సన్నద్ధమైంది. ఈ మేరకు మంగళవారం ఆయనకు మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా బి-ఫామ్ అందజేశారు. అలంపూర్‌లో రెండుసార్లు గెలిచిన అబ్రహాంకు బిఆర్ఎస్ అధిష్ఠానం మొండిచేయి చూపింది. టికెట్ గోషామహల్ బిఆర్ ఎస్ అభ్యర్థిగా నందకిషోర్ వ్యాస్‌ను బిఆర్ఎస్ అధిష్టానం నిర్ణయిం చింది. గోషామహల్ సెగ్మెంట్‌లో అభ్యర్థిని ప్రకటించకపోవడంతో గత కొన్ని రోజులుగా గోషామహల్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరనేది సస్పెన్స్‌గా కొన సాగుతూ వచ్చింది. అయితే ఎట్టకేలకు బిఆర్ఎస్ అధిష్ఠానం ఆ నియోజకవర్గం అభ్యర్థిగా నందకిషోర్ వ్యాస్ పేరును ఖరారు చేసింది. ఆయనకు బిఫామ్ కూడా అందజేసింది.

ఈ స్థానం నుంచి బిజెపి అభ్యంర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే రాజాసింగ్ పోటీలో ఉన్నారు. పెండింగ్‌లో ఉన్న నాంపల్లి స్థానానికి టిక్కెట్‌ను బిఆర్ఎస్ అధిష్ఠానం ఖరారు చేసింది. 2018 ఎన్నికల్లో పోటీ చేసిన సిహెచ్ ఆనందకుమార్ గౌడ్‌కే బిఆర్ఎస్ టిక్కెట్‌ను మళ్లీ కేటాయించింది. కాగా మొత్తంగా 119 అభ్యర్థుల్లో పెండింగ్‌లో ఉన్న వారందరికీ బి-ఫారాల అందజేసింది. చంద్రాయణగుట్ట-ఎం.సీతా రామరెడ్డి, యాకత్‌పురా- ఇనాయత్ అలీబాక్రి, మలక్‌పేట- తీగల అజిత్‌రెడ్డి, కార్వాన్-ఐందాల కృష్ణ, చార్మినార్-సలావుద్దీన్ లోడి బీ-ఫారాలు తీసుకున్నారు.

## ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రజల పక్షాల పోరాడుతూనే ఉంటానని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ కారణం తెలంగాణ ప్రజలను కెసిఆర్ వాగ్దానాలు ఇచ్చి మోసం చేస్తున్నాడన్నారు. కెసిఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా ఎన్నో నిరాహార దీక్షలు, ధర్నాలు చేశామన్నారు. 3800 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశామన్నారు. ఇవన్ని కెసిఆర్ నియంత పాలనను అంతం చేయడానికే అన్నారు. ఇప్పుడు కెసిఆర్‌ను గద్దె దించే అవకాశం వచ్చిందన్నారు. అది మనకు కాకుండా మరో పార్టీకి అవకాశం వచ్చిందన్నారు. అలాంటప్పుడు మనం ఆ పార్టీని బలోపేతం చేద్దామా అంటూ ప్రశ్నించారు. లేకపోతే మన పోటీకి దిగి ఓట్లు చీల్చి మళ్లీ కేసిఆర్‌ను గద్దెనెక్కి ద్దామా అన్నారు. మనకు స్వార్థ రాజకీయాలే ముఖ్యమా? అంటూ ప్రశ్నించారు.

**వైఎస్సార్‌టిపికి నేతల మూకుమ్మడి రాజీనామాలు**

వైఎస్సార్‌టిపికి ఆ పార్టీ నేతలు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన షర్మిల వెంటనే తెలంగాణను విడిచిపెట్టి వెళ్ళిపోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్‌టిపి రాష్ట్ర అధికార ప్రతినిధులు గట్టు రాంచందర్‌రావు, బోయిన్‌పల్లి సత్యవతి, నింబూరి గౌతమ్‌ప్రపసాద్‌తోపాటు వివిధ జిల్లాల కోఆర్డీనేటర్లు, రాష్ట్ర నాయకులు పాల్గొని రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్‌షర్మిల ఒంటెద్దు పోకడలతో పార్టీ శ్రేణుల మనోభావాలు పరిగణనలోకి తీసుకోకుండా తన నిర్ణయం ప్రకటిం చారన్నారు. అందరినీ ఎమ్మెల్యేలుగా నిలబెడతానని తమతో ఖర్చుపెట్టించి చివరకు తమను రోడ్డుపై నిలబెట్టిందని మండిపడ్డారు. షర్మిల తీరును నిరసిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధులతోపాటు 100మంది 90మంది జిల్లాల కోఆర్డీనేటర్లు రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

## తెలంగాణలో పెరిగిన కౌలు ధరలు

### ఎకరానికి రూ.4 వేలు పెంపు

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో కౌలు ధరలు పెరిగాయి. నీటి లభ్యత, భూసారం, సీజన్‌ను బట్టి ఏటా కౌలు ధరలు మారుతున్నాయి. పత్తి ఏడాదికి ఒకే పంటకు ఒకటే కౌలు ధర ఉంటోంది. వరి, ఇతర పంటలు వానాకాలం, యాసంగి సీజన్లకు వేర్వేరుగా ఒప్పందాలు జరుగుతున్నాయి. ఐదేళ్లుగా ఏటా ఎకరానికి 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయల వరకూ కౌలు పెరుగుతుండడంతో కౌలు రైతులకు ఆర్థిక భారం పెరుగుతోంది. రాష్ట్రం లోని సిరిసిల్లా తదితర జిల్లాల్లో నీటి వసతి ఎక్కువగా ఉన్న భూములకు ఎకరానికి 14 వేల రూపాయల నుండి 18 వేల రూపాయల వరకూ కౌలు రేట్లు పెరిగాయి. నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో 8 వేల రూపాయల నుండి 10 వేల రూపాయలు వరకూ కౌలు ధరలు పెరిగాయి. మరోపక్క కౌలు రైతులను తెలంగాణ ప్రభుత్వం గుర్తించకపోవడంతో వారు ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ పధాన్ని కూడా పొంద లేకపోతున్నామని వాపోతున్నారు. ప్రధానంగా రైతు బంధు, రైతు బీమా వంటివన్నీ భూయజమానులకే దక్కుతున్నాయి. భూములు కౌలు రైతుల పేర్లు మీద ఉండకపోవడం, కౌలు ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడంతో బ్యాంకులు కూడా పంట రుణాలు ఇవ్వడం లేదు. దీంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు అధిక వడ్డీలకు ప్రైవేటుగా అప్పులు తీసుకుంటుండటంతో ఆర్థికంగా నష్టాల పాలవుతున్నారు. దీనికి తగినట్లుగా తాజాగా భూముల కౌలు రేట్లు పెరగడంతో వారి పరిస్థితి దయనీయంగా తయారైంది.

### పౌర సరఫరాల శాఖ, ఎఫ్‌సిఐ అధికారులతో

## రైస్ మిల్లర్లు కుమ్మక్కు

### రూ. వేల కోట్ల బియ్యం విదేశాలకు తరలింపు

### ఎఫ్‌సిఐ సభ్యులు ఆరోపణ



**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, ఎఫ్‌సిఐ అధికారులతో కుమ్మక్కైయిన మిల్లర్లు వేల కోట్ల రూపాయలు విలువగల బియ్యాన్ని తమిళనాడు కేంద్రంగా ఇతర రాష్ట్రాలకు, దేశాలకు తరలిస్తున్నారని ఎఫ్‌సిఐ కన్సల్టేటివ్ కమిటి (తెలంగాణ) సభ్యులు సత్య మూర్తి, బూర సురేందర్‌గౌడ్, మహ్మద్ రిజ్వాన్, గౌతమ్ ఆరోపించారు. సంవత్సరాల తరబడి వేల కోట్ల రూపాయలు కుంభకోణం జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అప్పుల పాలై ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సివిల్ సప్లైయి, ఎఫ్‌సిఐ అధికారులు రైస్ మిల్లర్లతో కుమ్ముక్కైయి ప్రభుత్వ గుడౌన్లలో స్థలం లేదనే వంకతో 80 వేల మెట్రిక్ టన్నుల బియాన్ని తమిళనాడులోని నాగపట్నం కేంద్రంగా చేసుకుని విదేశాలకు తరలిస్తూ వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అందిరికి వాటాలు వెళుతున్నాయని, ఎన్నికలను పురస్కరించుకుని నిధులు కూడా సమకూర్చుతున్నారని వారు దుయ్యబట్టారు. ఇదే సాకుతో మిల్లర్లు బ్లాక్ మార్కెట్‌లో బియ్యాన్ని విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్నారని వారన్నారు. ఈ భారీ కుంభకోణంపై ఈ మేరకు రాష్ట్ర హైకోర్టులో ఫిటిషన్ వేయడం జరిగిందని, తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. ఒక దశలో వారు సిఎం కెసిఆర్‌ను పక్కదారి పట్టించామని ప్రకటించారని బహిరంగంగానే ప్రకటించారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.




గజ్వేల్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేస్తున్న ఈటల రాజేందర్

## సిద్దిపేట జిల్లాలో జోరుగా నామినేషన్లు దాఖలు

### గజ్వేల్‌లో ఈటల రాజేందర్, జమున

### సిద్దిపేటలో హరికృష్ణ, దుబ్బాకలో రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో మంగళవారం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతోపాటు స్వతంత్ర అభ్యర్థులుగా పలువురు నామినేషన్లు దాఖాలు చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో ధర్మాజిపేట ప్రతాప్‌రెడ్డి, పిల్లి సాయికుమార్, రామకృష్ణ, జక్కుల సత్యనారాయణ, స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూజల హరికృష్ణ నామినేషన్ దాఖాలు చేశారు. దుబ్బాక నియోజకవర్గం నుంచి సలకం మల్లయ్య బహుజన సమాజ్ పార్టీ, అది వేణుగోపాల్ యుగ తులసి పార్టీ, రఘునందన్‌రావు బిజెపి, దూపాల నరేష్ ప్రజాయక్త పార్టీల నుంచి నామినేషన్లు దాఖాలు చేశారు. గజ్వేల్ నుంచి ఈటల రాజేందర్ బిజెపి, ఈటల జమున బిజెపి నుంచి నామినేషన్లు దాఖాలు చేశారు. సదానందరెడ్డి పీపుల్ ప్రొటక్షన్ పార్టీ, బొగ్గుల రాజు, అద్యాల కరణకర్‌రెడ్డి, మద్దెల నర్సింహులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖాలు చేశారు. హుస్నాబాద్‌లో ఒక్క నామి నేషన్ కూడా దాఖాలు కాలేదు. ఇదిలా ఉండగా.. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్‌రెడ్డి మంగళ వారం ఆర్డీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.

## అసమర్ధ పాలకుల వల్లే పూర్తికాని ప్రాజెక్టులు

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అసమర్థ పాలకుల వల్లనే హుస్నాబాద్ ప్రాంతంలోని గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులు పూర్తి కాలేదని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. మంగళవారం రోజున పట్టణంలోని అణభేరి, సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి కెసిఆర్ కుర్చీవేసుకుని మరీ కట్టిస్తానని గొప్పలు చెప్పుకున్నారే తప్ప పని చేయకపోవడం సిగ్గుచేటన్నారు.

ప్రాజెక్టు పూర్తి చేయడం పక్కన పెడితే ప్రాజెక్టు కోసం సేకరించిన భూ నిర్వాసితులకు న్యాయం చేయకపోగా వారిపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేశారన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దించుతామన్నారు. కాంగ్రెస్, సిపిఐ ఎన్నికలల్లో కలిసి పని చేస్తున్నాయని స్పష్టం చేశారు. సిపిఐకి ఒక్క శాసనసభ సీటుతోపాటు రెండు ఎమ్మెల్సీలు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఒప్పుకుందన్నారు. ఈ సమా వేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శంకర్, వివిధ జిల్లాల అధ్యక్షులు మంద పవన్ ,మంత్రి వెంకటస్వామి, బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, శ్రీనివాస్, నాయకులు వెంకటరెడ్డి, అశోక్, జాగీర్ సత్యనారాయణ, వేల్పుల శ్రీనివాస్, కొమురయ్య, జేరిపోతుల జనార్ధన్, సుదర్శన చారి, గూడ పద్మ, రజిని, రమాదేవితో పాటు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



కూనంనేని సాంబశివరావుకు బి-ఫామ్ అందజేస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ

## కూనంనేనికి బి-ఫామ్ అందించిన నారాయణ

### నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో నామినేషన్

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కొత్తగూడెం నుంచి సీపీఐ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి నుంచి సీపీఐ తరపున పోటీ చేస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు ఆ పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, అజీజ్ పాష సంయుక్తంగా బీ ఫామ్‌ను మంగళవారం అందజేశారు. బీ ఫామ్‌ను అందుకున్న కూనంనేని నేడు(బుధవారం) నామినేషన్‌ను దాఖలు చేయనున్నట్టు తెలిపారు.

ఈ సందర్భంగా అసెంబ్లీలో పేదలు, కార్మికులు కర్షకులు సామాన్యుల గొంతును వినిపించేందుకు సీపీఐని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విశాలాంధ్ర దినపత్రిక విలేఖరిగా కొత్తగూడెంలో తన ప్రస్తానాన్ని ప్రారంభించిన కూనంనేని సాంబశివరావు ఆ తరువాత కమ్యూనిస్టు పార్టీలో హోల్‌టైమర్‌గా పనిచేస్తున్నారని వారు గుర్తు చేశారు. 1987లో కొత్తగూడెం మండల ప్రజాపరిషత్ అధ్యక్షునిగా విజయం సాధించారని.. 2009లో కూనంనేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో సీపీఐ తరపున కొత్తగూడెం నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారని చెప్పారు. ఆ తరువాత సీపీఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేశారు.

2022 సెప్టెంబర్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివ రావు ఎన్నికయ్యారని నారాయణ అన్నారు. ఆయన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా కూడా కొనసాగుతున్నారని వారు తెలిపారు.

## రూ. కోట్ల విలువైన ప్లాట్ల కబ్జాదారు కాంగ్రెస్‌పార్టీ మంచిర్యాల అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావు

### బాధిత కృష్ణానగర్ ప్లాట్ల ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 7, ప్రభాతవార్త:** కోట్లాది రూపాయలు విలువగల ప్లాట్లను అక్రమించుకుని తమపై దాడులకు, వేధింపులకు పాల్ప డుతున్న మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ రావుపై కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం, ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని బాధిత కృష్ణానగర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ డిమాండ్ చేసింది. లేని పక్షంలో ఆయనపై 550 మంది బాధితులు ఎన్నికల్లో పోటి చేస్తారని హెచ్చరించారు. మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ ప్రతినిధులు వి.సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, భవనేశ్వర్‌రెడ్డి, లక్ష్మి, సువర్ణ, పరుశురామ్, సాల్మన్ తదిత రులు మాట్లాడుతూ కాప్రా రెవెన్యూ మండలం పరిధిలోని వంపుగూడలోని 62 ఎకరాల్లో వేసిన వెంచర్లో తాము ప్లాట్స్ కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రేమ్‌సాగర్‌రావు ఎమ్మెల్సీగా ఉండటంతో ఆయన కళ్లు తమ ప్లాట్స్‌పై పడ్డాయని, తమ ప్లాట్స్ అక్రమించుకోవడమే కాకుండా తమపైన దాడులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## రైళ్లలో టపాసులు, పేలుడు స్వభావ వస్తువులు నిషేధం

### ద.మ.రైల్వే సూచన

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికులు రైళ్లలో టపాసులు, మండే స్వభావం కలిగిన వస్తువులను వెంట తీసుకుని వెళ్లొద్దని ద.మ.రైల్వే సూచిం చింది. రైళ్లలో, రైల్వే స్టేషన్లలో ఇలాంటి పదార్థాలను తీసుకుని వెళ్లడం వల్ల ప్రయాణికుల భద్రతకు తీవ్ర ముప్పుగా పరిగణించడమే కాకుండా ప్రాణాపాయం ఏర్పడే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంది. ఈమేరకు మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రైళ్లలో పేలుడు స్వభావం కలిగిన పదార్థాలు, టపాసులు వంటి ప్రమాదకర వస్తువులను తీసుకుని వెళ్లడాన్ని నియంత్రించడం కోసం అన్ని ప్రధాన స్టేషన్ల వద్ద రైల్వే భద్రతా సిబ్బంది ప్రత్యేక బృందాలను, క్విక్ రియాక్షన్ బృందాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ బృందాలు సాధారణ దుస్తుల్లో ఉండి స్నిఫర్ డాగ్స్ సాయంతో నిషేధిత వస్తువును తీసుకుని వెళ్లే ప్రయాణికులపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా, నిఘా కోసం సిసిటివిని ఏర్పాటు చేసి 24 గంటల పాటు శిక్షణ పొందిన నైపుణ్యం కలిగిన సిబ్బందితో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రయాణికులకు సురక్షిత రైలు ప్రయాణాన్ని నిర్ధారించడానికి రైలు ప్రయాణికుల సహాయాన్ని కోరుతుందని ద.మ.రైల్వే విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

## హైదరాబాద్‌లో తైక్వాండో ప్రీమియర్ లీగ్

### డిసెంబరు 19 నుండి 21 వరకూ పోటీలు

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** తైక్వాండో ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) తొలి సీజన్ రెండో అంచెకు హైదరాబాద్ ఆతిధ్యం ఇవ్వనుంది.
డిసెంబరు 19వ తేదీ నుండి 21వ తేదీ వరకూ మూడు రోజుల పాటు నగరంలో పోటీలు జరగనున్నాయి. ఈ రెండో అంచెను ప్రత్యేకంగా టీనేజ్ క్రీడాకారుల కోసం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. 58.1 కేజీ నుండి 67.9 కేజీల విభాగాల్లో ఈ పోటీలు జరగనున్నాయి.
అలాగే ఈసారి బెస్ట్ ఇండియన్ మేల్, ఫీమేల్ ప్లేయర్ల కోసం 8 జట్లు పోటీ పడనున్నాయి. ఈ పోటీల్లో హైదరాబాద్ గ్లైడర్స్, హర్యానా హంటర్స్, బెంగుళూరు నింజాస్, ఢిల్లీ వారియర్స్, మహారాష్ట్ర అవెంజర్స్, అస్సాం హీరోస్, గుజరాత్ థండర్స్, రాజస్థాన్ రెబల్స్ పాల్గొననున్నాయని తైక్వాండో ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు వెల్లడించారు.

# అఫ్ఘానిస్థాన్‌పై ఆస్ట్రేలియా అనూహ్య విజయం

### ప్రపంచ కప్ చరిత్రలో నిలిచిన మ్యాక్స్‌వెల్

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లో అఫ్గనిస్థాన్‌పై అనూహ్యంగా ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఆఫ్గాన్ నిర్దేశించిన 292 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆస్ట్రేలియా బ్యాటర్ మ్యాక్స్‌వెల్ వన్ మ్యాన్ షోగా డబుల్ సెంచరీతో అదరగొట్టాడు. ప్రపంచ కప్ చరిత్రలో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ మ్యాక్స్‌వెల్ చిరస్థాయిగా నిలిచిపోయేలా ఆడాడు. కాలు కదపలేని స్థితిలో సైతం వ్యూహాత్మకంగా మ్యాక్స్‌వెల్ ఆస్ట్రేలియాకు విజయాన్ని తెచ్చిపెట్టాడు. ముంబై వేదికగా ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఆఫ్గానిస్థాన్ కంగారూల ఎదుట పోరాడగలిగే స్కోరును నిలిపింది. ముంబైలో ఆఫ్గాన్ నిర్దేశించిన 292 పరుగుల ఛేదనలో 91-7గా ఉన్న ఆసిస్ ఈ స్థితిలో మ్యాచ్ గెలవడం పక్కనపెడితే కనీసం 150 పరుగులు అయినా కొడతారా అనే సందిగ్దంలో ఇక ఆఫ్గాన్ సంచలనం నమోదు చేయడం లాంఛనమే అన్న క్రికెట్ అభిమానుల ఆశలను ఓ విధ్వంసక వీరుడు మ్యాక్స్‌వెల్ సమూలంగా తుడిచేశాడు. ఎప్పుడెలా ఆడతాడో తెలియని ఆసిస్ హిట్టర్ గ్లెన్ మ్యాక్సవెల్ 128 బంతుల్లో 201 పరుగులతో నాటౌట్‌గా నిలిచి 21 ఫోర్లు, 10 సిక్సర్లు చేసి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ఆస్ట్రేలియాను విజయతీరం వైపునకు తీసుకెళ్లాడు. ఒక్కో పరుగును కూడగడుతూ అర్ధ సెంచరీ చేసిన మ్యాక్సీ ఆ తరువాత గేర్ మార్చాడు. ఫోర్లు, బౌండరీలతో వాంఖెడేలో శివాలెత్తాడు. అవతలి ఎండ్‌లో ఆసిస్ సారధి పాట్ కమిన్స్ (68 బంతుల్లో 12 నాటౌట్‌తో 1 ఫోర్) ను ఉంచి మ్యాక్స్ ఆసిస్ గెలుపు బాధ్యతను భుజాన వేసుకున్నాడు. సెంచరీ తర్వాత కాలిగాయం వేధించినా క్రీజు నుంచి కదలడానికి కాళ్లు సహకరించుకున్నా పోరాటం విడవలేదు. మ్యాక్సీ పోరాట ఫలితంతో ఆసీస్ అద్భుతం చేసింది. 292 పరుగుల లక్ష్యాన్ని 46.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆసిస్ ఛేదించిన స్కోరులో మిగిలిన బ్యాటర్లంతా చేసింది 92 పరుగులైతే, మ్యాక్సీ చేసింది 201 పరుగులు కావడం విశేషం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 291 పరుగులు భారీ స్కోరు చేసింది. పటిష్టమైన బౌలింగ్ లైనప్ ఉన్న ఆస్ట్రేలియా బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ ఇన్నింగ్స్ మొత్తం మీద ఒక్క లూజ్ షాట్ కూడా ఆడకుండా సెంచరీతో చెలరేగిపోయాడు. 129 పరుగులతో నాటౌట్ చేసి 143 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లు కొట్టి సెంచరీ సాధించాడు. దీంతో ఆస్ట్రేలియాకు 292 పరుగుల లక్ష్యాన్ని ఆఫ్గన్ నిర్దేశించింది. జద్రాన్ నిలకడకు తోడు ఆఖర్లో రషీద్ ఖాన్ 18 బంతుల్లో 35 పరుగులతో నాటౌట్‌గా, 2 ఫోర్లు, 3 సిక్సర్ల మెరుపులతో ఆఫ్గాన్ భారీ స్కోరు చేయగలిగింది. అలాగే ఈ టోర్నీలో వరుసగా విఫలమవుతున్న ఆఫ్గాన్ బ్యాటర్ రహ్మనుల్లా గుర్బాజ్ 21 పరుగులు చేసి మరోసారి పేలవ షాట్ ఆడి పెవిలియన్ చేరాడు. అయితే వన్ డౌన్‌లో వచ్చిన రహ్మత్ షా 44 బంతుల్లో 30 పరుగులు, ఒక ఫోర్‌తో కలిసి రెండో వికెట్‌కు వంద బంతుల్లో




83 పరుగులు జోడించాడు. ఈ జోడీని మ్యాక్స్‌వెల్ విడగొట్టాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిది 43 బంతుల్లో 26 పరులు, 2 ఫోర్లు చేసినా ఎక్కువ సేపు క్రీజులో నిలువ లేదు. స్పిన్నర్లు కట్టడి చేయడంతో ఆఫ్గాన్ స్కోరు బోర్డు నెమ్మదిగా సాగింది. క్రీజులో సెటిల్డ్ బ్యాటర్ జద్రాన్ ఉన్నా అతడికి అండగా నిలిచేవాళ్లు లేకపోవడంతో స్కోరు బోర్డు వేగం పుంజుకోలేదు. ఇక ఒమర్జాయ్ 26, నబీ 12 పరుగులు చేశాడు. చివర్లో రషీద్ ఖాన్ 15 బంతుల్లో 30 పరుగులతో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో మెరిపించాడు. ఆసిస్ బౌలర్లలో హేజిల్‌వుడ్ రెండు వికెట్లు తీయగా, మిచెల్ స్టార్క్, మ్యాక్స్‌వెల్, జంపా తలో వికెట్ పడగొట్టారు. కాగా, ఓ వైపు వికెట్లు పడినా ఆఫ్గాన్ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ 129 పరుగులుతో నిలకడైన ఆటతీరును ప్రదర్శించాడు. వరల్డ్ కప్‌లో సెంచరీ సాధించిన తొలి ఆఫ్గాన్ బ్యాటర్ కూడా జద్రాన్ కావడం గమనార్హం.

# మళ్లీ అధికారంలోకి రాగానే పెద్దపల్లికి మెడికల్ కాలేజీ మంజూరు చేస్తా

### జిల్లా ప్రత్యేకకోర్టు భవనం నిర్మిస్తాం
### ప్రజలు రాయేదో.. రత్నమేదో గమనించాలి
### ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



పెద్దపల్లిలో మంగళారం ప్రజా ఆశీర్వాద యాత్ర సభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్ర సభలో భాగంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కును ప్రజలు సక్రమంగా వినియోగించుకొని, ఐదు సంవత్సరాల పరిపాలన పాలించుకునే నాయకులని ప్రజలు గమనించి, ఆ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మాట్లాడారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో తెలంగాణ ప్రజలు మౌలిక సదుపాయాలు లేక సిరిసిల్లలో చేనేత కార్మికులు ఉపాధి లేక ఎందరో మరణించారని అన్నారు. అదేవిధంగా అనేక ప్రాంతాలలో ఎంతో మంది ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకునే వారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల అనేక మండలాల్లో వ్యవసాయ రంగానికి సాగు నీరు లేక రైతులు పండించేందుకు కరెంట్ సరిగా లేకపోవడంతో లక్షల ఎకరాల్లో పంట సరిగ్గా పండక రైతులు నష్టపోయే వారని, అదేవిధంగా రైతులు పంటలు పండించేందుకు పొలాలకు వెళ్లే సమయంలో విద్యుత్ షాక్‌కు గురై అనేక మంది రైతులు చనిపోయారని, కాంగ్రెస్ పార్టీపై సిఎం కెసిఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఎద్దంటే ఏంటో... ఏవుసం అంటే ఏమిటో తెలియని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని అంటున్నారని, దీనిని తెలంగాణ ప్రజలు గుర్తు పెట్టుకోవాలని, గతంలో పట్టా పాసు బుక్కులు అందించే సమయాలలో ఒకరి పేరుకు బదులుగా ఒకరు తప్పుల తడకగా ఉండేదని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్ ఏర్పాటు చేసి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదురో ్కకుండా పట్టా పాస్ బుక్కులు, ఎలాంటి తప్పులు లేకుండా పట్టా పాస్ బుక్కులు అందిస్తున్నామని సిఎం కెసిఆర్ అన్నారు. అంతేగాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సాగునీటి రంగానికి, రైతులకు నీటి పన్ను (సెస్సు) విధించే వారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం బిఆర్ఎస్ పార్టీ రైతులకు 24గంటలు ఉచిత కరెంట్‌తోపాటు లక్షల ఎకరాల పంట పొలాలకు ఎగువ పంట పొలాలకు సమృద్ధిగా సాగునీరు అందిస్తున్నామని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. 9 సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో రైతులకు సాగునీటిపై ఎలాంటి పనులు విధించలేదని అన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రం వరి సాగులో మూడు లక్షల కోట్ల టన్నులట పంటలు పండిస్తున్నారని, రెండవ స్థానంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. అదేవిధంగారైతులు పంటలు పండించుకునేందుకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 10వేల రూపాయలు ప్రభుత్వం సహాయం అందిస్తుందని అన్నారు. అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా దళితులు అనేక సంవత్సరాలుగా ఆర్థికంగా ఎదగలేకపోవడంతో దానిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు సమాజంలో ఆర్థికంగా గౌరవంగా జీవించేందుకు దళిత కుటుంబాలకు 10లక్షల రూపాయల సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా ప్రతి పేద వారింట్లో ఆడ పిల్లల వివాహానికి కల్యాణ లక్ష్మి కింద ఒక లక్ష 16వేల రూపాయలు, 13లక్షల కుటుంబాలకు కల్యాణ లక్ష్మి పథకం అందింపజేశామని అన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రవసమైన ప్రతి బిడ్డకు కెసిఆర్ కిట్టుతోపాటు నగదు ప్రోత్సాహం అందించామన ఇపేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాయని సిఎం కెసిఆర్ అన్నారు.

## కెసిఆర్‌ను కొట్టేందుకు మోడీ సహా ఢిల్లీ నేతలు వరుస కడుతున్నారు

### పలువురు కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్‌లో చేరిక, కండువా కప్పిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 7:** పొరపాటున రేపు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాన్ని అమ్ముతాడని... అది పక్కా అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. కాంగ్రెస్‌కు చెందిన పలువురు నేతలు కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. పాలకుర్తి నుంచి తిరుపతిరెడ్డి, గద్వాల్ నుంచి కురువ విజయకుమార్, ముథోల్‌కు చెందిన కిరణ్ వాగ్మోరేతో పాటు జనగామకు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. కెటిఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 7వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు వచ్చారని. 15 రాష్ట్రాల బీజెపి ముఖ్యమంత్రులు, అమిత్‌షా, మరోసారి మోడీ వస్తారని, కాంగ్రెస్ అగ్రనేతలు అంతా తెలంగాణకు క్యూకట్టారన్నారు. కెసిఆర్‌ను కొట్టడానికి ఇంత మంది తెలంగాణకు రావాలా? అని ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ సింహంలా సింగిల్‌గా వస్తారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి రేవంత్‌రెడ్డి వచ్చాక ఎలా ఉందో చూడవచ్చన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి పిసిసి చీఫ్ అయ్యాడని, ఇవాళ సీటుకు రేటు రేవంత్ తీరు... పొరపాటున రేపు సిఎం అయితే రాష్ట్రాన్ని అమ్మడం పక్కా అన్నారు. నాడు మహబూబ్‌నగర్ మైగ్రేషన్ అని... ప్రస్తుతం మహబూబ్‌నగర్ అంటే ఇరిగేషన్ అన్నారు. 14.50 లక్షల ఎకరాలకు పాలమూరులో నీరందుతుందన్నారు.

## బిజెపి ముమ్మాటికీ బిసి వ్యతిరేక పార్టీయే

### మోడీ విమర్శలపై మంత్రి కెటిఆర్ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 7:** బిజెపి ముమ్మాటికీ బీసీ వ్యతిరేక పార్టీయేనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. ఎల్బీ స్టేడియం వేదికగా జరిగిన బిజెపి బీసీ ఆత్మగౌరవ సభలో బిఆర్ఎస్‌పై ప్రధాని మోడీ చేసిన విమర్శలను కెటిఆర్ ఖండించారు. రాహుల్ వచ్చి మమ్మల్ని మీ బీ టీమ్ అంటారు. మీరొచ్చి మేము కాంగ్రెస్ సీ టీమ్ అంటారు. మేం బిజెపికి బీ టామ్ కాదు.. కాంగ్రెస్‌కు సీ టీమ్ కాదు.
మాది ముమ్మాటికీ టీ టీమ్(తెలంగాణ టీమ్). తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఎవరితోనైనా, ఎక్కడిదాకైనా పోరాటే ఏకైక టీమ్. నిన్నటి దాకా మత రాజకీయం చేశారు. నేడు కుల రాజకీయానికి తెర తీశారు. పదేళ్ల మీ హయాంలో దేశంలోని బీసీలకు మిగిలింది వేదన... అరణ్య రోదనే' అని వ్యాఖ్యానించారు. కనీసం బీసీల జనగణన కూడా చేయని పాలన మీది. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను పెట్టని ప్రభుత్వం మీది అందుకే బిజెపి ముమ్మాటికే బీసీల వ్యతిరేక పార్టీయే అని పేర్కొన్నారు. బీసీలంటే మీ దృష్టిలో బలహీన వర్గాలు, కానీ, మాకు బీసలంటే బిలమైన వర్గాలు... రాష్ట్రంలోని బీసీలకు పదవులే కాదు. అనేక పథకాలిచ్చిన ప్రభుత్వం మాది. టిఎస్‌పిఎస్సీ పేపర్లు లీక్ చేసిందే మీ బిజెపి నేతలు, నిందితులతో వేదిక పంచుకుని.. మాపీ నిందలా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అంటే భారత రైతుసమితి అని మంత్రి కెటిఆర్ ట్విట్టర్(ఎక్స్)లో పేర్కొన్నారు.



## తమిళిసైతో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి భేటీ

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌తో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం రాజ్ భవన్‌లో వారు కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా త్రిపుర గవర్నర్‌గా నియమితులైన ఇంద్రసేనారెడ్డిని తమిళిసై ఆత్మీయంగా సత్కరించారు. పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ల బాధ్యతలు, విధులు ఇతర అంశాలపై చర్చించారు. అనంతరం రాజ్‌భవన్ అతిథి గృహంలో పలువురు మేధావులు, విద్యావంతులు, వివిధ విద్యా సంస్థల అధిపతులు, న్యాయవాదులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఊపందుకున్న నామినేషన్లు

≫ నియోజకవర్గం నుంచి కమలం పార్టీ అభ్యర్థిగా రావు పద్మ నామినేషన్ పత్రాలను రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అందజేశారు. జనగామ ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పోటీ నామినేషన్ వేసినట్లు ఈటల పేర్కొన్నారు. కెసిఆర్ కుటుంబానికి, తెలంగాణ ప్రజలకు మధ్య పంచాయతీ జరుగుతుందని, పేదల కలలు కొల్లగొట్టిన కెసిఆర్ ప్రభుత్వం కూలిపోబోతుందని తెలిపారు. హుజురాబాద్ కంటే కూడా గజ్వేల్‌లో ఎక్కువ మెజారిటీ రాబోతుందని, ప్రతి నాయకుడు ఉద్యమంలా పని చేసి పార్టీని నిలబెట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా మెదక్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే స్వగ్రామలో కోనాపూర్ పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. దుబ్బాకలో ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి ఎం. రఘునందన్‌రావు నామినేషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి బిజెపి అభ్యర్థిగా రామ్‌చందర్ రాజనర్సింహ నామినేషన్ వేశారు.
చిల్లర నాణేలతో నామినేషన్ దాఖలు, తిరస్కరించిన రిటర్నింగ్ అధికారి
రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు జరుగుతున్నాయని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో బహుజన ముక్తి పార్టీ తరఫున చంద్రకాంత్... పూర్తి చిల్లర (రూ.10)నాణేలతో నామినేషన్ దాఖలు చేసేందుకు యత్నించారు. కానీ రిటర్నింగ్ అధికారులు ఆ చిల్లర తీసుకోవడానికి నిరాకరించడంతో ఆ తర్వాత నోట్ల రూపంలో రూ.5000 చెల్లించి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు అనంతరం ఆయన మాట్లడుతూ దేశంలో, రాష్ట్రంలో చిల్లర రాజకీయాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందనే ఉద్దేశ్యంతోనే తాను చిల్లరను జమ చేసుకొని, నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చానన్నారు. మంచి రాజకీయాలను బలపరచాలని, ప్రజలకు మేలు చేసే వారిని అసెంబ్లీకి పంపించాలని ఓటర్లను కోరారు. ఈ నాణేలను చాలాకాలంగా తాను కూడబెట్టానని, కానీ రిటర్నింగ్ అధికారి తిరస్కరించారని తెలిపారు. తాను తెచ్చిన నాణేలు ఆర్బీఐ ముద్రించిన నాణేలేనని, వాటిని తీసుకొని ఉంటే బాగుండేదన్నారు. నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భారీ బలగంతో రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక.... సిఎం కెసిఆర్ కుటుంబం మాత్రమే లబ్ది పొందిందని ఆరోపించారు. 2018లో దత్తత పేరుతో ఉమ్మడి నల్లగొండ ప్రజలను మోసగించిందని చాలు, ప్రజలు ఇంకోసారి మోసపోవద్దని కోరారు. ఈనెల 30న పోలింగ్ ఉందని, అందుకే 27 నుంచి మీ అకౌంట్లలోకి రుణమాఫీ, రైతుబంధు డబ్బులు వచ్చి పడతాయని తెలిపారు. తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్న 1200 మందికి న్యాయం జరగలేదన్నారు. కెసిఆర్ డిసెంబర్ 3న తన సిఎం పోస్టుకు రాజీనామా చేశారని, డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయటం ఖాయమన్నారు.
జగిత్యాలలో 82 ఏళ్ల వృద్దురాలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేసింది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం క్యారిక్యాల గ్రామానికి చెందిన చీటి శ్యామల అనే వృద్దురాలు తన బంధువులతో కలిసి నామినేషన్ వేసింది. తనను పెద్ద కొడుకు శ్రీరాంరావు పోలీస్ స్టేషన్‌లో కేసు వేసి, ఇబ్బంది పెడుతున్నాడని ఆమె వాపోయింది. దీంతో ఎన్నికల్లో నామినేషన్ వేసినట్లు ఆమె తెలిపింది. కొడుకు కేసు వేయటంతో తాను అద్దె ఇంట్లో ఉంటున్నానని, ఆ ఇంటిపై కేసు ఉన్నందున ఎవరు కొనడానికి ముందుకు రావడం లేదని వృద్దురాలు వాపోయింది. ఇదివరకే పెద్ద కొడుకు తన వంతు ఆస్తి తీసుకోగా... ఇంకా తల్లి చెందిన ఆస్తి రావాలని శ్రీరాంరావు ఠాణాలో కేసు వేశాడని శ్యామల ఆవేదన వ్యక్తం చేసింది. బంధువుల సహాయంతో పెద్ద కొడుకు పోలీస్ స్టేషన్‌లో కేసు వేశాడని, కోర్టులో ఈ కేసు కొనసాగుతోందని ఈ విషయం అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేయాలని ఉద్దేశంతో నామినేషన్ వేశానని శ్యామల పేర్కొంది. ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్ తరఫున ఖమ్మం నగర మేయర్ నీరజ నామినేషన్ దాఖలు చేశారు.

## మానవీయతకు నిలువెత్తు నిదర్శనం హనుమంతన్న

### అందరివాడు హనుమంతన్న పుస్తకావిష్కరణ సభలో పలువురు వక్తలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 7, ప్రభాతవార్త:** మానవీయతకు నిలువెత్తు నిదర్శనం మన హనుమంతన్న అని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం సాయంత్రం ఇందిరాపార్కు వద్ద నున్న పింగళివెంకట్రామిరెడ్డి ఫంక్షన్‌హాల్‌నందు కంభాలపల్లి కృష్ణ వ్రాసిన అందరివాడు హన్మంతన్న అనే పుస్తకాన్ని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్‌చవాన్, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావుతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్‌చవాన్ మాట్లాడుతూ గాంధీ కుటుంబానికి నమ్మినబంటు హనుమంతరావు అని గుర్తు చేశారు. బీసీ హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హనుమంతరావు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకోసం కూడా పోరాడారని తెలిపారు. రాబోయే తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన




అందరివాడు హనుమంతన్న పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పలువురు నేతలు

అవసరం ఉందని అన్నారు. కర్ణాటక మంత్రి బోసరాజు మాట్లాడుతూ నిర్భయంగా, నిస్సంకోచంగా, ఉన్నది ఉన్నట్టు మాట్లాడే నిష్కల్మషమైన మనసున్న మనిషి మన హనుమంతన్న అని కొనియాడారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ హనుమంతరావు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మానిక్‌రావ్ ఠాక్రే, సీనియర్ జర్నలిస్ట్ రామచంద్రమూర్తి, ముస్లిమ్ షబ్బాన్ అండ్ జేఏసీ అధ్యక్షులు ముస్తక్ మాలిక్ సినీ కళాకారులు ఆర్. నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 8 స్థానాల్లో జనసేన పోటీ అభ్యర్థుల జాబితా విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 7:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు జనసేన పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. బిజెపితో పొత్తులో భాగంగా జనసేనకు 8 స్థానాలు కేటాయించారు. దీంతో ఆ పార్టీ మంగళవారం సాయంత్రం అభ్యర్థులను ప్రకటించింది. జనేసనకు కూకట్‌పల్లి నియోజకవర్గం కేటాయించొద్దని స్థానిక బిజెపి శ్రేణులు మొదట్లో ఆందోళన చేసినప్పటికీ అధిష్ఠానం మాత్రం కూకటిపల్లిని జనసేనకే కేటాయించింది. కూకట్‌పల్లి-ముమ్మాడి ప్రేమ్‌కుమార్, తాండూరు-నేమూరి శంకర్‌గౌడ్, కోదాడ-మేకల సతీష్‌రెడ్డి, నాగర్‌కర్నూల్-వంగల లక్ష్మణ్‌గౌడ్, ఖమ్మం-మిర్యాల రామకృష్ణ, కొత్తగూడెం-లక్కినేని సురేందర్‌రావు, వైరా(ఎస్టీ)-ముయబోయినర ఉమాదేవి అభ్యర్థిత్వాలను జనసేన ఖరారు చేసింది.

# కేన్సర్‌పై ప్రతిఒక్కరు అవగాహన కలిగిఉండాలి




కేన్సర్ అవగాహనపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను పరిశీలిస్తున్న బాలకృష్ణ తదితరులు

### ● సినీ హీరో నందమూరి బాలకృష్ణ

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** క్యాన్సర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దాన్ని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయగలుతామన్న విషయంపై ప్రజలల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సినీహీరో, బసవతారకం ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రిలో క్యాన్సర్ వ్యాధిపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయగా బాలకృష్ణ దానిని ప్రారంబించారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవశరీరంలో వచ్చే ఎలాంటి మార్పులు క్యాన్సర్‌ను సూచిస్తాయనే విషయాన్ని ప్రజలందరూ తెలుసుకుని రోజు అద్దం ముందు నిలబడి ఈ మార్పులను గమనించి వెంటనే నిపుణులైన వైద్యుని సంప్రసదించగలిగితే వ్యాధిపై కచ్చితంగా విజయాన్ని సాధించ వచ్చునన్నారు.
ఈ దిశగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి, వ్యాధిని ముందుగా గుర్తించడానికి వీలుగా ఎన్నో అవగాహన కార్యక్రమాలతో పాటు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు.
అనంతరం ఎన్నారై పొట్లూరి రవి అందించిన 30వీల్ ఛైర్‌లను హాస్పిటల్ తరపున బాలకృష్ణ స్వీరించారు.
తర్వాత ఆస్పత్రి అవరణలో చికిత్స పొందుతున్న పేద రోగులు, వారి కుంబసభ్యులకు దాతలు అందించిన మిల్క్, బ్రెడ్‌లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా. ఆర్.వి ప్రభాకర్‌రావు ఇతర డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆడవాళ్లేం చేయగలరన్న వారందరి నోళ్లు మూయిస్తూ.. పదునైన వ్యూహాలతో పోటీ ప్రపంచంలో మేటిగా నిలబడుతున్నారు కొందరు మహిళలు. అవకాశాల్ని అందిపుచ్చుకుంటూ, అడ్డంకులను దాటుకుంటూ సరిహద్దులు దాటేసి మరీ వ్యాపార విస్తరణ చేసేస్తున్నారు. లక్షల కోట్ల సంపదను పోగేస్తూ ఫోర్బ్స్ ధనవంతుల జాబితాల్లో స్థానం సంపాదించుకున్నారు వారిలో...

# సంపన్నుల జాబితాలో అడుగుపెట్టారు ..




**వ్యూహారచనతో సాధించారు.... రేణుక జగితియాని**

ఈ ఏడాది ఫోర్బ్స్ వందమంది భారతీయ సంపన్నుల జాబితాలో తొలిసారి అడుగుపెట్టారు రేణుక జగితియాని. రూ. 39,921 కోట్ల విలువైన సంపదతో 44వ స్థానంలో నిలబడ్డారామె. ల్యాండ్ మార్క్ గ్రూపు సంస్థల చైర్మన్ మికీ జగితియానీ ఆమె భర్త. ఒకప్పుడు ఆయన కుటుంబాన్ని పోషించుకోవడానికి లండన్ వీధుల్లో క్యాబ్ నడిపేవారట. తర్వాత అన్న ఆకస్మిక మరణంతో బహ్రెయిన్ చేరి బొమ్మల దుకాణాన్ని నడిపారు. ఆ పదేళ్ల కాలంలో దాన్ని లాభాల బాట పట్టించడమే కాదు.. మరో ఆరు దుకాణాలను తెరిచారు. ఆపై దుబాయ్ కేంద్రంగా ల్యాండ్ మార్క్ గ్రూపుని ప్రారంభించారు. క్రమంగా ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్‌తో సహా ఎన్నో వ్యాపారాల్లోకి అడుగుపెట్టింది సంస్థ. వాటిల్లో హోమ్ సెంటర్, బేబీషాప్ మ్యాక్స్ వంటి స్వదేశీ బ్రాండ్లన్నీ ఈ గ్రూపువే. రేణుక 1993లో ఈ గ్రూపు సంస్థల్లో ఉద్యోగినా కెరియర్ ఆరంభించారు. అప్పటికే ఆమె ముగ్గురు పిల్లల తల్లి. 2017లో కంపెనీకి ఛైర్‌విమెన్‌గా ఎంపికయ్యారు. భర్త మరణానంతరం ఆయన నుంచి రూ.40,040 కోట్లు (4.8) బిలియన్ డాలర్ల సంపదను వారసత్వంగా అందుకోవడమే కాదు ఆ సంస్థ పగ్గాలు తీసుకుని లాభాల్లో పరుగెత్తించారు. ముఖ్యంగా మూడు దశాబ్దాలుగా గ్రూప్ కార్పొరేట్ స్ట్రాటజీల్లో కీలకంగా పనిచేశారు. ఇప్పుడు మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాలతో పాటు భారత ఉపఖండంలోని 24 దేశాల్లో 2200 స్టోర్లను కలిగి ఉంది. ల్యాండ్ మార్క్ గ్రూపు. దీంతోపాటు ఆమె హోటల్ వ్యాపారం కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. రేణుక సంపదా పెరుగుతోంది.

**అతి పెద్ద ట్రాక్టర్ సంస్థగా... మల్లికా శ్రీనివాసన్ ..**




ఫోర్బ్స్ సంపన్నుల జాబితాలో ఈ ఏడాదీ స్థానం సంపాదించుకున్నారు మల్లికా శ్రీనివాసన్. టఫే (ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ అయిన ఆమె 'ట్రాక్టర్ క్వీన్'గానే ఎక్కువ గుర్తింపు పొందారు. 2023 సంవత్సరానికి గానూ 2.84 బిలియన్ డాలర్ల (రూ.23,646 కోట్లు) సంపదతో 100 మంది ధనవంతుల జాబితాలో 83వ స్థానాన్ని అందుకున్నారు. పురుషాధిక్య రంగమైన ఆటోమొబైల్ ఇండస్ట్రీలో మల్లిక ప్రయాణం అంత సులువుగా ఏమీ సాగలేదు. కానీ, పట్టుదలతో అడ్డంకులన్నీ దాటేశారు. మద్రాస్ యూనివర్సిటీ నుంచి 'ఎకనామెట్రిక్స్'లో గోల్డ్‌మెడల్ అందుకున్నారు. తర్వాత వార్టన్ స్కూల్ ఆఫ్ పెన్సిల్వేనియా యూనివర్సిటీలో ఎంబిఎ చేసి తిరిగొచ్చారు. వ్యాపార నిర్వహణే లక్ష్యంగా అడుగులేసిన మల్లిక చదువైన వెంటనే టఫేలో జనరల్ మేనేజర్‌గా కెరియర్‌ని ప్రారంభించారు. అతి తక్కువ కాలంలో సంస్థను లాభాల బాటలో నడిపించడమే కాదు.. ఆదాయం, అమ్మకాల పరిమాణంలో భారతదేశపు రెండో అతిపెద్ద ట్రాక్టర్ కంపెనీగా నిలబెట్టారు. 2018లో ఐఎమ్‌టీ, 2022లో ఫ్రెంచ్ సంస్థ ఫారేసియా ఇండియా వ్యాపారల్ని సొంతం చేసుకోవడం ఆమె ప్రయాణంలో మైలు రాళ్లు. మల్లిక ఐఐటి చెన్నై. ఐఎస్‌బి హైదరాబాద్. టాటా స్టీల్, టాటా గ్లోబల్ బెవరేజస్, స్విగ్గీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో బోర్డు మెంబర్‌గానూ ఉన్నారు. ఓ పక్క వ్యాపారం చేస్తూనే మరో పక్క సామాజిక సేవలోనూ సాగిపోతున్నారు. ❑

## ఇది పొదుపు చేయడం కాదు..



ఖర్చు తగ్గించుకోవాలనే తత్వం మన ఆడవాళ్లలో సహజంగానే ఉంటుంది. అందుకే ఏది కొన్నా ఆచితూచి అడుగేస్తాం. అయితే పొదుపు పేరుతో పొర పాట్లు చేయట్లేదు కదా? అందుకు ఉదాహరణలే ఇవి..

▸ సేల్, భారీ డిస్కౌంట్ అని వినగానే షాపులకు పరిగెత్తేస్తున్నారా? కొనుగోళ్లు పెంచుకోవడానికి దుకాణదారులు ప్రయోగించే శాస్త్రవిద్య మనందరికీ తెలిసిందే. ఆఫర్ పెట్టారని అవసరం లేకపోయినా కొన్నారంటే అనవసర ఖర్చు కిందే లెక్క. నిజంగా అవసరం ఉందా? అయితే యాభై, అరవై శాతం తగ్గింపు అని కొనేయక నాణ్యత పరిశీలించుకోండి. తగ్గించిన ధరని కాక అసలెంతో గమనించండి. నిజంగా అందుకు తగినదేనా అని చూసుకున్నాకే కొనండి. లేదంటే పొదుపు కిందకు రాదది. ▸ పెద్ద మొత్తంలో పప్పులు, సరకులు తెచ్చుకోవడం కొందరికి అలవాటు. అలా తెచ్చుకుంటే డబ్బు ఆదా అవుతుందని నమ్మకం. పప్పులు, పిండ్లు త్వరగా పురుగులు పట్టేస్తాయి. కొనేముందే అంత మొత్తం వాడతామా అని చూసుకోండి. తీరా అవి పాడయ్యి పడేస్తున్నామంటే పెట్టిన మొత్తం వృథా అవుతోందనేగా! కాబట్టి, ఎంతవరకూ నిల్వ ఉంటాయి? మనకెంత అవసరం అన్నవి పరిశీలించుకున్నాకే కొనండి. లేదంటే పొదుపు చేయనట్లే? ▸ నాలుగు షాపులు తిరిగి, ఎక్కడ తక్కువ ధరో కనుక్కొని కొంటాం. పక్క పక్కనే ఉండే దుకాణాలైతే కాలి నడకన వెళతాం పర్లేదు. పోనీ బంగారం వంటి పెద్ద వస్తువులైనా తిరగాల్సిందే! కానీ చిన్న చిన్నవాటికీ అదీ ఆటోలు, కార్లలో వెళ్లాల్సి వస్తే వాటికయ్యే ఖర్చూ పరిగణనలోకి తీసుకోండి. రవాణా ఖర్చులు కలిపినా తగ్గితేనే పొదుపు చేసినట్టు మరి. ▸ దేన్నైనా పడేయాలంటే మనకు త్వరగా మనసొప్పదు. దాన్ని తిరిగి ఎలా వాడదామాని ఆలోచిస్తాం. కొన్నిసార్లు వేరే రూపమూ ఇస్తాం. మంచి ఆలోచనే! కట్టుకోని చీరలను డ్రెస్సులుగా కుట్టిస్తాం. తర్వాత ఎన్నిసార్లు వేశారో చూసుకోండి. ఒకట్రెండు సార్ల తర్వాత పక్కన పెట్టారంటే నష్టమే కుట్టినందుకు అయ్యే ఖర్చే ఇప్పుడు ఎక్కువ. పొదుపెక్కడ మరి? ❑

## మీరు చెప్పిందే చెయ్యాలా ?



ఫలానా చదువే చదవాలి. మేం చెప్పిన ఆటలే ఆడాలని పిల్లలపై ఆంక్షలు విధిస్తుంటారు కొందరు తల్లిదండ్రులు. ఈ ప్రవర్తన వారి చిన్న మనసులపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయంటారు నిపుణులు. ▸ పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే ఏ పనైనా చురుగ్గా చేయగలరు. ఇందుకు వారు శారీరకంగానే కాదు. మానసికంగానూ బాగుండేలా చూసుకోవాల్సిన బాధ్యత మీదే. ▸ చిన్నారుల భావోద్వేగాలను అర్థం చేసుకోండి. తరచూ విమర్శించడం, కించపరచడం, కేకలు వేయడం వంటివి వారిలో మానసిక నిర్లిప్తతకు కారణమవుతాయి. స్నేహితుల ముందు తక్కువ చేసి మాట్లాడతే చిన్నబుచ్చుకుంటారు. వారితో స్నేహితుల్లా మెలిగి మంచీ చెడులు చెప్పండి. అప్పుడే మీరు కోరుకున్న మార్పు సాధ్యమవుతుంది. ▸ ఆటపాటల్లో చదువుల్లో చేసే చిన్న చిన్న తప్పులకూ కఠినమైన ఆంక్షలు, మితిమీరిన కట్టుబాట్లూ విధిస్తే.. ఆందోళనకు గురై కుంగిపోతారు. ఈ తీరు వల్ల మీపై వ్యతిరేకతను పెంచుకునే అవకాశం ఉంది. ❑

## వెరైటీగా ఫిష్ కేక్..



**కావలసినవి :**
శుభ్రం చేసిన చేప ముక్కలు - మూడు కప్పులు (చర్మన,, ముల్లు తొలగించి చిన్న ముక్కలు చేయాలి) , బ్రెడ్ ముక్కలు పొడి -అరకప్పు, నూనె- టేబుల్ స్పూను, స్ప్రింగ్ ఆనియన్ తరుగు - కప్పు, బంగాళ దుంపలు - రెండు మిరియాలపొడి - రెండు టీస్పూన్లు, నిమ్మరసం - రెండు టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు - అరకప్పు, పిచ్చిమర్చి - ఒడు , ఉప్పు- రుచికి సరిపడా

**తయారీ విధానం :** బంగాళదుంపలను ఉడికించి తొక్క తీసి చిదుముకోవాలి. చేప ముక్కలను గిన్నెలో వేసి పచ్చిమర్చిని తరిగి వేయాలి. స్ప్రింగ్ ఆనియన్, కొత్తిమీర తరుగు, ఇదుముకున్న బంగాళదుంపల మిశ్రమం, ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం వేసి ముక్కలు పట్టేలా కలిపి అరగంట పక్కన పెట్టుకోవాలి. అరగంట తరువాత మిశ్రమాన్ని టిక్కీల్లా తయారు చేసుకోవాలి. బ్రెడ్ ముక్కల పొడిలో ఈ టిక్కీలను అద్దాలి. ఇప్పుడు బేకింగ్‌ట్రేకు నూనె రాసి, బ్రెడ్ ముక్కల పొడిలో అద్దిన ఫిష్ కేక్స్‌ను బేకింగ్ ట్రేలో పెట్టి అరగంటపాటు బేక్ చేస్తే ఎంతో రుచికరమైన ఫిష్ కేక్ రెడీ. ❑

## వెజిటబుల్స్ ఎంతో మేలు



అన్ని రకాల పోష కాలు అందాలన్నా, ఆరోగ్యం బాగుండాలన్నా కూరగాయలు ఎక్కువగా తినాలని డాక్టర్లు చెబుతుంటారు. నాన్‌వెజ్ తినేవారితో పోల్చితే వెజిటబుల్స్ తినేవారిలో మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు 16 శాతం తక్కువ ఉండడం గమనించారు. వెజిటేరియన్లలో మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు తక్కువగా ఉండడానికి కారణం కూరగాయల్లో ఎక్కువ మొత్తంలో ఉండే ఫైబర్ ఈకోలి బ్యాక్టీరియా వృద్ధిని నియంత్రించడమే అని పరిశోధకులు గుర్తించారు. జీర్ణాశయంలో ఉండే ఈకోలి బ్యాక్టీరియా మూత్రనాళంలోకి చేరి మూత్రపిండాలు, మూత్రాశయం పనితీరును దెబ్బతీస్తుంది. ❑

ఆధ్యాత్మికం

## శ్రీ నింబార్కు

మహాభారత యుద్ధంలో ఒకానొక సమయంలో తన ప్రియ భక్తుడైన అర్జునుని శపథం నెరవేర్చి అతని ప్రాణాన్ని కాపాడుట కొరకు శ్రీకృష్ణ పరమాత్ముడు తన సుదర్శన చక్రాన్ని సూర్యునికి అడ్డుపెట్టి సూర్యాస్తమయం కాక ముందే సూర్యాస్త సమయమైనట్టు భ్రమింపచేయటాన్ని గూర్చి మనకు తెలుసు. అదే శ్రీకృష్ణ పరమాత్ముడు మరొక్క సందర్భంలో సూర్యుడు అస్తమించిన తర్వాత తన సుదర్శన చక్రాన్ని ఆకాశంలో నిలిపి సూర్యునిలా ప్రకాశింపచేసి ఇంకా సూర్యాస్తమయం కాలేదని ఒక సాధువుని భ్రమింపచేసిన సంఘటనగూర్చి తెలుసుకుందాం.. నియమానంద అను భక్తుడుండే వాడు.ఆయన తల్లి సరస్వతి తండ్రి జగన్నాథుడు వారు తెలుగువారు.ప్రస్తుత బళ్లారి జిల్లాలోనున్న నాయుడు పట్టణంలో నియమానందగా జన్మించాడు. ఆయన పేరు నియమానంద అయినా అతనని 'నింబార్కుడు' అని అంటారు. ఆ పేరు ఎలా వచ్చింది? ఒక రోజు సాయంకాలం ఒక సాధువును నియమానంద తన ఇంటికి భిక్షకు ఆహ్వానించాడు. కానీ సూర్యా స్తమయం తర్వాత భిక్షగైకొనరాదన్న నియమంత తనకున్నదని అందువల్ల రాలేనని ఆ సాధువు చెప్పాడు. ఏ సాధువుకైనా భిక్ష ఇవ్వకుండా తాను, తనవారు భుజించకూడదన్న నియమం నియమానందునికి ఉంది. మరి ఎలా? నియమానిందుడు తన ఇష్టదైవమైన శ్రీకృష్ణుని ప్రార్థించాడు. వెంటనే శ్రీకృష్ణపరమాత్ముడు తన చక్రాన్ని ఆకాశంలో పశ్చిమదిక్కులో ప్రకాశింపచేశాడు. నియమానందుడు ఆ చక్రాన్ని ఒక నింబా వృక్షంపై భాగాన చూపి అదో సూర్యుడు ఇంకా ఉన్నాడు. అస్తమయం కాలేదు అని సాధువును ఒప్పించి భిక్ష ఇచ్చాడు. నింబ అనునది వృక్షం పేరు. దానిపై నుంచి అర్కుడిని (సూర్యుడిని) చూపించాడు. కాబట్టి అతనికి నింబారుకడని పేరు వచ్చింది. ఆయన శ్రీకృష్ణునికి పరమ భక్తుడు. ఆయన జీవితంలో ఎక్కువ భాగాన్ని జన్మస్థానమైన మధురలో గడిపాడు. ధృఢవిశ్వాసమున్న అర్జునుడిని, ప్రహ్లాదుని, నియమానందుడిని ఆపదల్లో ఆదుకొన్న శ్రీకృష్ణ పరమాత్మమనల్ని మాత్రం ఎందుకు ఆదుకోడు? విశ్వాసాన్ని పెంచుకుందాం. దైవ విశ్వాసాన్ని, ఆత్మవిశ్వాసాన్నీ కూడా.

- రాచమడుగు శ్రీనివాసులు

తెర

## ఇద్దరు 'గజిని'లు కలిసిన వేళ..

సినిమా ప్రేక్షకుల్లో 'గజిని' సినిమాల కోసం ఎంత ఆసక్తి ఉంటుందో చెప్పాల్సినవసిలేదు. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ కోలీవుడ్‌స్టార్ హీరో సూర్యతో చేసిన తొలి సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో తెలిసిందే. ఆపై హిందీలో హీరో అమీర్‌ఖాన్‌తోకూడ అదే పేరుతో చేయగా అక్కడ కూడా బాక్సాఫీసు వద్ద రికార్డులను తిరగరాసింది.. అంతేకాదు టాలీవుడ్‌లో తొలి 100 కోట్ల చిత్రంగా రికార్డుల కెక్కింది.. అయితే ఇంత స్పెషల్ చిత్రం అయిన ఈ మూవీ హీరోలు ఇద్దరు కూడ ఒకే ఫ్రేమ్‌లో కన్పిస్తే ఫ్యాన్స్ ఆనందానికి హద్దులుండావు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రవి.కె. చంద్రన్ ఈ ఫొటోను షేర్ చేశారు. కమల్‌హాసన్ బర్త్‌డే వేడుకలో ఈ ఇద్దరు గజినీలు ఒకే ఫ్రేమ్‌లో అంటూ స్నాప్‌ను ఆయన షేర్ చేయగా, ఇపుడు వైరల్‌అవుతోంది.



## కొత్త లారెన్స్‌ను చూస్తారు...

రాఘవ లారెన్స్, ఎస్‌జె సూర్య ప్రధాన పాత్ర ల్లో నటించిన హైయాక్షన్ డ్రామా జిగర్ తండ డబుల్ ఎక్స్ దీపావళి సందర్భం గా ఈ మూవీ నవంబర్ 10న రిలీజ్ కానుం ది.. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్నా రు. స్టోన్ బెంచ్ ఫిలింస్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని కార్తికేయన్ నిర్మించారు.. ఈచిత్రాన్ని మేకర్స్ తమిళ, తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రాఘవ లారె న్స్, ఎస్‌జె సూర్య మీడియాతో ప్రత్యేకంగా మాట్లా దారు. రాఘవ లారెన్స్ మాట్లాడుతూ, కార్తీక్ సుబ్బరాజ్‌గారిపై నమ్మకంతోఈసినిమాను చేయటానికి రెడీ అయ్యామని అన్నారు. కాబట్టి ఎలాంటి టెన్షన్ లేదన్నారు. సినిమాలో మంచి యాక్షన్ పార్ట్‌తో పాటు సెకండాఫ్‌లో మంచి ఎమోషన్ కంటెంట్‌తో కొత్తగా ఉంటుందన్నారు..కొత్త లారెన్స్‌ను చూస్తారన్నారు. ఎస్‌జె సూర్య మాట్లాడుతూ, ఈచిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయని తెలిపారు. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా చిత్రం ఉంటుందన్నారు. మంచి మెసేజ్ కూడ ఉంటుందన్నారు. నా డైరెక్షన్‌లోనే నేను యాక్ట్ చేయాలునే ప్లాన్‌లో ఉన్నానని, త్వరలోనే వివరాలు తెలియజేస్తానని తెలిపారు.



## 'సోదరా' ఫస్ట్ లుక్ రిలీజ్

సంపూర్ణేష్‌బాబు, సంజోష్ ముఖ్యపాత్రల్లో 'సోదరా' మూవీని నిర్మిస్తున్నారు అన్నదమునమల సంబంధం ఎంత గొప్పదో మనందరికీ తెలిసిందే.. అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే ఇది.. తెలుగు చిత్ర సీమలో ఎందరో సోదరులు ఉన్నారు.. అలాంటి సోందరులందరికీ ఆ బంధాన్ని అద్దంపట్టేలా చూపించటానికి ఈ సోదరా రాబోతోందని మేకర్స్ తెలిపారు.. ఇటీవల విడుదలైన మోషన్ పోస్టర్‌కు మంచిస్పందన వచ్చింది. తాజాగా సోమవారం ఈమూవీ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు.. సంపూర్ణేష్‌బాబు,,సంతోష్ ఇద్దరూ పెళ్లికొడుకు గెటప్‌లోఒకరు తాళి ఒకరు రోజా పువ్వు పట్టుకుని ఉండగా, వెనుక మేళాలతో ఉన్న పోస్టర్‌ను రిలీజ్ చేశారు.. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ఈసినిమా అత్యంత హాస్య భరితంగా ఉండేలా దర్శకుడు మన్మోహన్ మేనంపల్లి ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలుస్తోంది..



## ఇద్దరు లేడీస్ చేసిన ఇలాంటి ఫైట్‌ను మీరు చూసుండరు: కత్రినా కైఫ్

బాలీవుడ్‌న స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ హీరోయిన్‌గా నటించిన తాజా స్పై థ్రిల్లర్ మూవీ 'టైగర్ 3'.. యష్‌రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న స్పై యూనివర్స్‌లో తొలి మహిళా స్పైగా నటించి మెప్పించింది కత్రినా.. మరో సారి టైగర్ 3 చిత్రంలో వామ్మో అనేలా అద్భుతమైన యాక్షన్ సన్నివేశాల్లో నటించారు. టర్కీ హమామ్‌లో కత్రినాపై చిత్రీకరించిన టవల్ ఫైట్ ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యింది... హీరోమాత్రమే చేసే ఫైట్ సీక్వెన్స్‌లోన ఓ హీరోయిన్ ఎంత గొప్పగా నటించ గలదో కత్రినా ఇందులో చూపించారు.. ఈసందర్భం గా ఆమె మాట్లాడారు. అందరూ మెచ్చుకు నేలా రిస్క్‌తో కూడిన యాక్షన్ సన్నివేశాల్లో నటించటానికి నేనేంతో ఇష్టపడి కష్టపడి చేశానని అన్నారు. టైగర్ ఫ్రాంచైజీ చిత్రాల్లో నాకు మర్చిపోలేని గొప్ప అనుభూతులున్నాయని తెలిపారు. ఓ యాక్షన్ హీరోయిన్‌గా అని నన్నేంతో గొప్పగా ఆవిష్కరించాయి.. ఈ ఫ్రాంచైజీలో జోయా అనే స్పైగా నటించానని అన్నారు. జోయా ఓ ఫైటర్‌గా ఇందులో కన్పిస్తుందని, టైగర్‌లానే ఆమె ఎవరినైనా ఎదరించటమే కాదు. తుది వరకు నిలబడి పోరాడుతుందన్నారు.. అందుకనే ఆ పాత్రలో నటించటానికి నేనెపుడూ ఎగ్జయిట్ అవుతుంటానని తెలిపారు.. ఈ పాత్రను పురుషులతో సమానంగా పోరాడే ఓ మహిళను ఆడియెన్స్ చూస్తారని అన్నారు. ఇక హమామ్‌లో చిత్రీకరించిన టవల్ ఫైట్ ఇంటర్నెట్‌లోలో ఎంతో వైరల్ అయ్యిందని తెలిపారు.. అయితే ఆ ఫైట్‌ను ఎంతో కష్టడి చిత్రీకరించినట్టు తెలిపారు. ఎందుకంటే ఆవిరులతో నిండిన గదిలో పోటాపోటీగా ఫైట్ సీన్ అన్నారు. దీన్ని గ్లిప్పింగ్ కిక్స్, పంచ్‌లతో చేయటం ఎంతో కష్టంతో కూడుకున్నదని, ఇద్దరు మహిళలు ఇలా నువ్వా? నేనా? అనేంతగా పోరాడే ఫైట్‌సీన్ ఇప్పటి వరకు ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై రాలేదన్నారు. ఇలాంటి ఆలోచన చేసిన ఆదికి ధన్యవాదాలు అని అన్నారు. డైరెక్టర్ మనీష్, యాక్షన్ టీం ఈ ఫైట్ సీన్‌ను ప్లానింగ్‌తో చిత్రీకరించిన విధానానికి హ్యాట్సాఫ్ అన్నారు. ఇదొక టీం ఎఫర్ట్ అనిచూసే వారందరికీ నచ్చుతుం దన్నారు.. ఇందులో టవల్ ఫైట్‌లో నాతో మిచెల్ లీ నటించారని తెలిపారు. మా మధ్య జరిగే ఈఫైట్ సీన్ మెప్పిస్తుందని నేను భావిస్తున్నానని పేర్కొన్నారు.. దీనికి ప్రేక్ష కులు ఎలా స్పందిస్తారో చూడాలని నేను ఆతృతగా ఎదురుచూస్తున్నాను అని కత్రినా పేర్కొన్నారు.



## ఆ ఎమోషన్ వెంటాడుతుంది: మారేష్ శివన్

దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణలు ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన చిత్రం అలా నిన్నుచేరి.. మంచి ఫీల్ గుడ్ మూవీగా రాబోతోంది.. ఈ మూవీని విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రాని కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించారు.. ఆస్కార్ గ్రహీత చంద్రబోస్ పాటలు రాశారు.. ఈచిత్రం నవంబర్ 10న విడుదల కానుంది.. ఈక్రమంలో దర్శకుడు మారేష్ శివన్ మీడియాతో మాట్లాడ్డారు. ఈ కథను నేను 2012 లో రాశాను.. అదే బ్యాక్‌డ్రాప్‌లో కథ జరుగుతుంది.. ప్రతి మనిషిలో జరిగే కథ ఇదే. ప్రేమ, లక్ష్యం ఒకేసారి ఎంచుకోవాల్సి వస్తే ఏంచేస్తారు. ఏంచేయాలి? అనే మెసేజ్‌తో మూవీని తీశాను.. చిత్రాన్ని చూసిన తర్వాత కొంత మందైనా మారతారు.. థియేటర్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడ అదే ట్రాన్స్‌లో ఉంటారు. నా జీవితం అనే కాదు.. ప్రతి ఒకనకరి జీవితం లో అలాంటి సంఘటనలు జరిగి ఉంటాయి.. అందరికీ ఈసినిమా కనెక్ట్ అవుతుంది... ఈ సీన్ మా లైఫ్‌లో జరిగిందే.. ఆ సీన్ మా జీవితంలో జరిగిందే..అని అనుకుంటారు.. ఇది 2012లో రాసుకున్న కథే అయినా... ఇప్పటి వారికి కూడా కనెక్ట్ అవు తుంది... టెక్నాలజీ పరంగా పెరిగినా,... ఎమోషన్స్ మాత్రం అవే ఉంటాయి.. అందరికీ ఒకే రకమైన ఎమోషన్స్ ఉంటాయి దినేష్ అప్ కమింగ్ యాక్టర్.. ముందు 200 థియేటర్ల లో విడుదల చేస్తున్నాం... మౌత్ టాక్ బాగుంటే మళ్లీ థియేటర్లు పెంచొచ్చు.. అని అనుకుంటున్నాం.






## రాచరికమైన నీలిరంగు డిజైనర్‌తో మెరుపులు

సమంత. సౌత్‌లో క్వీన్ బీ అని తరచుగా పిలవబడే పేరు.. నిష్కళంకమైన రూపంతో తన అందాన్ని కాపాడుకోవటంలో అచంచలమైన నిబద్ధతో తన అభిమానులను అబ్బురపరుస్తుందనే సంగతి తెలిసిందే.. తన తీవ్రమైన షెడ్యూల్స్, ప్రయాణాలు,. షూటింగ్ కమిట్‌మెంట్‌లు, వండుగ వేడుకలు, వివాహాలు , తన విలువైన సెలవుదినాలకు సంబంధం లేకుండా, ఆమె ఎప్పుడూ అందం, గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంటుంది. ఆమె అద్భుతమైన ప్రదర్శనలు, స్వీయ సంరక్షణ పట్ల అంకితభావం ఆమెను ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ఐకాన్‌గా మార్చాయి.. ఇటీవల సమంత తన గ్లామరస్ చిత్రాలను పంచుకోవటానికి ఇన్‌స్టాగ్రామ్‌లోకి వెళ్లటంతో తన అభిమానులకు దృశ్యమాన ఆనందాన్ని అందించింది.. ఈ ఆకర్షణీయమైన చిత్రాల్లో, ఆమె రాచరికమైన నీలిరంగు దుస్తులను ధరించి కన్పించింది.. వేషధారణ, సంప్రదాయం, ఆధునికత సంపూర్ణ సమ్మేళనం , క్లిష్టమైన ఎంబ్రాయిడరీ డిజైన్‌లో చిల్లౌట్ అయ్యింది.. గాంభీర్యం, అందానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చేలా ఆ ఫొటోలున్నాయి. ఇపుడవి వైరల్ అవుతున్నాయి.




# అభ్యర్థులకు కునుకు లేకుండా చేస్తున్న అస్మదీయులు

**హైదరాబాద్, ప్రభాతవార్త నెట్‌వర్క్**

ఎన్నికల నామినేషన్ల ముగింపు గడువు సమీపిస్తున్నా వివిధ నియోజకవర్గాల్లో అసమ్మతి వర్గం పట్టువీడకపోవడంతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ముఖ్యంగా బిఆర్‌ఎస్ పార్టీలో అస్మదీయుల బెడద ఎక్కువగా ఉంది. స్థానికంగా కొందరు ఎమ్మెల్యేలపై ప్రజల నుంచి వ్యతిరేకత ఉండటంతో ఈసారి టికెట్ తమకు లభిస్తుందని ప్రత్యర్థి వర్గం ధీమాగా ఉండేది, దీనికి అనుగుణంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం, ప్రజలతో చేరువకావడానికి సుమారు రెండు మూడేళ్ల నుంచి ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే దానికి భిన్నంగా సిట్టింగ్‌లకే మళ్లీ టికెట్లు ఇవ్వడంతో అగ్గి రాజేసినట్లు అయ్యింది. కొన్ని కీలక నియోజకవర్గాల విషయంలో కేసిఆర్, కేటిఆర్, హరీష్‌రావులు రంగంలోకి దిగి కొంతవరకు పరిస్థితిని చక్కదిద్దారు. అయితే చాలా ప్రాంతాల్లో మాత్రం ఇంకా అసమ్మతి రాజుకుంటూనే ఉంది. ముఖ్యంగా వరంగల్ జిల్లాలో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. రంగంలో ఉన్న కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి వంటి సీనియర్లకు సైతం అసమ్మతి బెడదలు తప్పడం లేదు. నామినేషన్లు వేసే సమయానికి




అంతా సద్దుమణుగుతుందని భావించినప్పటికీ ఆశించిన మేరకు మార్పు కనిపించడం లేదు. అసమ్మతి ఏ స్థాయిలో ఉంటుందన్నది అంచనా వేయడానికి లేకుండా ఉందని నాయకులకు సన్నిహితంగా మెలిగే కొందరు నేతలు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అసమ్మతి చల్లారినట్లే కనిపించినా చాపకింద నీరులా అభ్యర్థికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. కాంగ్రెస్, బిజెపీలకు కూడా ఈ అసమ్మతి బెడద తప్పడం లేదు. అయితే బిఆర్‌ఎస్‌తో పోలిస్తే ఈ రెండు పార్టీల్లో అంతగా అసమ్మతి కనిపించడం లేదు. మరోపక్క కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు, పార్టీ నుంచి వెళ్లి తిరిగి వచ్చిన వారికి టికెట్లు కేటాయించడం కూడా కొంత సమస్యగా మారింది. పార్టీ మారిన సమయంలోనో, ఇతర పార్టీలో ఉన్నప్పుడు స్థానిక కేడర్ వారికి వ్యతిరేకంగా పనిచేసింది. దీనితో వీరి మధ్య ఒకరికొకరికి పొసగే పరిస్థితి లేదు. ప్రస్తుతం ఆ నాయకుడు తమ పార్టీలో చేరి టికెట్ సాధించడంతో మింగుడు పడటం లేదు. ఆయా నియోజకవర్గాల్లో కొందరు నాయకులు టికెట్‌లు ఆశించారు. అయితే కొత్తగా వచ్చిన వారికి టికెట్లు ఇవ్వడంతో వారి మనోభావాలు దెబ్బతిన్నాయి. పార్టీ అధిష్టానం ముందు తమ అసమ్మతిని వెళ్లగక్కలేక, అభ్యర్థితో ఇమడలేక వారు ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి కేడర్, నేతలు ఉన్న ప్రాంతాల్లో అభ్యర్థులకు ఇబ్బందికర వాతావరణం నెలకొంది. వారు ఏమేరకు సహకరిస్తారన్న విషయం స్పష్టం కావడం లేదు. పైకి అభ్యర్థితో సన్నిహితంగా మెలుగుతున్నట్లు కనిపించినప్పటికీ, ఆయన వెనుక మాత్రం వ్యతిరేకంగా పనిచేయాలని అనుయాయులతో చెప్పడం సమస్యగా మారింది. అస్మదీయులు తమతో కలిసి రావడానికి సిద్దపడుతున్నారా లేక తెరవెనుక కుట్ర పన్నుతున్నారా అర్థం కాని పరిస్థితి అభ్యర్థులు ఎదుర్కొంటున్నారు. దీనితో అభ్యర్థులు ఓటర్ల వద్దకు ప్రచారానికి వెళ్లకుండా వీరిని బుజ్జగించేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత పరిస్థితి చక్కపడుతుందని పార్టీ అధిష్టానం ధీమాగా ఉంది. ఎన్ని బుజ్జగింపులు చేసినా దారికి రాని అసమ్మదీయులను అవసరమైతే పార్టీ నుంచి బహిష్కరించే అవకాశాలు కూడా ఉన్నాయని అధిష్టానం హెచ్చరికలు జారీ చేస్తోంది. గతంతో పోలిస్తే ఈసారి తెలంగాణలో పోటాపోటీ వాతావరణం ఉండటంతో ఎవరికి వారు విజయం సాధించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# మూడో విజయంపై గురి..

**నారాయణఖేడ్, మనూరు ప్రభాతవార్త:**

ఉమ్మడి మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజవర్గానికి 1952 నుంచి 2018 వరకు 16 పర్యాయలు ఎన్నికలు జరిగాయి. ఇక్కడ పార్టీల కంటే కుటుంబాలే ఎన్నికల్లో తలబడుతుంటాయి. దీనితో ఈ నియోజకవర్గం పోటీ ఆసక్తికరంగా ఉంటుంది. పది సార్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా రెండు సార్లు తెలుగుదేశం, మరో రెండు సార్లు బిఆర్‌ఎస్ విజయం సాధించింది. రెండు సార్లు స్వతంత్ర్య సభ్యులు కూడా గెలుపొందారు. పార్టీలు ఎన్ని ఉన్నా మూడు కుటుంబాలే ప్రాధాన్యత వహిస్తూ ఉన్నారు. ఈ మూడు కుటుంబాల నుంచే ఎవరో ఒకరు ఎమ్మెల్యేగా విజయం సాధించడం పరిపాటిగా మారింది. ఈ సారి మూడు కుటుంబాల నుంచే అభ్యర్థులు పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గత 2016 ఉప ఎన్నికల్లో 2018లో భారస నుంచి పోటీ చేసి రెండు సార్లు గెలుపొందారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పి.కిష్టారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. 2015లో గుండెపోటుతో ఆయన మృతి చెందారు. ఆ తర్వాత 2016లో జరిగిన ఉప ఎన్నికల్లో భారాస నుంచి ఎం. భూపాల్‌రెడ్డి పోటీ చేసి



విజయం సాధించారు. 2018లో జరిగిన ఎన్నికల్లో ఎం.భూపాల్‌రెడ్డి 58,508 ఓట్లతో భారీ మెజార్టీతో గెలుపొందారు. మూచ్చటగా మూడోసారి గెలిచేందుకు ఈ సారి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డిని భారాసా పార్టీ అభ్యర్థిగా ప్రకటిచింది. నారాయణఖేడ్ అసెంబ్లీ బరిలో నిలిచేందుకు ప్రధాన పార్టీలైన బిఆర్‌ఎస్, బిజేపీ అభ్యర్థులను టికెట్లు ప్రకటించాయి. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇంకా తమ అభ్యర్థిని ప్రకటించక పోవడంతోఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు నిరాశలో ఉన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీ అభ్యర్థికి టికెట్ ఎపుడు వస్తుందోనని ఎదురు చూస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డికి టికెట్ ఖరారు కావడంతో ఆయన ఇప్పటికే నియోజకవర్గంలో ప్రచారం ప్రారంభించారు. శివరావు శెట్కార్ కుమారుడైన సురేష్‌శెట్కార్ ఒక్కసారి ఎమ్మెల్యేగా, నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. జహీరాబాద్ పార్లమెంట్ నుంచి కూడా ఎంపీగా ఒకసారి గెలుపొందారు. గత ఎన్నికల్లో సురేష్‌శెట్కార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేశారు. కిష్టారెడ్డి కుమారుడైన డాక్టరు పి.సంజీవరెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయాలని సిద్దంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఆదిష్టానం ఎవరికి వరిస్తుందో మరి వేచి చూడాలి మరి. నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజేపీ పార్టీ నుంచి పోటీ చేసేందుకు అధిష్టానం నారాయణఖేడ్ టికెట్‌ను పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పకు కేటాయించారు. ఆయన ఎన్నికల ప్రచారం కూడా కొనసాగించారు. నారాయణఖేడ్ నియోజవకర్గంలో మొత్తం తొమ్మిది మండలాలు ఉన్నాయి. నారాయణఖేడ్ మండలం కల్హేర్, కంగ్టి, మనూరు, నాగల్ గిద్దా. నిజాం పేట, పెద్ద శంకరంపేట, సిర్గాపూర్, తడ్కల్ మండలాలు ఉన్నాయి.



మొత్తం ఓటర్ల సంఖ్య 227820 ఉన్నారు. అందులోపురుషులు 114857, మహిళలు 112955, ఇతరులు ఏడుగురు ఉన్నారు.

# పోరు గడ్డన గెలిచి నిలిచేదెవరో ..!?

**హుస్నాబాద్ ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ పోరాటకాలం నుంచి ఇప్పటి మావోయిస్టు పోరాటాల వరకు నెత్తురోడిన ఈ హుస్నాబాద్ పోరుగడ్డన శాసనసభ నియోజకవర్గ బరిలో నిలిచి గెలిచేదెవరో అనే అంశంపై పలు ఆసిక్తకర విషయాలు విన్పిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇలాఖాలోని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గంలో ఈ మారు పోటీ రసవత్తరంగా మానున్నట్లు విశ్లేషకుల అంచనాలను బట్టి తెలస్తోంది. ప్రధానంగా గిరిజనులు అత్యధికంగా ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గంలో 2023 సార్వత్రిక ఎన్నికల్లో ప్రధానంగా యువత ప్రభావం చూపనున్నట్లు పలువురు ఆసక్తికర చర్చలు సాగిస్తున్నారు. ప్రస్తుతం హు/స్నాబాద్ నియోజకవర్గంలో ఒకవైపు బిఆర్‌ఎస్ తమ అభ్యర్థిగా ఒడితల సతీష్‌కుమార్‌ను ప్రకటించగా ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను ప్రకటించడంతో ఇరువరు బరిలో చిలిచి పల్లెలకు చేరరుకుని ఓట్లను అభ్యర్థిస్తూ సుడిగాలి పర్యటనలు సాగిస్తున్నారు. ఈ నేపధ్యంలో దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తెలంగాణలో అధికారం తమదేనని ప్రకటించుకున్న కమలం పార్టీ ఇప్పటవరకు తమ అభ్యర్థులను ప్రకటించలేకపోయింది. నల్లరేగడిలో ఎర్రజొన్నలు సాగుచేసిన నేల ఇది విభిన్న సంస్కృతుల మేళా ఉద్యమాలకు పురుడు పోసిన పోరుగడ్డ ..విప్లవరాజకీయాలకు పెట్టంది పేరు సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గం ....ఎర్రజెడా నీడలో ఒదిగిన ..నిజాం రజాకార్లను ఎదురెళ్ళి వెన్నున్నుగా నిలిచినా అప్పటి స్వర్గీయ యన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభంజనంలోనూ హుస్నాబాద్ ప్రత్యేకతను చాటుకుంది. ఈ ఎన్నికల్లోనూ హుస్నాబాద్ ఓటర్లు ఇచ్చిన విభిన్న తీర్పుతో హుస్నాబాద్ అప్పటి ఇందుర్తి నియోజకవర్గంలె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదరించింది. అనంతరం పునరి వ్భజనలో ఇందుర్తి పేరును మార్చి హుస్నాబాద్ నియోజకవర్గంగా పేరును మార్చినా ఇక్కకడి ఓటర్లు నైజం మాత్రం విలక్షమైన తీర్పునే ఇస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమసాధనలో ముందుండి నడిచింది ఆ తర్వాత ఎన్నికల సమయంలో అన్పటి టిఆర్‌ఎస్(బిఆర్‌ఎప్)పార్టీకి హుస్నాబాద్ నియోజకవర్గం అండగా నిలిచి రెండుమార్లు వరుసగా ఇక్కడి నుండి ఆ పార్టీ అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్‌ను శాసనసభకు పంపించింది. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం అప్పటి కాలంలో అంటే 1952 ప్రాంతం లో కరీంనగర్ జిల్లా నుస్తులాపూర్ నియోజకవర్గంగా ఉండేది. అనంతరం 1957లో ఇందుర్తి నియోజక వర్గంగా మార్పుచేశారు. ఇందుర్తి నియోజవర్గంలో హుస్నాబాద్ మడలంతో పాటు చగురుమామిడి, కోహెడ, బెజ్జంకి మండలాలు ఉండేవి. అనంతరం 2008లో హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని మండలాలను కూడా హుస్నాబాద్ నయోజకవర్గంలో విలీనం చేస్తూ ఏడుమండలాలతో నియో జకవర్గాన్ని హుస్నాబాద్ నియోజకరవర్గంగా మార్పు చేశారు. ఇప్ప టి హుస్నాబాద్ నియోజకవర్గంలో హుస్నాబాద్, చిగురు మామిడి, కోహెడ, హుస్నాబాద్ మండలంలో నూతనం గా ఏర్పాటు అయిన అక్కన్నపేట మండలంతో పాటు పాటు హుజురాబాద్ నియోజక వర్గంలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, సైదాపూర్ మండలాలను చేర్చారు.

**-హుస్నాబాద్ ఓటర్ల విలక్షణ తీర్పు ..**

తెలంగాణలో జరిగిన 25మార్లు శాసనసభ ఎన్నికలలో ఈ ప్రాంతం నుండి రెండుమార్లు పిడిఎఫ్,సిపిఐ ఆరుసార్లు విజయం సాధించగా కాంగ్రెస్ పార్టీ మూడుమార్లు విజయం సాధిం చాయి. ఈ నేపధ్యంలో తెలంగాణ సాధన అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గంలో రెండుమార్లు వరుసగాటిఆర్‌ఎస్(బిఆర్‌ఎస్)పార్టీలు విజయం దక్కించుకున్నాయి. ఇదిలా ఉండగా ప్రతిపక్ష పార్టీ 2008లో గెలువగా అధికరపార్టీ అయన అప్పటి టిఆర్‌ఎస్ 2014, 2018 అభ్యర్థి విజయం సాధించారు. హుస్నా బాద్ నియోజకవర్గంలో మొత్తం ఓట ర్లు 2లక్షల 36వేల570ఉండగా ఇందులో పురుషులు 1లక్ష17వేల 163ఓటర్లు ఉన్నారు. మహిళా ఓటర్లు 1లక్ష19వేల403మంది ఉన్నారు. ఇతరులు నలుగురు ఉన్నారు. ఇదలా ఉండగా హుస్నాబాద్ ప్రాంతానికి ఉమ్మడి రాష్ట్రంలోనూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోనూ మంత్రి పదవి ఎపుడూ వరించలేదు. ఈ ప్రాంత ప్రజల్లో ఇది ఒక బల మైన కోరికగానే మిగిలిపోతుంది. ఇదిలా ఉండగా ప్రస్తుతం జరుగుతున్న 2023 సార్వత్రిక ఎన్నికలలో అధికార బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రచారంలో బలంగా ముందుకు సాగుతుండగా ఇంకా కమలం పార్టీకి చెందిన బిజెపి ఇంకా అభ్యర్థులను ఖరారు చేయకపోవడంతో ఇప్పటివరకు వారు ప్రచారబరిలోనే లేరు. అధికారపార్టీ తమ ప్రచారంలో ప్రభుత్వం చేపట్టిన 24గంటల నిరంతరంగా విద్యుత్ సరఫరాతో పాటు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలతో పాటు రైతాంగం కోసం చేసిన రైతుభీమా, రైతుబంధు, దళితబంధు పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం తమ పార్టీ చేపట్టిన ఆరుసూత్రాల పథకంతో ప్రజలముందుకు గ్యారంటీ కార్డులతో వెళుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఈ పరిస్థితిలో ఓటర్లు ఎలాంటి తీర్పును ఇవ్వనున్నారో బిజెపి నుంచి మాజీ ఇందుర్తి శాసనసభ్యుడు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్లు తనయుడైన బొమ్మ శ్రీరాంచక్రవర్తికి టికెట్ కేటాయించారు.




**-హుస్నాబాద్ ఓటరుది ప్రతిసారీ విలక్షణ తీర్పే**
**- ప్రచారంలో బిఆర్‌ఎస్,కాంగ్రెస్‌లు బిజీబిజీ**



# సికింద్రాబాద్‌లో త్రిముఖ పోటీ

**సికింద్రాబాద్ ప్రభాతవార్త:**

మిని ఇండియాగా పేర్కొనే సికింద్రాబాద్ నియోజకవర్గంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన వారు జీవనం సాగిస్తుంటారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికి చెందిన వారు అధికంగా నివసించే సికింద్రాబాద్ ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండింది. ఈనెల 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్‌ను కైవసం చేసుకోడానికి అభ్యర్థిలు ప్రయత్నిస్తున్నారు. బీఆర్‌ఎస్ నుంచి సిటింగ్ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, గతంలో పీఆర్‌పీ నుంచి పోటి చేసి పరాజయం పొంది, బీజేపీ నుంచి అభ్యర్థిత్వం ఖరారైన మేకల సారంగపాణి, సికింద్రాబాద్ నుంచి పోటీ చేయడానికి అనేక సార్లు ప్రయత్నించి విఫలమై, కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఖరారైన ఆదం సంతోస్ కుమార్ పోటీలో ఉన్నారు. నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుండి కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని టీడీపీ స్వాధీనం చేసుకొని తరువాతి స్థానంలో నిలిచింది. సికింద్రాబాద్ నియోజకవర్గం 1957లో ఏర్పాటు కాగా ఇప్పటి వరకు ఉప ఎన్నికలతో కలుపుకొని 15సార్లు ఎన్నికలు జరిగాయి. ఆరు సార్లు కాంగ్రెస్ పార్టీ, 5సార్లు టీడీపీ, 3సార్లు టీఆర్‌ఎస్, ఒకసారి జనతాపార్టీ విజయం సాధించాయి. 1957లో కాంగ్రెస్ నుంచి కె. సత్యనారాయణ, 1962లో కాంగ్రెస్ నుంచి సత్యనారాయణ, 1967లో కాంగ్రెస్ నుంచి కె. సత్యనారాయణ మూడు పర్యాలయాలు క్రమం తప్పకుండా విజయం సాధించారు. 1972లో కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించిన ఎల్. నారాయణ 1977లో జనతా పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 1983 సిని నటుడు ఎన్టీరామారావు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నుంచి మేచినేని కిషన్‌రావు విజయం సాధించారు. 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో డీడీపీ నుంచి అల్లాడి రాజ్‌కుమార్ గెలుపొందారు. 1989లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మేరి రవీంద్రనాథ్, 1994, 1999లో తలసాని శ్రీనివాస్ యాదవ్, 2004లో కొత్తగా ఏర్పాటైన టీఆర్‌ఎస్ నుంచి తీగుళ్ల పద్మారావు గౌడ్ ఎన్నికయ్యారు. 2008లో జరిగిన ఉప ఎన్నికలో టీడీపీ నుంచి తలసాని శ్రీనివాస్ యాదవ్, 2009లో జరిగిన సాధారణ ఎన్నికల్లో సినీ నటి జయసుధ, 2014లో తెలంగాణ వచ్చిన అనంతరం జరిగిన ఎన్నికలతో పాటు 2018లో జరిగిన ఎన్నికల్లో తీగుళ్ల పద్మారావు గౌడ్ ఎన్నికయ్యారు. కాగా ఇప్పటి వరకు సికింద్రాబాద్ నియోజకవర్గంలో జరిగిన ఎనికల్లో క్రమం తప్పకుండా మూడు పర్యాయాలు కాంగ్రెస్ అభ్యర్థి కె. సత్యనారాయణ మాత్రమే విజయం సాధించారు. రెండు సార్లు క్రమం తప్పకుండా ఎన్నికైన వారిలో పార్టీ మారినప్పటికి ఎల్. నారాయణ, అటు తరువాత తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్‌లు ఎన్నికయ్యారు.

**విజయంపై ఎవరి ధీమా వారిదే**

సికింద్రాబాద్ నియోజవర్గంలో బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో విజయం సాధించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రస్తుతం టీఆర్‌ఎస్‌కు కంచుకోటగా చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్ పేరుతో (టీఆర్‌ఎస్ నుండి బీఆర్‌ఎస్‌గా పేరు మార్చారు) పోటీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మూడవ సారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. తాను సికింద్రాబాద్ నయోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి జరిపానని, 50 సంవత్సరాలుగా జరుగనంత అభివృద్ధిని కేవలం 9 సంవత్సరాలలో అభివృద్ధి చేశారని పద్మారావు గౌడ్ చెప్పుకుంటున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని అనేక పర్యాలయాలు విశ్వప్రయత్నం చేసి విఫలమైన కాంగ్రెస్ నాయకులు ఆదం సంతోష్‌కుమార్ ఈసారి ఎట్టకేలకు టికెట్ తెచ్చుకున్నారు. బీఆర్‌ఎస్‌పై ప్రజలకు నమ్మకం పోయిందని, స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ప్రచారం చేసుకుంటు తనకు ఓట్లు వేసి గెలిపించాలని, పైగా తాను స్థానికుడినని వీధివీధి తిరుగుతు న్నారు. నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు బోని కొట్టని బీజేపీ అభ్యర్థిగా మేకల సారంగపాణి పోటీ చేస్తున్నారు. 2009లో టీడీపీ నుండి బయటికి వచ్చి ప్రజారాజ్యం పార్టీ నుంచి పోటీ చేసిన సారంగపాణి 18.666 ఓట్లు మాత్రమే పొందారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి జయసుధ విజయం సాధించారు. కాగా తాజాగా జరుగనున్న ఎన్నికల్లో త్రిముఖ పోటీ సాగుతోంది. విజయం సాధించడం కోసం ముగ్గురు నేతలు హోరాహోరీగా ఎన్నికల ప్రచారం జరుపుకుంటున్నారు.



| సంవత్సరం | అభ్యర్థి | పార్టీ | మెజార్టీ |
|---|---|---|---|
| 1957 | కె. సత్యనారాయణ | కాంగ్రెస్ | 10.739 |
| 1962 | కె. సత్యనారాయణ | కాంగ్రెస్ | 15. 645 |
| 1967 | కె. సత్యనారాయణ | కాంగ్రెస్ | 6. 213 |
| 1972 | ఎల్. నారాయణ | కాంగ్రెస్ | 8. 971 |
| 1978 | ఎల్. నారాయణ | జనతాపార్టీ | 8. 152 |
| 1983 | మెచినేని కిషన్‌రావు | టీడీపీ | 17. 941 |
| 1985 | అల్లాడి రాజ్‌కుమార్ | టీడీపీ | 19.797 |
| 1989 | మేరి రవీంద్రనాథ్ | కాంగ్రెస్ | 11. 561 |
| 1994 | తలసాని శ్రీనివాస్‌యాదవ్ | టీడీపీ | 20. 461 |
| 1999 | తలసాని శ్రీనివాస్‌యాదవ్ | టీడీపీ | 37. 532 |
| 2004 | టి. పద్మారావు గౌడ్ | టీఆర్‌ఎస్ | 3. 067 |
| 2008 | తలసాని శ్రీనివాస్‌యాదవ్ | టీడీపీ | 18. 067 |
| 2009 | జయసుధ | కాంగ్రెస్ | 4. 395 |
| 2014 | టి. పద్మారావు గౌడ్ | టీఆర్‌ఎస్ | 25. 979 |
| 2018 | టి. పద్మారావు గౌడ్ | టీఆర్‌ఎస్ | 45. 470. |

# ఇప్పటి వరకు రూ.500 కోట్లు స్వాధీనం

**హైదరాబాద్, ప్రభాతవార్త నెట్‌వర్క్** ఎన్నికలలో డబ్బు ప్రభావం తగ్గించేందుకు ఎన్నికల అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా పెద్ద సంఖ్యలో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి వాహనాల తనిఖీలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 వందల కోట్ల రూపాయలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించారు. రాష్ట్ర సరిహద్దులతో పాటు జిల్లా, నగర సరిహద్దుల్లో విస్తృత స్థాయిలో తనిఖీలు చేస్తున్నారు. ప్రతి వాహనాన్ని సునిశితంగా సోదాలు చేస్తున్నారు. చివరకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత వాహనాలను కూడా తనిఖీలు చేశారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సామాన్యుల నుంచి ప్రముఖుల వరకు అందరినీ సమానదృష్టితో చూసి తనిఖీలు చేయడం, నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసే అధికారాలు ఎన్నికల సంఘం అధికారులకు ఉంది. మరోపక్క అధికారులు వాహనాలు తనిఖీ చేసి నగదును స్వాధీనం చేసుకోవడంతో సామాన్యులు పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాలకు డబ్బు సర్దుబాటు చేయడం సమస్యగా మారింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Sy.No. 195-E, Edulapuram, Khammam- 507003. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2002/10685